Postel No. MBN/08/2016-2018




పురాతనమైన సమస్తరోగాలకు
ఆయుర్వేద చికిత్స
మూల వ్యాధి, తెల్లమచ్చలు,పక్షవాతములతోపాటు అన్ని రకాల రోగాలకు వనమూలికలతో వైద్యం చేయబడును.
శ్రీ దత్తత్రిలింగేశ్వరాలయము
నారాయణపేట రోడ్డు,ఊట్కూర్‌మండలం
మహబూబ్‌నగర్ జిల్లా సెల్ 9640418895



# వార్తాతరంగాలు

జాతీయ తెలుగు దిన పత్రిక

website: www.vaarthatarangalu.com email:vtarangalu.222208@gmail.com

Published from mahabub nagar సంపుటి :23 సంచిక :98 సంపాదకులు: కోటకొండ ఎడ్ల విజయరాజు శుక్రవారం 25 జులై 2025 పేజీలు :12 వేల రూ5 /-


# తెలంగాణ వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు



### గ్రామాల మధ్య నిలిచిన రాకపోకలు

**హైదరాబాద్, జూలై 24:**తెలంగాణవ్యాప్తంగా గత మూడు రోజులుగా దంచికొడుతున్న వర్షాలతో హైదరాబాద్ నగరంలో జనజీవనం స్థంభిస్తుంటే, జిల్లాల్లో పరిస్దితి మరింత దారుణంగా మారింది. ముఖ్యంగా భారీ వర్షాల ప్రభావం ములుగుజిల్లా, మహబూబాబాద్ జిల్లాలపై కనిపిస్తోంది. ములుగు జిల్లాలోని ఒక్క వెంకటాపురం మండలంలోనే ఏకంగా 30 గంటల్లో 40 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైదంటే పరిస్దితి అర్దం చేసుకోవచ్చు.వెంకటాపురం, యాకన్నగూడెం వద్ద వాగు ఉధృతికి తాత్కాలికంగా రాళ్ల వాగుపై ఏర్పాటు చేసుకున్న రోడ్డు కొట్టుకుపోవడంతో భద్రాచలం , ములుగు జిల్లాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. తప్పని సరి పరిస్దితిలో భద్రాచలం వెళ్లాల్సిన వారిని ఏటూరు నాగారం, మణుగూరు మీదుగా భద్రాచలం పంపుతున్నారు. ఇదిలా ఉంటే భారీ వర్షాల ప్రభావంతో వెంకటాపురం, మల్లాపురం గ్రామాల మధ్య ఉన్న వంతెన పూర్తిగా మునిగిపోవడంతో మల్లాపురం, రాచపల్లి, కర్రివాగు గ్రామాలకు రాకపోకలు బంద్ అయ్యాయి. ఇదిలా ఉంటే మహబూబాబాద్ జిల్లాలో మున్నేరు వాగు, పాకాల వాగులు ఉప్పొంగుతున్నాయి. కొత్తగూడెం మండలంలోని గాదేవాగు, గుంజేడుతోపు, గూర్కాపల్లి వాగు , కొత్తపల్లి వాగులు ఉప్పొంగుతున్నాయి. దీంతో ఆదిలక్ష్మీపురం,తిమ్మాపురం ,ముంద్రాయి గూడెం గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. గార్ల రాంపూర్ వద్ద మున్నేరు వాగు రోడ్లను ముంచెత్తి ఉధృతంగా ప్రవహిస్తుండటంతో రాంపురం, గ్రాండాతి మడుగు, మధ్యవంచ, కొత్త తాండా గ్రామాలకు రాకపోకలు ఆగిపోయాయి. తెలంగాణవ్యాప్తంగా దంచికొడుతున్న వార్షాల ప్రభావం ములుగు, మహబూబాబాద్, ఖమ్మం, పాతవరంగల్, నిజామాబాద్, నల్గొండ జిల్లాలను అతలాకుతలం చేస్తోంది. భారీ వర్షాల ప్రభావంతో ములుగు జిల్లా మంగపేటలో 30 ఇళ్లు మునిగిపోయాయి. మంగపేట, ఏటూరినాగరం, గోవిందరావుపేట మండలాల్లో 20 సెంటిమీటర్లకు తక్కువ కాకుండా వర్షపాతం నమోదవుతోంది. మంగపేట మండలోని మల్లూరు అత్తచెరువుకు గండిపడటంతో చెరువు పరిసర ప్రాంతాల్లో 40కిపైగా ఇళ్లు మునిగిపోయాయి. మహబూబాబాద్ జిల్లాలోని మానేరువాగు ఉప్పొంగడంతో ఏకంగా 15 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. ఈ గ్రామాల నుంచి ప్రతీ నిత్యం 6వేల మందికిపైగా మానేరు వాగు మీదుగా ప్రయాణం చేస్తుంటారు. ఇప్పుడు ఇళ్లు దాటి బయటకు రాలేని పరిస్దితి ఈ గ్రామాల్లో నెలకొంది. ఇదిలా ఉంటే తెలంగాణలో ఇతర జిల్లాల పరిస్థితి కూడా దారుణంగా మారింది. కరీంనగర్ జిల్లా కేంద్రంలో రోడ్లు చెరువులను తరలిపిస్తున్నాయి. అత్యవసర సమయంలో కూడా అంబులెన్స్‌లు రోడ్లపై నడిపే పరిస్దితిలేదు. నగరంలోని రోడ్లపై నడవాలంటే మునిగేపోయేంతలా ఉంది. రోడ్ల ప్రక్కన ఉన్న ఇళ్లలోని సామాన్లు వరదలో కొట్టుకుపోయాయి.వర్షాలు మరో మూడు రోజులు కొనసాగుతుండటంతో ఉత్తర ఈశాన్య జిల్లాలో ఆరెంజ్ అలెర్ట్ జారీ చేశారు.ఆయా జిల్లాల ఇన్ ఛార్జ్ మంత్రులు ముంపు ప్రాంతాలలో పర్యటించి, పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు. ములుగు జిల్లాలో పర్యటించిన మంత్రి సీతక్క, వాగులు పొంగుతున్న ప్రాంతాల్లో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశించారు. భారీ వర్షాల ప్రభావం ఎక్కువగా ఉన్న జిల్లాలలో మంత్రులు పర్యటించి పరిస్దితి ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు. ఇదిలా ఉంటే గూడురులోని భీమునిపాదం, భయ్యారంలోని జలధార జలపాతం వద్ద పర్యాటకులను ఆకట్టుకునేలా జలపాతం ఉప్పొంగడంతో సందడి వాతావరం నెలకొంది.

### ఉచిత బస్సుప్రయాణం ఆడబిడ్డలకు ఆర్ధిక భారం తగ్గించి

# ఆరోగ్య రక్షణకు ఆసరాగా నిలిచింది

### కొందరు ఎగతాళి చేసినా కూడా ఆర్ టిసిలో ఉచిత ప్రయాణ పథకం కొనసాగిస్తున్నం:ట్విట్టర్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**హైదరాబాద్ జూలై 24:**ఒక సంక్షేమ పథకం అనేక విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. గురువారం తన ట్విట్టర్ లో రేవంత్ పోస్టు చేశారు. కొందరు ఎగతాళి చేసినా కూడా ఆర్ టిసిలో ఉచిత ప్రయాణ పథకం కొనసాగించామని, ఆడబిడ్డలకు ఆర్థిక భారం తగ్గించి ఆరోగ్య రక్షణకు ఆసరాగా నిలిచిందని ప్రశంసించారు. ఆనందకర జీవితానికి ఆలంబన అవ్వడంతో పాటు ఈ ఒక్క పథకం వల్ల ఆర్ టిసిలో ఆడబిడ్డల ఆక్యుపెన్సీ 35 నుండి 60 శాతానికి పెరిగిందని కొనియాడారు. పేద ఆడబిడ్డలు చిన్న చిన్న ఆరోగ్య సమస్యల చికిత్స కోసం ఆసుపత్రులకు వచ్చే సంఖ్య 31 శాతం పెరగడంతో ఆర్టిసి సంస్థ గట్టెక్కిందన్నారు.అదే ఆర్టిసిలో పని చేస్తున్న ఈ



చెల్లెమ్మలు చెప్పిన వివరాలు తనకు ఎనలేని సంతోషాన్ని కలిగించాయని రేవంత్ వివరించారు. ప్రజా పాలన ప్రారంభమయ్యే నాటికి ఇక ఆర్ టిసి కథ కంచికే అన్న పరిస్థితి ఉందని, కానీ ఇప్పుడు పేదవాడి ప్రగతి రథ చక్రం ఇక చరిత్ర పుటల్లోకి ఎక్కిందని మెచ్చుకున్నారు. జారి పోతుందనే పరిస్థితి నుండి మొదలై.. నేడు 200 కోట్ల జీరో టికెట్లతో రికార్డు సృష్టించిందన్నారు. ఆడబిడ్డలకు సాయం చేయడంతో పాటు ఆర్ టిసి ప్రాణం పోసిన ప్రతి ఉద్యోగి, సిబ్బంది, కార్మికులకు రేవంత్ శుభాకాంక్షలు తెలిపారు. సంస్థ యాజమాన్యానికి, మంత్రి పొన్నం ప్రభాకర్ కు ముఖ్యమంత్రి ప్రత్యేక అభినందనలు చెప్పారు. ఇదే స్ఫూర్తిని ఇక పై కూడా మీరంతా కొనసాగిస్తారని ఆశిస్తున్నానని పేర్కొన్నారు.

# జర్నలిస్టులకు గుడ్ న్యూస్..

### తెలంగాణ ప్రభుత్వం కీలక ప్రకటన



**ఖమ్మం జిల్లా:** జర్నలిస్టులకు సంబంధించి కీలకమైన మూడు ప్రధాన సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తామని రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా త్వరలోనే జర్నలిస్ట్‌లకు కొత్త అక్రిడిటేషన్లు ఇస్తామని ప్రకటించారు. ఇవాళ(గురువారం, జులై 24) ఖమ్మం జిల్లాలోని వైరాలో టీయూడబ్ల్యూ జే (ఐజేయూ) నాల్గో జిల్లా మహాసభలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.

**వచ్చేవారంలో అక్రిడిటేషన్ కార్డులు: మంత్రి పొంగులేటి**

వచ్చేవారంలో అక్రిడిటేషన్ కార్డుల మంజూరు విషయంలో యూనియన్ నాయకులతో చర్చించి ఫైనల్ చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. అక్రిడిటేషన్ కార్డులు ఇచ్చిన తర్వాత వెంటనే హెల్త్ కార్డులు ఇస్తామని వెల్లడించారు. ఇళ్ల స్థలాలకు సంబంధించి సుప్రీంకోర్టులో ఉండటంతో న్యాయ నిపుణులతో చర్చించి ఎలాంటి ఆటంకం కలగకుండా ఇళ్ల స్థలాలు పంపిణీ చేస్తామని మాటిచ్చారు. జర్నలిస్టుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ఉద్ఘాటించారు. జర్నలిస్టులకు అన్నివిధాలా అండగా ఉంటామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చారు.

# ఇండియా, బ్రిటన్ భారీ డీల్

**న్యూఢిల్లీ, జూలై 24:**భారతదేశం,యూకే మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదిరింది. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ , యూకే ప్రధానమంత్రి సర్ కీర్ స్టార్మర్ ఒప్పందంపై సంతకాలు చేశారు. ఈ ఒప్పందం రెండు దేశాల మధ్య ఆరు బిలియన్ పౌండ్ల వాణిజ్యం జరిగేందుకు అవకాశం కల్పిస్తుంది. ఈ ఒప్పందం వల్ల యూకే ఆర్థిక వ్యవస్థకు సంవత్సరానికి 4.8 బిలియన్ పౌండ్ల మేర లాభం జరుగుతుంది. భారతదేశం నుంచి యూకేకి 11 బిలియన్ పౌండ్ల విలువైన వస్తువుల దిగుమతులు ఇప్పటికే జరుగుతున్నాయి. కొత్తగా జరిగిన ట్రేడ్ డీల్ వల్ల వస్త్రాలు, ఆభరణాలు వంటి భారతీయ ఎగుమతులు మరింతగా చౌకగా బ్రిటన్ లో లభిస్తాయి. యూకే నుంచి భారతదేశానికి ఎగుమతి చేసే వస్తువులపై సగటు సుంకం 15 నుంచి 3 శాతానికి తగ్గించారు. ఇది యూకే కంపెనీలకు మేలు చేస్తుంది. మద్యం ఎగుమతులపై సుంకం 150 శాతం నుంచి 75 శాతం తగ్గించారు. 2035 నాటికి ఇది 40 శాతానికికి చేరుతుంది. ఈ ఒప్పందం యూకేలో 2,200 కంటే ఎక్కువ ఉద్యోగాలను సృష్టిస్తుందని స్టార్మర్ పేర్కొన్నారు. ఈ ఉద్యోగాలు ఏరోస్పేస్, టెక్నాలజీ, అధునాతన తయారీ రంగాలలో ఇంజనీర్లు, టెక్నీషియన్లు , సప్లై చైన్ కార్మికులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తాయి.భారతీయ ఎగుమతులపై 99 శాతం పన్నులు.. సున్నాకు వచ్చాయి. వస్త్రాలు, ఆభరణాలు, ఎలక్ట్రిక్, హైబ్రిడ్ వాహనాల భాగాలను యూకే మార్కెట్‌లోకి సులభంగా భారతీయ కంపెనీలు ప్రవేశ పెట్టవచ్చు. భారతీయ కంపెనీల నుంచి యూకేకి తాత్కాలికంగా బదిలీ అయిన ఉద్యోగులు, యూకే కంపెనీల నుంచి భారతదేశంలో తాత్కాలికంగా పనిచేసే ఉద్యోగులు, రెండు దేశాలలో సామాజిక భద్రతా చెల్లింపులు చేయాల్సిన అవసరం లేదు. వారి స్వదేశంలో మాత్రమే చెల్లిస్తే సరిపోతుంది. ఈ మినహాయింపు ఒక సంవత్సరం నుంచి మూడు సంవత్సరాలకు పొడిగించారు. రెండు దేశాలు రక్షణ, విద్య, వాతావరణం, టెక్నాలజీ, ఆవిష్కరణలలో సన్నిహిత సహకారంపై అంగీకరించాయి. నేర రికార్డుల భాగస్వామ్యంతో కూడిన కొత్త ఒప్పందం కోర్టు కార్యకలాపాలకు, ఖచ్చితమైన వాచ్‌లిస్ట్‌ల నిర్వహణకు, ట్రావెల్ బ్యాన్‌ల అమలుకు సహాయపడుతుంది.నఅక్రమ వలసలను ఎదుర్కోవడానికి మెరుగైన ఇంటెలిజెన్స్ షేరింగ్, ఆపరేషనల్ సహకారంపైనా సంతకాలు జరిగాయి. ఇది ఆర్గనైజ్డ్ క్రైమ్, సీరియస్ ఫ్రాడ్, రష్షన్‌ను ఎదుర్కోవడంలో సహాయపడుతుంది.యూకే, భారతదేశంలో పెట్టుబడుల రక్షణ కోసం బైలాటరల్ ఇన్వెస్ట్‌మెంట్ ట్రీటీపై చర్చలు కొనసాగుతున్నాయి. స్టార్మర్ ఈ ఒప్పందాన్ని “చారిత్రాత్మకం” అని అభివర్ణించారు. ఇది బ్రిటిష్ కార్మికుల జీవన వ్యయాన్ని తగ్గించడంలో.. ఆర్థిక వృద్ధిని ప్రోత్సహించడంలో సహాయపడుతుందని చెప్పారు. ఈ ఒప్పందం మే 2025లో ప్రకటించబడినప్పటికీ, భారత కేబినెట్ ఈ వారం దీనిని ఆమోదించింది. ఇది పార్లమెంట్ ఆమోదం పొందాల్సి ఉంది . అమలులోకి రావడానికి కనీసం ఒక సంవత్సరం పట్టవచ్చు. ఈ ఒప్పందం చర్చలు 2022లో మాజీ యూకే ప్రధానమంత్రి బోరిస్ జాన్సన్ హయాంలో ప్రారంభమయ్యాయి. ఇప్పటికి ఓ స్పష్టత వచ్చింది.

### తెలంగాణలో చేపట్టిన

# సర్వే దేశానికి ఆదర్శం కావాలి: ఖర్గే

**ఢిల్లీ:** తెలంగాణలో శాస్త్రీయంగా నిర్వహించిన సామాజిక, ఆర్థిక సర్వే దేశానికి ఆదర్శం కావాలని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఉద్ఘాటించారు. తెలంగాణ సర్వే ఆధారంగా స్థానిక సంస్థల ఎన్నికలు, విద్యాసంస్థల్లో ఓబీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సిఫారసు చేస్తోందని తెలిపారు. బీసీ బిల్లు ప్రస్తుతం రాష్ట్రపతి ఆమోదం కోసం ఎదురు చూస్తోందని వెల్లడించారు. ఈ చారిత్రాత్మక ప్రయత్నంలో కృషి చేసిన విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ బి. సుదర్శన్‌రెడ్డి నేతృత్వంలోని బృందానికి కృతజ్ఞతలు తెలిపారు మల్లికార్జున ఖర్గే.కాంగ్రెస్ అధ్యక్షుడు, తెలంగాణ సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రిమండలి, ఎంపీలకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్ లో మల్లికార్జున ఖర్గే పోస్ట్ చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ సామాజిక న్యాయం 2.0 ఉద్యమాన్ని ప్రారంభించిందని చెప్పుకొచ్చారు. బలహీన వర్గాల కోసమే ఈ



న్యాయ పోరాటమని నొక్కిచెప్పారు. రాహుల్ గాంధీ నాయకత్వంలో సామాజిక న్యాయం కోసం కాంగ్రెస్ నిరంతర పోరాటం చేస్తోందని ఉద్ఘాటించారు. దశాబ్దాలుగా పక్కకు నెట్టివేయబడిన ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, ఈడబ్ల్యూఎస్ వర్గాల ప్రజల గళంగా కాంగ్రెస్ పనిచేస్తోందని స్పష్టం చేశారు మల్లికార్జున ఖర్గే. దేశ జనాభాలో మెజార్టీ సంఖ్య అయినా%‌%% కార్పొరేట్ బోర్డులు, న్యాయవ్యవస్థ, బ్యూరోక్రసీ, ఉన్నత విద్యాసంస్థల్లో వర్ణహీనత కొనసాగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర విశ్వవిద్యాలయాల్లో కూడా అన్యాయం జరుగుతోందని.. ఈ విషయాన్ని పార్లమెంట్‌లో ప్రస్తావించారని గుర్తుచేశారు. 80 శాతం ఓబీసీ ప్రొఫెసర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని.. అలాగే 83 శాతం ఎస్టీ పోస్టులు ఖాళీగా ఉన్నాయని వివరించారు. దేశవ్యాప్తంగా జాతీయ కుల గణాంకాల సమీక్ష జరపాలని డిమాండ్ చేశారు. ప్రజల ఒత్తిడికి లోనై కులగణనకు మోదీ ప్రభుత్వం అంగీకారం తెలిపిందని... కానీ 50 శాతం రిజర్వేషన్ పరిమితిని ఎందుకు తొలగించలేదని మల్లికార్జున ఖర్గే ప్రశ్నించారు.

# పెరుగుతున్న మున్నేటి వరద ప్రవాహం..

### అధికారులని అలర్ట్ చేసిన మంత్రి తుమ్మల

**ఖమ్మం:** జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో మున్నేటి వరద ప్రవాహం అంతకంతకు పెరుగుతోంది. ఖమ్మంతోపాటు మున్నేటికీ ఎగువ ప్రాంతంలో భారీ వర్షాలు కురుస్తోండటంతో మున్నేరుకు వరద ప్రవాహం కొనసాగుతోంది. నగరంలో మున్నేటి వరద ప్రవాహాన్ని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఇవాళ(గురువారం జులై 24) పరిశీలించారు. మున్నేటి వరద పరిస్థితిని పరిశీలించి అక్కడి నుంచే అధికారులతో మాట్లాడారు మంత్రి తుమ్మల నాగేశ్వరావు. జిల్లా కలెక్టర్ అనుదీప్, ఉన్నతాధికారులతో మాట్లాడి యంత్రాంగమంతా అప్రమత్తం కావాలని ఆదేశించారు. గత ఏడాది కనీవిని ఎరుగని రీతిలో మున్నేటికి వరద ముప్పు రావడంతో వందలాది మంది నిరాశ్రయులుగా మారారని చెప్పుకొచ్చారు. మళ్లీ అలాంటి పరిస్థితి పునరావృతం కాకుండా అధికార యంత్రాంగం చర్యలు చేపట్టాలని దిశానిర్దేశం చేశారు. మున్నేటి పరివాహ ప్రాంతాల ప్రజలు కూడా అధికారులకు సహకరించాలని కోరారు. అవసరమైతే సురక్షిత ప్రాంతాలకు, పునరావాస కేంద్రాలకు వెళ్లడానికి సిద్ధంగా ఉండాలని సూచించారు. ప్రజల రక్షణ కోసం చేపట్టాల్సిన అన్ని రకాల చర్యలు వెంటనే చేపట్టాలని అధికారులకి మార్గనిర్దేశం చేశారు



మంత్రి తుమ్మల నాగేశ్వరరావు. ఎక్కడ ప్రాణ, ఆస్తి నష్టం జరగడానికి వీల్లేదని.. అన్ని రకాల ముందస్తు చర్యలు చేపట్టాలని నిర్ధేశించారు. వర్షాల పరిస్థితి ఎలా ఉంది.. మున్నేటికి వరద ప్రవాహం ఏవిధంగా కొనసాగుతోందనే విషయంపై ఎప్పటికప్పుడు అధికారులు సమీక్ష జరపాలని ఆదేశించారు. అత్యవసర సమాచారాన్ని తనతోపాటు ప్రభుత్వ యంత్రాంగానికి ఎప్పటికప్పుడు తెలియజేయాలని అధికారులకి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దిశానిర్దేశం చేశారు.

# సంపాదకీయం

## యథేచ్ఛగా ఉల్లంఘనలు

ప్రపంచ తత్వవేత్త కారల్ మార్క్స్ 1867 క్యాపిటల్ గ్రంథంలో ఒక అంశాన్ని నొక్కి చెప్పారు. 'పెట్టుబడిదారుల, కార్మికుల మధ్య వర్గ పోరాటమంటే పని గంటల పోరాటమే' అన్నారు. ఎప్పుడో పద్దెనిమిదవ శతాబ్దకాలంలో చెప్పిన ఆయన మాటలు రెండు వందల సంవత్సరాలు దాటినా మననం చేసుకుంటున్నామంటే నేటికీ కార్మికవర్గాన్ని పెట్టుబడిదారి సమాజం ఎంతగా దోచుకుంటుందో అర్థం చేసుకోవచ్చు. దేశంలో మిత్రపక్షాల సహకారంతో మూడోసారి అధికారంలోకి వచ్చిన బీజేపీ కార్పొరేట్లకు మరింత ఊడిగం చేసేందుకు పావులు కదుపుతున్నది. కార్మిక చట్టాల స్థానంలో లేబర్‌కోడ్స్ తెచ్చి అమలు చేయజూస్తోంది. ఓవైపు దాన్ని నిరసిస్తూ దేశవ్యాప్తంగా ఉద్యమిస్తున్న కార్మికులపై రాష్ట్ర ప్రభుత్వం పుండుమీద కారం చల్లింది. జూలై 5న పని గంటలు 8 నుండి 10కి పెంచుతూ జీఓ నెం.282ను విడుదల చేసింది. తెలంగాణ షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్-1988 పరిధిలోకి వచ్చే సంస్థల్లో పని దినానికి అనుమతించింది. బీజేపీ విధానాలకు తాము వ్యతిరేకమని నిత్యం మాట్లాడే కాంగ్రెస్ సర్కార్ రాష్ట్రంలో యాజమాన్యల లాభాల కోసం "ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్" పేరిట ఈ జీఓ తెచ్చింది. కార్మికుల శ్రమను దోచిపెట్టడంలో బీజేపీ, తమకు విధానపరంగా తేడా లేదని కాంగ్రెస్ నిరూపించింది. కేంద్రంలో 'బడా భారు' లేబర్ కోడ్‌లు తెస్తే రాష్ట్రంలో 'చోటా భారు' షాప్స్ యాక్ట్‌కు సవరణలు చేశారు. తెలంగాణ షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్-1988 పరిధిలోకి వచ్చే సంస్థల్లో రోజుకు పది గంటల పని దినం పెంచుతూ షాప్స్‌కు మినహాయింపు ఉంటుందని జీఓలో పేర్కొన్నారు. ఈ చట్టంలోని సెక్షన్ 16, 17లకు సవరణలు చేస్తూ వ్యాపార సంస్థల్లో, కార్యాలయాల్లోని ఉద్యోగులంతా ఇక నుండి రోజుకు పది గంటలు పనిచేయాలి, వారానికి 48 గంటలు మించరాదని నిబంధన పెట్టారు. అలాంటప్పుడు ఆరు రోజులు రోజు పది గంటలకు ఎందుకు పెంచారు? సమాధానం లేదు. వారానికి అరవై గంటలు పని చేయిస్తారు. మూడు నెలల్లో 144 గంటలకు మించరాదని పేర్కొన్నారు. రోజులో ఆరు గంటలు పని చేస్తే అరగంట మాత్రమే విశ్రాంతి ఉంటుందట. కార్మికులు యంత్రాల మాదిరి పనిచేయాలి. ఓవర్ టైమ్ వేతనాలతో రోజుకు పన్నెండు గంటలు పెంచుకోడానికి వారానికి 72 గంటలకు అవకాశం కల్పించారు. కేంద్రం లేబర్ కోడ్‌లో కూడా ఇదే చెప్పింది. ఇన్ఫోసిస్, ఐటి అధిపతులు ఇదే కోరారు. పక్క రాష్ట్రంలోని ప్రపంచ బ్యాంకు ప్రియమైన ముఖ్యమంత్రి అన్ని కంపెనీల్లో, ఫ్యాక్టరీల్లో పది గంటలు పనిదినానికై నిర్ణయం తీసుకున్నారు. గతంలో యుపి, మధ్యప్రదేశ్, గుజరాత్, హిమాచల్‌ప్రదేశ్ బీజేపీ పాలిత రాష్ట్రాల్లో పన్నెండు గంటల పనిదినం ప్రవేశపెట్టారు. ఇటీవల కర్నాటక, తమిళనాడులో ఇదే ప్రయత్నం చేశారు. ఇదే కోవలో రాష్ట్రంలో పనిదినం పెంచింది. తర్వాత అన్ని కంపెనీలకు వర్తించే విధంగా తీసుకువస్తారు. రాష్ట్రంలో కార్మిక శాఖ లెక్కల ప్రకారం 7,79,223 ఎస్టాబ్లిష్‌మెంట్స్ ఈ జీఓ పరిధిలో ఉన్నాయి. ఇందులో సుమారు 24,66,360 మంది ఉపాధి పొందుతున్నారు. వీరికి షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ జీఓ నెం.116 (2007) ప్రకారం వేతనాలు నిర్ణయించారు. నేటికి కనీస వేతనం రూ.12,420లు మాత్రమే. 18 ఏండ్లు గడిచినా కనీస వేతనాలు సవరించలేదు. ప్రతి ఐదేండ్లకోసారి సవరించాలి. అందుకు ప్రభుత్వాలు సిద్ధపడలేదు. కానీ 365 రోజులు 24 గంటలు తెరిచి వ్యాపారం చేసుకోడానికి పది గంటల పాటు పని చేయించుకోడానికి ఆగమేఘాల మీద జీఓ ఇచ్చారు. ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలకు ఇంత కన్నా నిదర్శనం ఏముంటుంది? అధిక పనిగంటల వల్ల కార్మికులు, ఉద్యోగులు ఎంత నష్టపోతారు? వ్యాపారులు ఎంత లాభ పడతారో పరిశీలిద్దాం! ఉదా: కార్మిక శాఖ షాప్ ఎంప్లాయిస్‌కు ఇచ్చిన జీఓ 116 ప్రకారం సగటున రూ.13వేలు కనీస వేతనం ఉంది. రోజుకు పదిగంటల చొప్పున నెలకు 26 రోజులకు గాను 260 గంటలు పని చేస్తారు. 8 గంటల చొప్పున 208 గంటలే పని చేయాలి. 52 గంటలు ఓవర్‌టైమ్‌కు డబుల్ వేతనం లెక్కిస్తే చట్టం ప్రకారం మరో రూ.6,500లు ఇవ్వాలి. మొత్తం 25 లక్షల మందికి ఓవర్‌టైమ్ వేతనాలను లెక్కిస్తే నెలకు రూ.1,625 కోట్లు, ఏడాదికి రూ.19,500 కోట్లు రెండు గంటలు పని పెంచడం వల్ల కార్మికులు శ్రమదోపిడీకి గురవుతారు, యజమానులు లాభపడతారు. పెరిగిన ధరల ప్రకారం కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని కార్మిక సంఘాలు ఎప్పటినుంచో డిమాండ్ చేస్తున్నాయి. ప్రభుత్వం కనీస వేతనాలు పెంచకపోవడం వల్ల ఒక్క ఉద్యోగి నెలకు రూ.13వేలు ఇప్పటికే నష్టపోతున్నాడు. అవి లెక్కిస్తే 25 లక్షల మందికి ఏడాదికి మరో రూ.32,500 కోట్లు నష్టపోతున్నారు. ఇదంతా ఏడాది లెక్కనే. రాష్ట్రంలోని మొత్తం 73 షెడ్యూల్డ్ ఎంప్లారుమెంట్స్‌లో కోటి మందికి పైగా ఉన్నారు. వారందరికీ లెక్కిస్తే ఏడాదికి లక్షా 30 వేల కోట్ల రూపాయలు కార్మికులు దోపిడీకి గురవుతున్నారు. పెట్టుబడిదారి వర్గం ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చి వేతనాలు పెంచనివ్వడం లేదు. ఏండ్ల తరబడి వేతన సవరణ కూడా లేదు. కార్మిక శాఖ ప్రతి పాదనలపై ముఖ్యమంత్రి మంత్రులతో కమిటీ వేసి వేతనాలు ఎలా తగ్గించాలా అని ఆలో చిస్తున్నారు. పని గంటలు పెంచడానికి మాత్రం కమిటీ వేయలేదు. చర్చ కూడా జరగలేదు. గుట్టుచప్పుడు కాకుండా జీవో జారీచేశారు. కార్మికుల శ్రమను దోచుకోవడం వల్ల పోగుపడిన పెట్టుబడి క్రమంగా గుత్త పెట్టుబడిగా మారింది. ప్రపంచీకరణ వల్ల విశ్వవ్యాప్తంగా ఫైనాన్స్ పెట్టుబడిగా విస్తరించింది. అది ఇప్పుడు దేశాల ఆర్థిక వ్యవస్థలనే అతలాకుతలం చేస్తున్నది. తన ఆటంకాలను తొలగించాలని ఒత్తిడి చేస్తున్నది. వాటిలో కీలకమైంది కార్మిక సంక్షేమ చట్టాల మార్పు లేదా రద్దు చేయడం. చారిత్రకంగా ఎన్నో పోరాటాలు, త్యాగాల వల్ల ఎనిమిది గంటల పనిదినం సాధ్యమైంది. ప్రపంచ చరిత్రలో మొదటిసారిగా 1810 రాబర్ట్ ఓవెన్‌లో 8 గంటల పనిదినం ఆలోచన రేకెత్తింది. 1817లోనే 8 గంటల పని, 8 గంటలు విశ్రాంతి, 8 గంటల వినోదం ఫార్ములా ముందుకు తెచ్చింది. ఇంగ్లాండ్‌లో కార్మికవర్గం పోరాడి 1847లో ఫ్యాక్టరీల చట్టం ద్వారా పది గంటలు చట్టబద్ధమైంది. 1866లో అంతర్జాతీయ వర్కింగ్ మెన్ అసోసియేషన్‌లో మార్క్స్ చొరవతో తీర్మానం చేసింది. 1886 అమెరికా చికాగో వీరుల త్యాగం తెలిసిందే. రష్యా విప్లవం తర్వాత ఎనిమిది గంటల పని అనేక దేశాలు సాధించుకున్నాయి. భారతదేశంలోనే 1862 హౌరా రైల్వే కార్మికుల సమ్మె 8 గంటల పని కోసం జరిగింది. 1919 ఐఎల్ఓ ఏర్పడ్డ తర్వాత అన్ని దేశాల్లో అమలు ప్రయత్నాలు ఊపందుకున్నాయి. ఐఎల్ఓ మొదటి కన్వెన్షన్‌లోనే 8 గంటల పనిదినం నిర్ణయమైంది. కానీ దీన్ని మోడీ ప్రభుత్వం ఉల్లంఘిస్తున్నది. రాష్ట్రంలోని కాంగ్రెస్ కూడా ఐఎల్ఓ కన్వెన్షన్ తీర్మానాన్ని ధిక్కరించి పెట్టుబడిదారులకు కార్మిక వర్గాన్ని తాకట్టు పెట్టి బానిసత్వంలోకి నెట్టివేస్తున్నది. ప్రధాని, ముఖ్యమంత్రి ఇద్దరు పెట్టుబడిదారుల కోసం ప్రపంచ పర్యటనలు చేస్తున్నారు. అక్కడి దేశాల పనిగంటలు పరిశీలించారా? అమెరికా, ఫ్రాన్స్, జర్మనీ, జపాన్, స్వీడన్, ఆస్ట్రేలియా, నెదర్‌ల్యాండ్స్ లాంటి దేశాల్లో ఐదు రోజుల పని, రెండు రోజుల పాటు సెలవులిస్తున్నారు. వారానికి 30 గంటల నుండి నలభై గంటలలోపే అమలు చేస్తున్నారు అవసరాలకు సరిపడే వేతనాలు నిర్ణయిస్తున్నారు.కానీ మన దేశంలో పనిగంటలు పెంచుతూ చట్టాలు చేస్తున్నారు. బహుళజాతి కంపెనీలు మన దేశంలో చవకగా లభించే శ్రమశక్తి దోచుకోడానికి వస్తున్నాయి. సంపద మూటగట్టుకొని పోతున్నాయి. అందుకు పాలకవర్గాలు విధానాలను మార్పు చేసి ఏకపక్షంగా సహకరిస్తున్నాయి. కేంద్ర, రాష్ట్ర కార్మికవ్యతిరేక నిర్ణయాల్ని దేశంలో వామపక్ష, ప్రజాతంత్ర శక్తులు మాత్రమే ప్రతిఘటిస్తున్నాయి. పది కార్మిక సం ఘాలు ఒక్కటై జూలై 9న 25 కోట్ల మందితో సమ్మె చేశాయి. అయినప్పటికీ పాలక వర్గాల్లో మార్పురావడం లేదు. ఇలాంటి పరిస్థితుల్లో కార్మికవర్గమంతా ఒక్కతాటిపైకి రావాలి. దశాబ్దాలుగా పోరాడి సాధించుకున్న ఎనిమిది గంటల పనిదినం కోసం మరో చారిత్రక పోరాటానికి సిద్ధమవ్వాలి.

# నేటి నుండి శ్రావణ మాసం ప్రారంభం

## దేవ దేవతలకు అత్యంత ప్రీతికరమైన మాసం శ్రావణమాసం

శ్రావణ మాసంలో ప్రతి ఇల్లు ఆలయాన్ని తలపిస్తుంది. నెల రోజుల పాటు ఉదయం , సాయంత్రం భగవన్నామస్మరణతో మారు మోగుతాయి. శ్రావణంలో చేపట్టే ఎలాంటి కార్యానికైనా ఎంతో పవిత్రత ఉంటుందంటున్నారు పండితులు. అంత గొప్ప పవిత్రమాసం శుక్రవారంతో ప్రారంభమైంది. అంతేకాకుండా ఈ నెలలో ఎన్నో మంచి రోజులు , విశిష్ట పండుగలు రానున్నాయి.సనాతన ధర్మంలో (హిందూ) చంద్రమానం ప్రకారం మనకున్న పన్నెండు మాసాల్లో ఐదవది ఎంతో పవిత్రత కలిగినటువంటింది శ్రావణమాసం. ఈ నెలలో పౌర్ణమినాడు చంద్రుడు శ్రావణ నక్షత్రంలో సంచరించడం వలన ఈ మాసానికి శ్రావణమాసం అని పేరు వచ్చింది.వర్ష రుతువు ప్రారంభమవుతుంది. త్రిమూర్తుల్లో స్థితికారుడు దుష్ట శిక్షకుడు , శిష్ట రక్షకుడు అయిన మహావిష్ణువుకు ఆయన దేవేరి(భార్య) మహాలక్ష్మికి అత్యంత ప్రీతికరమైన మాసం శ్రావణమాసంగా చెప్పుకుంటారు. వివిధరకాల పూజలు , వ్రతాలు ఆచరించడం వల్ల విశేష ఫలితాలు ప్రసాదించే దివ్యమైన మాసంగా పెద్దలు చెబుతారు. మహావిష్ణువు జన్మనక్షత్రం శ్రావణ నక్షత్రం కావడం , అటువంటి పేరుతో ఏర్పడిన శ్రావణమాసం మహావిష్ణువు పూజకు ఎంతో ఉత్కృష్టమైనది. ఈ మాసంలో చేసే దైవ కార్యాలకు ఎంతో శక్తి ఉంటుందని వేద పురాణాలు చెబుతున్నాయి. శివారాధనకు ఎంతో విశిష్టత: శ్రావణమాసం దక్షిణాయనంలో వచ్చే విశిష్టమైన మాసాల్లో శ్రావణమాసం ఒకటి. ఈ మాసం శివపూజకు విశిష్టమైనది. ముఖ్యంగా భగవదారాధనలో శివ , కేశవ భేదం లేకుండా పూజించడానికి విశేషమైనది. ఈ నెలలో చేసే ఏ చిన్న దైవకార్యమైనా కొన్ని వేల రెట్లు శుభ ఫలితాన్నిస్తుందని ప్రతీతి. సోమవారాలు పగలంతా ఉపవాసం ఉండి రాత్రి వేళలో స్వామివారికి రుద్రాభిషేకాలు , బిల్వార్చనలు చేస్తే పాపాలు కడతేరుతాయని శాస్త్ర వచనం.సోమవారాల్లో శివుడి



ప్రీత్యా ర్థాం ఈ వ్రతాన్ని (ఉపవాసదీక్షను) చేయాలి. ఈ వ్రతంలో ఉపవాసం ఉండగలిగినవారు పూర్తిగా , అలా సాధ్యంకానీ పక్షంలో రాత్రి పూజ ముగిసిన అనంతరం ఆహారాన్ని భుజించవచ్చు. ఈ వ్రతాన్ని ఆచరించడం వల్ల అనేక శుభ ఫలితాలు కలుగుతాయి.వీటికి తోడు శ్రావణ శు క్ల పక్షంలో గల పదిహేను రోజులు ఎంతో విశేషమైన రోజులనీ ఒక్కోరోజు ఒక్కో దేవుడికి పూజలు చేయాలని వేద శాస్త్రలు చెబుతున్నాయి. ఈ మాసంలో భక్తితో ఆచరించే ప్రతి పూజకు తగిన ప్రతిఫలం ఉంటుందంటున్నారు పండితులు. మంగళ గౌరీ వ్రతం: శ్రావణ మాసంలో అన్ని మంగళవారల్లో చేసే వ్రతమే మంగళగౌరీ వ్రతం. దీన్ని శ్రావణ మంగళవార వ్రతం అనీ , మంగళగౌరీ నోము అని వివిధ రకాలుగా పిలుస్తుంటారు. ఈ వ్రతాన్ని గురించి నారధుడు సావిత్రికి , శ్రీకృష్ణుడు ద్రౌపదికి తెలిపినట్లు పురాణాలు చెబుతున్నాయి. ఈ వ్రతాన్ని కొత్తగా పెళ్లి అయిన వారు ఆచరించాలి. వివాహమైన తర్వాత వచ్చే శ్రావణంలో ఈ వ్రతాన్ని చేయడం ప్రారంభించాలి. శ్రావణమాసంలో వచ్చే అన్ని మంగళవారాల్లో ఈ వ్రతం క్రమం తప్పకుండా చేయాలి. ఐదు సంవత్సరాల పాటు మంగళగౌరీ వ్రతాన్ని ఆచరించి ఉద్వాపన చేయాలి. దీంతో వారు నిండు సుమంగళిగా ఉండడమే కాకుండా వారి కుటుంబంలో సుఖశాంతులు, అష్ట ఐశ్వర్యాలు ఉంటాయి. వరలక్ష్మీ వ్రతం : శ్రావణమాసంలో పూర్ణిమకు ముందు వచ్చే శుక్రవారం ఈ వ్రతం చేయాలి. ఒకవేళ అప్పుడు వీలుకాకుంటే శ్రావణ మాసంలో మరొక శు క్రవారమైనా ఈ వ్రతం ఆచరించవచ్చు. పూజ మండపంలో నిండు కలశాన్ని ఏర్పాటు చేసుకుని దానికి వరలక్ష్మీ దేవి ముఖప్రతిమను అలంకరించి పూజ చేయాలి. తర్వాత తొమ్మిది ముడులతో తోరణాన్ని తయారు చేసి పూజ చేసిన అనంతరం ఈ శ్లోకాని పటించాలి. శ్లోకం : బధ్నామి దక్షిణే హస్తే నవసూత్రం శుభప్రదం పుత్ర పౌత్రాభివృద్ధించ దేహిమే రమే అని పటిస్తూ కంకణం చేతికి కట్టుకోవాలి. అలాగే మంత్రాలను పటిస్తూనే ముత్తయిదువులకు వాయినాలు ఇచ్చి ఆశ్వీరాదాలు తీసుకోవాలి. ఈ వ్రతం స్వయంగా శివుడు పార్వతీదేవికి సూచించి సౌభాగ్యం , మంగళ్య బలాన్ని వివరించినట్లు ప్రసిద్ధి. శ్రావణ మాసంలోని విశిష్టతలు..శుక్ల ద్వాదశి, దామోదర ద్వాదశి అని ఈ మాసంలో రెండు శుభ దినాలున్నాయి. శుక్ల పక్ష ఏకాదశి నాడు ఉపవాసం ఉండి మహావిష్ణువును పూజించినట్లయితే మోక్షం లభిస్తుంది. శు క్ల పక్ష పౌర్ణమి: శ్రావణపౌర్ణమి , రాఖీ పౌర్ణమిగా జరుపుకునే ఈ రోజు సోదర , సోదరీ సంబంధానికి సూచికగా రక్షబంధనం జరుపుకుంటున్నాం. అంతే కాకుండా ఈ రోజున నూతన యజ్ఞోపవిత్రధారణ , వేదభ్యాసాన్ని ప్రారంభం చేస్తారు.కృష్ణపాద్యమి , హయగ్రీవ జయంతి , కృష్ణపక్ష విదియ , రాఘవేంద్ర స్వామి ఆరాధన వంటి ముఖ్య రోజులు వచ్చేవి శ్రావణమాసంలోనే. కృష్ణాష్టమి , పొలాల అమావాస్య , గోవులను పూజించడం వంటివి సైతం ఈ నెలలో రావడం ప్రత్యేకత. ఎన్నో విశిష్టతలను సొంతం చేసుకున్న ఈ నెలలో చేయాల్సిన విధులు , పూజలు , వ్రతాలు , నియమాలు , తూచ తప్పకుండా ఆచరిస్తే సకల సౌభాగ్యాలు కలుగుతాయి.

# వామ్మో... బెంగళూరు..

## 4 బీహెచ్కే రెంట్ 2.3 లక్షలు, అడ్వాన్స్ 23 లక్షలట....

**బెంగళూరు, జూలై 24:** ఐటి ఉద్యోగం ఎక్కడ వచ్చినా చెయ్. చివరికి పాకిస్తాన్లో వచ్చిన చేసేయ్. పొరపాటున కూడా బెంగళూరులో వస్తే మాత్రం చేయకు. తక్కువలో తక్కువ ప్యాకేజీ కోటి వరకు ఉంటేనే ఓకే. అంతకంటే తక్కువ ఉంటే మాత్రంఆస్తులు అమ్ముకోవాల్సిందే. అక్కడి అద్దెలు హద్దులు దాటిపోయాయి. న్యూయార్క్ పనికిరాదు. సింగపూర్ లెక్కలోకి రాదు. దుబాయ్ పరిశీలనలోకి రాదు. లండన్ కూడా ఈ జాబితాలో నిలబడదు" సరిగ్గా మూడు సంవత్సరాల క్రితం సోషల్ మీడియాను ఊపేసిన పోస్ట్ ఇది. ఇప్పుడు ఆ పోస్టును మళ్ళీ రీ పోస్ట్ చేయాలి. అంతేకాదు న్యూయార్కు, సింగపూర్, దుబాయ్, లండన్ కాకుండా ఖరీదైన నగరాల పేర్లను ఇందులో చేర్చాలి. ఎందుకంటే బెంగళూరులో అలా ఉంది పరిస్థితి.బెంగళూరు దేశ ఐటి రాజధానిగా పేరుపొందింది. ఎప్పుడైతే ఐటి పరిశ్రమలు ఇక్కడికి వచ్చాయో.. బెంగళూరు రూపురేఖలు పూర్తిగా మారిపోయాయి. ఆకాశాన్ని తాకే భవంతులు నిర్మితమయ్యాయి. విల్లాలు, గేటెడ్ కమ్యూనిటీలు లెక్కకు మిక్కిలిగా ఏర్పాటయ్యాయి. ఇక లివింగ్ హాస్టల్స్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఇంతటి స్థాయిలో అభివృద్ధి చెందిన బెంగళూరు.. ఇంటి అద్దెల విషయంలోనూ ప్రపంచ దేశాలతో పోటీపడుతోంది. కొన్ని సందర్భాల్లో ఆదేశాలను కూడా వెనక్కి నడుతోంది. చదువుతుంటే ఆశ్చర్యంగా అనిపించినప్పటికీ.. ఇది ముమ్మాటికి నిజం..



ఎందుకంటే బెంగళూరులో ఇంటి అద్దెలు తారస్థాయిని దాటిపోయాయి. అంతకుమించి అనే రేంజ్ ను కూడా అధిగమించాయి. ఐటీ పరిశ్రమలో జీతాలు ఎక్కువగా ఉండడం.. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వారు ఇక్కడ స్థిరపడటం.. పైగా అత్యాధునిక సదుపాయాలు ఉండడంతో చాలామంది గృహ యజమానులు అద్దెలను అమాంతం పెంచారు. తాజాగా ఓ ఐటీ ఉద్యోగి సామాజిక మాధ్యమాలలో చేసిన ఒక పోస్ట్ బెంగళూరులో ఉన్న వాస్తవ పరిస్థితిని అర్థం పడుతుంది.ఆ ఐటీ ఉద్యోగి సామాజిక మాధ్యమంలో పోస్ట్ చేసిన సమాచారం ప్రకారం.."బెంగళూరులో ఇంటి యజమానులు అత్యంత దురాశపరులు. వారి స్వార్థానికి హద్దు అనేది లేకుండా పోతోంది. ముఖ్యంగా ఇంటి అద్దెలను విపరీతంగా పెంచారు. ఐటీ ఉద్యోగులు అందులో ఉండడం కష్టంగా మారుతోంది. నేటి కాలంలో ఉద్యోగాలు కోల్పోయి.. చాలామంది ఇబ్బంది పడుతున్నప్పటికీ గృహ యజమానులు మాత్రం తమ అత్యాశను వదులుకోవడం లేదు. పైగా ఇంటి రెంట్లు ఘోరంగా పెంచుతున్నారు. కొన్ని సందర్భాల్లో అయితే ఇంటి అద్దెలు చెల్లించడం కంటే అపార్ట్మెంట్లు పెట్టుకోవడం నయం అనిపిస్తోంది. తాజాగా బెంగళూరులో ఓ ప్రాంతంలో 4 బీహెచ్కే రెంట్ నెలకు 2.3 లక్షలు అడిగారు. అదే కాదు సెక్యూరిటీ డిపాజిట్ కింద 23 లక్షలు చెల్లించాలని అన్నారు. 2.3 లక్షల రెంట్ చాలా ఎక్కువ. పైగా సెక్యూరిటీ డిపాజిట్ కింద 23 లక్షలు అడగడం నిజంగా హాస్యాస్పదం. ఇది గృహ యజమానుల దురాశకు అద్దంపడుతోంది. ఈ స్థాయిలో అద్దెలు ఎక్కడా ఉండవు. ఇంతటి అధ్యక్షులు చెల్లించి ఎలా బతకాలి. తక్కువలో తక్కువ రెండు కోట్ల ప్యాకేజీ ఉంటే తప్ప బెంగళూరులో బతకడం కష్టం. సింగపూర్, న్యూయార్క్, లండన్, దుబాయ్ ప్రాంతాలలో కూడా ఈ స్థాయిలో అద్దెలు ఉండవని" ఆ వ్యక్తి ఆ సామాజిక మాధ్యమంలో వ్యాఖ్యానించడం విశేషం. ఆ వ్యక్తి చేసిన పోస్ట్ ఇప్పుడు సామాజిక మాధ్యమాలలో సంచలనం సృష్టిస్తోంది. అంతేకాదు బెంగళూరులో ఉన్న పరిస్థితికి అద్దం పడుతోంది. సోషల్ మీడియాలో రకరకాల విమర్శలు వస్తున్నప్పటికీ.. రకరకాల వ్యాఖ్యానాలు వినిపిస్తున్నప్పటికీ బెంగళూరులో ఉన్న గృహ యజమానులు ఏమాత్రం తగ్గడం లేదు.

# అరెస్ట్ కు కూత దూరంలో మంత్రులు

**విజయవాడ, జూలై 24:** వైసీపీ నేతలు ఒక్కొక్కరు జైలు పాలు అవుతున్నారు. వారు వీరు అన్న తేడా లేకుండా అందరి చుట్టూ ఉచ్చు బిగించి మరి లోపల వేయిస్తోంది కూటమి ప్రభుత్వం. తాజాగా జాబితాలో మాజీ మంత్రుల పేర్లు ఉన్నాయి. ప్రముఖంగా ఆర్కే రోజాతో పాటు అనిల్ కుమార్ యాదవ్ పేరు వినిపిస్తోంది. ఈ ఇద్దరు నేతలు వైయస్సార్సీపి హయాంలో ప్రత్యర్థుల విషయంలో దారుణంగా వ్యవహరించారు. అయితే ఇప్పటికే మద్యం కుంభకోణం కేసులో ఓ 12 మంది అరెస్టు అయ్యారు. ఎంపీ పెద్దిరెడ్డి మిధున్ రెడ్డి అరెస్ట్ తో సంచలనంగా మారింది. మరోవైపు జగన్మోహన్ రెడ్డి పేరు కూడా ప్రముఖంగా వినిపిస్తోంది. అయితే అంతకంటే ముందే మాజీ మంత్రులు ఆర్కే రోజా తో పాటు అనిల్ కుమార్ యాదవ్ను అరెస్టు చేస్తారని పెద్ద ఎత్తున ప్రచారం నడుస్తోంది. మంత్రులుగా ఉండే సమయంలో భారీ అవినీతికి పాల్పడ్డారన్న ఆరోపణలు వీరిపై ఉన్నాయి. వాటిని బయటకు తీసి ఇద్దరినీ అరెస్ట్ చేస్తారని తెలుస్తోంది. మిధున్ రెడ్డి తర్వాత అరెస్టు ఈ ఇద్దరిదేనని పెద్ద ఎత్తున ప్రచారం మాత్రం జరుగుతోంది.ఇప్పటికే నెల్లూరు జిల్లాకు చెందిన మాజీమంత్రి గోవర్ధన్ రెడ్డి అరెస్ట్ అయ్యారు. క్వార్జ్ కుంభకోణానికి సంబంధించి ఆయనను అరెస్టు చేశారు. అదే కేసులో శ్రీకాంత్ రెడ్డి అనే వ్యక్తి సైతం అరెస్టయ్యారు. అయితే విచారణ సందర్భంగా ఆయన ఆసక్తికర విషయాలను వెల్లడించినట్లు తెలుస్తోంది. నెల్లూరులోని ప్రధాన ప్రాంతాల్లో వేలకోట్ల రూపాయలకు సంబంధించి భూములు కొనుగోలు చేసినట్లు.. అందులో అక్రమ మైనింగ్ పాల్పడినట్లు.. ఇందులో గోవర్ధన్ రెడ్డి తో పాటు అనిల్ కుమార్ యాదవ్ కి కూడా సంబంధం ఉందని విచారణలో ఆయన వెల్లడించినట్లు తెలుస్తోంది. దీంతో అనిల్ కుమార్ యాదవ్ అరెస్ట్ కు రంగం సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. ఎప్పటికీ ఈ కుంభకోణానికి సంబంధించి పలుమార్లు అనిల్ కుమార్ యాదవ్ నెల్లూరు వచ్చి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఇది కక్షపూరిత చర్యగా అభివర్ణిస్తూ.. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పై విమర్శలు చేశారు. అయితే తాజాగా శ్రీకాంత్ రెడ్డి ఇచ్చిన సమాచారంతో అనిల్ కుమార్ యాదవ్ పై చర్యలకు ఉపక్రమిస్తున్నట్లు తెలుస్తోంది.ప్రస్తుతం అనిల్ కుమార్ యాదవ్ ఏపీకి అందుబాటులో ఉండడం చాలా తక్కువ. నెల్లూరు సిటీ ఎమ్మెల్యే గా ఉండగా ఆయనకు మంత్రి పదవి లభించింది. మొన్నటి ఎన్నికల్లో వ్యతిరేకత ఉందని చెప్పి ఆయనను నరసరావుపేట ఎంపీ సీటుకు పంపించారు. అక్కడ టిడిపి అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలు చేతిలో ఓడిపోయారు అనిల్ కుమార్ యాదవ్. అయితే ఓడిపోయిన నాటి నుంచి ఎక్కడా కనిపించడం లేదు. నరసరావుపేట వైపు చూడడం లేదు. అలాగని నెల్లూరు సిటీ బాధ్యతలను వేరే నేతకు అప్పగించారు జగన్మోహన్ రెడ్డి. ఈ తరుణంలో ఇతర రాష్ట్రాల్లో సొంత వ్యాపారాల్లో బిజీగా ఉన్నారు అనిల్ కుమార్ యాదవ్. ఇటువంటి తరుణంలో నెల్లూరు మైనింగ్ కుంభకోణంలో ఆయన పేరు బయటకు వచ్చింది. దీంతో అరెస్టుకు అంతా రంగం సిద్ధం అవుతున్నట్లు తెలుస్తోంది.మరోవైపు మాజీ మంత్రి రోజా అరెస్టు తప్పదని తెగ ప్రచారం నడుస్తోంది. వైయస్సార్ కాంగ్రెస్ హయాంలో ఆమె క్రీడల శాఖ మంత్రిగా ఉండేవారు. ఆడుదాం ఆంధ్ర తో పాటు సీఎం కప్ పోటీల్లో భారీగా అవినీతి జరిగిందని ఆరోపణలు వినిపించాయి. దీనిపై సీనియర్ క్రీడాకారులతో పాటు క్రీడా సంఘాల ప్రతినిధులు కూడా ఫిర్యాదులు చేశారు. దీంతో అన్ని జిల్లాల నుంచి సమాచారం సేకరించింది ఏపీ ప్రభుత్వం. ఇందులో 100 కోట్ల రూపాయల వరకు అవినీతి జరిగిందని గుర్తించింది. దీనిని బాధ్యులు చేస్తూ అప్పటి మంత్రి రోజాతో పాటు ఒలింపిక్ సంఘ అధ్యక్షుడు ధర్మాన కృష్ణ దాస్ పై కేసు నమోదు చేసేందుకు సిద్ధపడుతోంది. ఈ కేసులో రోజా అరెస్టు తప్పదని తెలుస్తోంది. ఈ ఇద్దరు మాజీ మంత్రుల అరెస్టుతో వైసీపీలో ఒక రకమైన చేంజ్ కనిపించే అవకాశం ఉంది. చూడాలి మరి ఏం జరుగుతుందో..

## హస్తినకు చేరిన
# ఈటెల, బండి పంచాయితీ

హైదరాబాద్, జూలై 24:ఇద్దరు బీజేపీ నేతల పంచాయితీ చివరకు ఢిల్లీ పెద్దల వద్దకు చేరింది. కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ హుజురాబాద్ పర్యటనలో భాగంగా చేసిన కామెంట్స్ ఈటల వర్గాన్ని మనస్తాపానికి గురిచేయడం. అక్కడి బీజేపీ నియోజకవర్గ ఇంచార్జ్ రాజీనామా చేయడం. ఈటల వర్గం లోని నాయకులు, కార్యకర్తలు హైదరాబాద్ శామీర్పేటలో ఈటల నివాసంలో ఆయన్ను కలవడం, వారి బాధలను వ్యక్తం చేయడంతోపాటు బండి తో పాటు హుజురాబాద్ బీజేపీ నాయకుడు కృష్ణారెడ్డిపై ఆరోపణలు చేస్తూ ప్రసంగించడంతో పాటు, ఎంపీ బండి, ప్రస్తుత హుజురాబాద్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మధ్య సయోధ్య కుదిరిందని, ఈటలను పార్టీ నుంచి బయటికి పంపిస్తా అని ఇద్దరు మాట్లాడుకుంటున్నారని, సోషల్ మీడియాలో ఈటలపై దారుణంగా ట్రోల్ చేస్తున్నారని ఒక్కరొక్కరు తమకు తోచిన విధంగా ఆయన ముందు మాట్లాడారు. అలాగే కొంతమంది బిఆర్ఎస్ పార్టీలో ఉన్నప్పుడు వారి పరిస్తితి, బీజేపీ లో చేరిన తర్వాత ఉన్న పరిస్థితి నీ భేరిజువేసుకొని మాట్లాడం గమనార్హం. అందరి ప్రసంగాల్ అనంతరం మాట్లాడిన ఈటల పరోక్షంగా ఒక వ్యక్తిని ఉద్దేశించి వాడివేడి గా విరుచుకుపడ్డారు. అయితే ఆయన మాట్లాడిన మాటల్లో కొన్ని వైరల్ కావడంతో రాష్ట్ర వ్యాప్తంగా ఈ ఎపిసోడ్ సంచలనం సృష్టించింది.ఈ ఎపిసోడ్ పై ఎంత రాద్దాంతం జరుగుతున్నా ఆ విషయంపై ఎవరు కామెంట్ చేయొద్దని బండి తన అనుచర వర్గానికి సూచించినట్లు కూడా వార్తలు వచ్చాయి. అంటే పార్టీ పెద్దలు ఈ విషయంపై దృష్టిసారించారని, ఒకవేళ తమవైపు నుంచి తప్పుగా మాట్లాడితే ఇబ్బంది అవుతుందని ముందే గ్రహించిన ఆయన అందుకు అనుగుణంగా త పార్టీ నాయకులను ముందే హెచ్చరించినట్లు భావిస్తున్నారు. అయితేబండి వర్గంతో పాటు రాష్ట్రంలో బీజేపీ ఎంపీలు, నేతలు సైతం ఈ టాపిక్ పై మాట్లాడేందుకు నిరాకరించడంతో పార్టీ అధిష్టానం వారికి స్పష్టంగా ఆదేశాలు జారీ చేసినట్లు తెలుస్తోంది.బీజేపీ ఎంపీ విశ్వేశ్వర రెడ్డి బీజేపీ ఎంపీలతో కలిసి తన నివాసంలో విందు ఏర్పాటు చేసిన



సందర్భంగా వారు మాట్లాడుకున్న విషయాల్లో బండి, ఈటల వ్యవహారం చర్చకు రాలేదని, ఆ విషయం తన పరిధిలో లేదని మీడియాకు చెప్పడం, ఆ విషయంపై పెదవి విప్పేందుకు కూడా అయిష్టత వ్యక్తం చేయడం గమనార్హం. అయితే ఈ విందుకు కేంద్ర మంత్రులిద్దరూ బండి సంజయ్, కిషన్ రెడ్డి హాజరు కాలేదు. అది కూడా మీడియాలో చర్చకు దారితీసింది.అయితే ఈటల, బండి వ్యవహరిస్తున్న తీరుపై ఆరోపణలు చేస్తూ ఇరువురు నేతలు అధిష్టానానికి ఫిర్యాదు చేసినట్లు కూడా మీడియాలో కథనాలు వినిపిస్తున్నాయి. అయితే ఈటల తన అనుచర గనంతో మాట్లాడినప్పుడు అధిష్టానం దృష్టికి తీసుకెళతానని వ్యాఖ్యానించడం తో ఈ వాదనకు బలం చేకూరింది. అయితే వీరిద్దరు అధిష్టానానికి ఏ అంశాలపై ఫిర్యాదు చేశారో ఇదమిత్థంగా తెలియకపోయినా, కొంతమంది విశ్లేషకులు ఆ ఫిర్యాదులను తాము చదివినట్లు, తమకు విశ్వసనీయ సమాచారం ఉందని చెప్పడం విశేషం. పార్టీ అంతర్గత వ్యవహారాలు, ఒకరిపై ఒకరు ఫిర్యాదులు చేసుకోవడం, అసంతృప్తిని వ్యక్తం చేయడం లాంటి విషయాలన్ని బయటికి పొక్కకుండా జాగ్రత్త పడుతారు. ఆ విషయాలు బయటికి వస్తే పార్టీ ఇమేజ్ మరింత దెబ్బతింటుందని అందుకే ఈ విషయాల్లో జాగ్రత్తగా ఉంటారు. మీడియాకు లీక్ లు ఇవ్వడం కూడా బీజేపీ లో వ్యూహాత్మకమే. పార్టీ అధిష్టానం ఈ విషయంలో చాలా సీరియస్ గా నిర్ణయాలు తీసుకుంటుంది. అవసరమైన పక్షంలో ఎంతటి వారినైనా పార్టీ బయటికి పంపించేందుకు వెనుకాడరు. అయితే వీరిరువురి అభిప్రాయాలు తీసుకోవడంతో పాటు, రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు నివేదిక తీసుకొని చర్చించిన పిదప అధిష్టానం నిర్ణయం ఉంటుంది. ఇద్దరు ముఖ్య నేతల మధ్య ఏమైనా పొరపొచ్చాలున్నా, అధిష్టానం మాత్రమే వారిద్దరి మధ్య సయోధ్య కుదుర్చేందుకు పూనుకుంటుంది. పార్టీలో వేరే నాయకులు ఈ విషయంపై మాట్లాడితే పార్టీ సహించదనే విషయం తెలిసిందే. అయితే అధిష్టానం ఎప్పుడూ, ఎలాంటి నిర్ణయం తీసుకున్నా ఆశ్చర్యం లేదు. స్తానిక సంస్థల ఎన్నికలో పార్టీ కార్యకర్తలను గెలిపించుకునే ఈ సమయంలో గొడవ పడడం విషయంలో పార్టీ సీరియస్ గా స్పందించ కన్నా, సంయమనంతో వ్యవహరించాలని, అందరిని కాపుకుపోవాలని మాత్రమే సూచిస్తారని అభిప్రాయం వ్యక్తమవుతుంది.బీజేపీ లో జరుగుతున్న అంతర్యుద్ధం మధ్య బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి తలదూర్చారు.ఈ ఎపిసోడ్ ను తనకు అనుకూలంగా మార్చుకునేందుకు ఆయన ప్రయత్నం చేస్తున్నట్లు తెలుస్తోంది. శామీర్ పేటలో ఈటల మాట్లాడిన మాటలను కోడ్ చేస్తూ కౌశిక్ రెడ్డి తీవ్రస్థాయిలో ఈటల ను విమర్శించడం, ఈటల వెంట ఉన్న వారిపై సానుభూతి ప్రదర్శిస్తూ వారిని తిరిగి బిఆర్ఎస్ లో చేరాలని, వారి కోసం పార్టీ ద్వారాలు ఎప్పుడూ తేరుకునే ఉంటాయని స్పందించడంతో మరో కొత్త ఎపిసోడ్ కు తెరలేపారు. ఈటల సమావేశంలో కొంతమంది నాయకులు బిఆర్ఎస్ ను అక్కున చేర్చుకుంటూ మాట్లాడడం, ఆ పార్టీలో ఉన్నప్పుడే తమకు మంచిగా ఉండేదని మాట్లాడడం కూడా కారణం కావచ్చు. అయితే ప్రస్తుతం కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు తిప్పికొట్టేందుకు ఈటల వర్గంలో ఒక్కరు ముందుకు రాకపోవడంపై కూడా అనుమానాలు వ్యక్తమౌతున్నాయి. ఈ సమయంలో ఏ పరిణామాలకు దారితీస్తుందో వేచిచూడాల్సిందే.

# రాజాసింగ్ రిటర్న్స్



హైదరాబాద్ జూలై 24:గోషా మహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ రాజీనామాపై పార్టీ నాయకత్వం పునరాలోచనలో పడినట్లు తెలిసింది. ఇందుకు కారణం రాజాసింగ్ కూడా కూడా వెనక్కుతగ్గడమే కారణమని సమాచారం. బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ పార్టీకి రాజీనామా చేశారు. దీంతో పార్టీ కేంద్ర నాయకత్వం ఈ నెల 11వ తేదీన రాజీనామాను ఆమోదిస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేసింది. అయితే తర్వాత రాజాసింగ్ మాత్రం తాను ఏ పార్టీలో చేరనని, తాను మోదీ, అమిత్ షాలకు వీర విధేయుడినని ప్రకటించుకున్నారు. ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయమన్నా తాను రాజీనామా చేయడానికి సిద్ధంగా ఉన్నానని రాజాసింగ్ తెలిపారు. అదే సమయంలో గోషామహల్ బీజేపీకి అడ్డా అని, ఇక్కడ ఎవరు పోటీ చేసినా విజయం ఖాయమని ఆయన అన్నారు.మరొక వైపు రాజాసింగ్ రాజీనామాను ఆమోదించిన నాయకత్వం ఆయన ఎమ్మెల్యే పదవి విషయంలో మాత్రం ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. సహజంగా పార్టీకి రాజీనామా ఆమోదించిన తర్వాత పార్టీ నాయకత్వం తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ కు ఈ విషయాన్ని తెలియజేయాల్సి ఉంటుంది. పార్టీ బీఫారం పై పోటీ చేసి గెలుపొందిన రాజాసింగ్ ను స్పీకర్ ఎమ్మెల్యేగా అనర్హత వేటు వేసే అవకాశముంటుంది. కానీ బీజేపీ నాయకత్వం మాత్రం రాజీనామాను ఆమోదించి దాదాపు పన్నెండు రోజులవుతున్నా స్పీకర్ కు లేఖ రాయకపోవడంతో తిరిగి రాజీనామాపై ఆలోచన చేస్తుందని చెబుతున్నారు. రాజాసింగ్ మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలవడంతో పాటు పక్కా హిందుత్వ వాదిగా ముద్రపడటంతో ఆయనను బయటకు పంపించే ప్రయత్నాన్ని విరమించుకుందని చెబుతున్నారు.దీనికి తోడు రాజాసింగ్ కూడా బీజేపీ తన రాజీనామా ఆమోదించిన తర్వాత చాలా తగ్గినట్లు కనిపిస్తుంది. రాజీనామా ఆమోదించిన తర్వాత ఎలాంటి పార్టీ వ్యతిరేక వ్యాఖ్యలు చేయకపోవడంతో పాటు తాను మోదీ, షాలకు విధేయుడినని ప్రకటించుకోవడం కూడా మళ్లీ బీజేపీలో కొనసాగేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు అర్థమవుతుంది. దీనికి తోడు తాజాగా నిజామాబాద్ పార్లమెంటు సభ్యులు ధర్మపురి అరవింద్ చేసిన కామెంట్స్ కూడా ఇందుకు ఊతమిస్తున్నాయి.రాజా భాయ్ ఎక్కడున్నా గౌరవిస్తామని అరవింద్ అన్నారు. ఆయన సస్పెండ్ కాలేదు పార్టీకి రాజీనామా మాత్రమే చేశారన్న అరవింద్, పార్టీ సభ్యత్వం కోసం మిస్డ్ కాల్ ఇచ్చి సభ్యత్వం తీసుకోవచ్చని కూడా తెలిపారు. కొన్ని విషయాల్లో మనస్తాపం చెంది రాజా భాయ్ రాజీనామా చేశారని ధర్మపురి అరవింద్ అనడం కూడా రాజాభాయ్ రిటర్న్ అవుతారన్న టాక్ వినిపిస్తుంది.

## ఆరోగ్యశ్రీలో కరోనా ను
# చేర్చాలని మా అందోళన

### కేసీఆర్ అక్రమ కేసులు బనాయించారు:మంత్రి సీతక్క



హైదరాబాద్:మనోరంజన్ కాంప్లెక్స్ ముందు మంత్రి సీతక్క మీడియాతో మాట్లాడారు. కరోనా వ్యాధిని ఆరోగ్యశ్రీలో చేర్చాలని ఇందిరా పార్క్ వద్ద ఏప్రిల్ 2021లో మేము నిరసన దీక్ష చేపట్టామని అన్నారు. గత ప్రభుత్వము మాపై అక్రమ కేసులు బనాయించి కోర్టుల చుట్టూ తిప్పుతోంది. కోర్టుల మీద పూర్తి విశ్వాసం ఉంది . మేము ఎలాంటి తప్పు చేయలేదు, కాబట్టి నిర్దోషులుగా నిరూపించుకుంటాం. నాతోపాటు, ఎన్ఎస్ఈఐ అప్పటి రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరు వెంకట్, హైదరాబాద్ ఇండస్ట్రీ అధ్యక్షుడు అభిజిత్ తో పాటు %చీూఖ×% కార్యకర్తలపై కేసులు నమోదు చేయించారు . కరోనాతో పేద ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఆస్తులు అమ్ముకొని లక్షలు ఖర్చుచేసి చికిత్స చేసుకోవాల్సి వస్తోంది అన్న ఆవేదనతో మేము దీక్ష నిర్వహించాము. ప్రజల బాధలు చూడలేక మేము అప్పుడు నిరసన దీక్ష చేపట్టాం. అయితే మా మీద కక్ష కట్టిన ప్రభుత్వం మేము కరోనాను వ్యాప్తి చేస్తున్నామని తప్పుడు కేసులు నమోదు చేసిందని అన్నారు.కరోనాకాలంలో ఇంటింటికి తిరిగి ప్రజలకు భరోసా కల్పించి అండగా నిలిచిన చరిత్ర మాది. అలాంటి మాపై కరోనాను వ్యాప్తి చేస్తున్నామని కేసీఆర్ కేసులు నమోదు చేశారు . ప్రైవేట్ ఆస్పత్రుల్లో లక్షలు వెచ్చించలేక కరోనాతో ఎందరో ప్రాణాలు కోల్పోయారు. అందుకే కరోనాను ఆరోగ్యశ్రీలో చేర్చి వారి ప్రాణాలు కాపాడాలన్న ఉద్దేశంతో ధర్నా చేపట్టామని అన్నారు. ఇదే విషయాన్ని మా తరఫున సీనియర్ న్యాయవాదులు కృష్ణ కుమార్ గౌడ్, ఎస్ఎస్ రావు, నరేందర్ వాదనలు వినిపించారు . మా వాదనలు విన్న కోర్టు తదుపరి విచారణను ఆగస్టు 13 కు వాయిదా వేసింది. కెసిఆర్ తప్పుడు కేసుల కారణంగానే కోర్టుల చుట్టూ తిరగాల్సి వస్తోందని అన్నారు.

## రాహుల్, ఖర్గేలతో
# రేవంత్ రెడ్డి భేటీ



న్యూ ఢిల్లీ:లోకసభ విపక్ష నేత రాహుల్ గాంధీ, రాజ్యసభ విపక్ష నేత మల్లికార్జున్ ఖర్గేతో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి గురువారం సమావేశమయ్యారు. సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ కుల సర్వే తీరును, రాష్ట్ర శాసన సభ ఆమోదించిన బిల్లులపై రాహుల్ గాంధీ, ఖర్గేకు రేవంత్ రెడ్డి వివరించారు.

# మల్లారెడ్డి విద్యాసంస్థలపై ఐటీ దాడులు

హైదరాబాద్, జూలై 24: మల్లారెడ్డి విద్యా సంస్థల ఓనర్, బీఆర్ఎస్ ఎమ్మెల్యే మల్లారెడ్డిపై ఐటీ దాడులు జరుగుతున్నాయి. మల్లారెడ్డితో పాటు ఆయన కుటుంబ సభ్యుల ఇళ్లు, విద్యాసంస్థల్లో సోదాలు చేస్తున్నారు. ఇంజనీరింగ్,మెడికల్ సీట్ల కోసం విద్యార్థుల నుంచి భారీ మొత్తంలో నగదు వసూలు చేశారనే ఫిర్యాదులురావడంతో మల్లారెడ్డి కుమారుడు భద్ర రెడ్డి, ప్రీతి రెడ్డి ఇళ్లలో కొనసాగుతున్నాయి.మల్లారెడ్డి యాజమాన్యంలోని మల్లారెడ్డి యూనివర్సిటీ, మల్లారెడ్డి మెడికల్ కాలేజ్, ఇంజనీరింగ్ కాలేజీలు , ఇతర విద్యాసంస్థల్లో కన్వీనర్ కోటా సీట్ల కేటాయింపులో అవకతవకలు జరిగాయని ఆరోపణలు ఉన్నాయి. విద్యార్థుల నుంచి అడ్మిషన్ల కోసం భారీ మొత్తంలో నగదు వసూలు చేసినట్లు ఫిర్యాదులు ఐటీ శాఖకు అందాయి. ఈ లావాదేవీలు ఆదాయపు పన్ను రికార్డులలో సరిగా నమోదు కాలేదని ఐటీ శాఖ గుర్తించింది.దీంతో కొంపల్లిలో మల్లారెడ్డి కుమారుడు చింతల భద్ర రెడ్డి ఇంటిపై ఐటీ శాఖ అధికారులు సోదాలు చేపట్టారు. ఈ సోదాలు భారీ నగదు లావాదేవీలకు సంబంధించిన గోప్య సమాచారం ఆధారంగా ప్రారంభమయ్యాయి. భద్ర రెడ్డి, అతని భార్య ప్రీతి రెడ్డితో సహా కుటుంబ సభ్యులను అధికారులు ప్రశ్నించారు. ఇటీవలి ఆన్‌లైన్ , నగదు లావాదేవీల వివరాలను సేకరించారు. హైదరాబాద్‌లోని కొంపల్లిలో భద్ర రెడ్డి నివాసంతో పాటు, సూరారంలోని మల్లారెడ్డి హాస్పిటల్స్ , మల్లారెడ్డి మెడికల్ కాలేజీలో కూడా సోదాలు నిర్వహిస్తున్నారు లెక్కల్లో లేని నగదును స్వాధీనం చేసుకుంది. సోదాల సమయంలో, అధికారులు సిబ్బంది మొబైల్ ఫోన్‌లను స్వాధీనం చేసుకుని, ఇంటి లోపలే ఉండాలని సూచించారు. ఈ సోదాలు ఆర్థిక లావాదేవీలు, ముఖ్యంగా విద్యాసంస్థల ఫీజులు , సీట్ల కేటాయింపుకు సంబంధించిన రికార్డులను పరిశీలిస్తున్నారు. గతంలో కూడా మల్లారెడ్డి కుటుంబానికి చెందిన ఆస్తులపై ఐటీ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) సోదాలు నిర్వహించింది. 2022 నవంబర్‌లో కూడా మల్లారెడ్డి మరియు ఆయన కుటుంబ సభ్యుల ఆస్తులపై ఐటీ శాఖ సోదాలు నిర్వహించింది. ఈ సోదాల్లో దాదాపు 8 కోట్ల రూపాయల లెక్కల్లో లేని నగదు , బంగారం స్వాధీనం చేసుకున్నారు. అప్పట్లోవరుసగా నాలుగైదు రోజుల పాటు సోదాలు జరిగాయి. అప్పట్లో మల్లారెడ్డి ఈ ఆరోపణలను ఖండించారు. తమ విద్యాసంస్థలు, హాస్పిటల్స్, మరియు ఆస్తులకు సంబంధించిన అన్ని వివరాలను ఐటీ అధికారులకు అందజేసినట్లు చెప్పారు. అన్ని అనుమతులతో తమ సంస్థలను నడుపుతున్నామని అక్రమంగా ఎలాంటి వసూళ్లు చేయడం లేదన్నారు. మాజీ మంత్రి మల్లారెడ్డి,అతని కుమారుడు భద్రా రెడ్డి,కోడలు ప్రీతి రెడ్డి ఇళ్లపై ఐటీ అధికారులు సోదాలు చేస్తున్నారని వచ్చిన వార్తలు అవాస్తవమని మల్లారెడ్డి విశ్వ విద్యా పీఠ్ వైస్ చైర్మన్ ప్రీతి రెడ్డి స్పష్టత ఇచ్చారు 2022 లో కాళోజీ రావు యూనివర్సిటీ పీజీ సీట్ల విషయంలో తమ కళాశాల పై వేసిన కేసు విషయంలో వరంగల్ పోలీసులు వచ్చి విచారణ లో భాగంగా నోటీస్ ఇచ్చారు అని తెలిపారు. పొద్దున 6 గంటలకు పోలీసులు రావడంతో అందరూ ఐటీ అధికారులు వచ్చినట్లు ప్రచారం జరిగిందని%ొ%ఈ విషయంలో తమ యూనివర్సిటీ లో అడ్మిషన్స్ అన్ని సక్రమంగా జరిగాయని%ొ%ఎప్పుడు కూడా విద్యార్థుల విషయంలో అవకతవకలు జరగకుండా చూడటంలో మల్లారెడ్డి యూనివర్సిటీ జాగ్రత్తలు తీసుకుంటుందని తెలిపారు.

## ఫోన్ ట్యాపింగ్‌పై
# సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

### ఆ పరిస్థితి వస్తే ఆత్మహత్య మేలు..?



హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫోన్ ట్యాపింగ్‌పై కీలక వ్యాఖ్యలు చేశారు. ఓ మీడియా చిట్‌చాట్ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, ఫోన్ ట్యాపింగ్‌పై తన అభిప్రాయాన్ని స్పష్టంగా వెల్లడించారు. ఫోన్ ట్యాపింగ్ చట్ట విరుద్ధం కాదన్న రేవంత్, అయితే అది సరైన అనుమతులు తీసుకొని జరగాలని అన్నారు.కుటుంబ సభ్యుల ఫోన్లు వింటే..ఆత్మహత్యే మేలు ఫోన్ ట్యాపింగ్ విషయంలో వ్యక్తిగత హద్దులు ఉండాలని సీఎం రేవంత్ అభిప్రాయపడ్డారు.ఒక వ్యక్తి సొంత కుటుంబసభ్యుల ఫోన్ కాల్స్ వింటుంటే.. అలాంటి పరిస్థితి వస్తే ఆత్మహత్య చేసుకోవడం మేలు. నేను అలాంటి పనులు చేయను అని ఆయన స్పష్టం చేశారు. చట్ట ప్రకారం ట్యాపింగ్ సాధ్యమే..కానీ పర్మిషన్ తీసుకోవాలి ఫోన్ ట్యాపింగ్ అనేది చట్ట విరుద్ధం కాదు. కానీ దానికి సంబంధించి సరైన అనుమతులు, కారణాలు ఉండాలి. ప్రభుత్వ లెవల్లో ప్రోటోకాల్ ప్రకారం మాత్రమే ఫోన్ ట్యాపింగ్ చేయాలి. స్వచ్ఛందంగా, వ్యక్తిగత కక్షతో ట్యాపింగ్ చేయడం తగదు, అని పేర్కొన్నారు. ఆర్ఎస్ ప్రవీణ్ ఫిర్యాదు నేపథ్యంలో విచారణ ఫోన్ ట్యాపింగ్ వివాదంపై మొదటి ఫిర్యాదు విపక్ష నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ చేశారని సీఎం గుర్తు చేశారు. ఆయన ఫిర్యాదు మేరకు ఇప్పటికే విచారణ ప్రారంభమైందని తెలిపారు. ఈ కేసులో సిట్ విచారణ జరుగుతోందని, తమ ప్రభుత్వం ఎలాంటి జోక్యం చేసుకోకుండా విచారణ కొనసాగిస్తోందని రేవంత్ పేర్కొన్నారు. నా ఫోన్ ట్యాపింగ్ కాలేదని అనుకుంటున్నా, సీఎం రేవంత్ తనపై ఫోన్ ట్యాపింగ్ జరిగిందన్న ఆరోపణలను సూటిగా ఖండించారు. నా ఫోన్ ట్యాప్ అయ్యి ఉంటే నన్ను కూడా విచారణకు పిలిచేవారు. నా ఫోన్ ట్యాపింగ్ కాలేదని నేను నమ్ముతున్నాను అని చెప్పారు.

సిట్‌ను డిక్టేట్ చేయను రేవంత్

ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో ఏర్పాటైన %ూ×ు% ఎస్ఐటి, స్పెషల్ ఇన్విటేషన్, టీం స్వతంత్రంగా పని చేస్తోందని, ప్రభుత్వం ఎటువంటి ఒత్తిడికి తలొగ్గదని రేవంత్ తెలిపారు. సిట్ అధికారులను నేను డిక్టేట్ చేయను. వాళ్లు చట్టపరంగా తమ దర్యాప్తు కొనసాగిస్తారు అని ఆయన స్పష్టం చేశారు.**ముగింపు:**ఫోన్ ట్యాపింగ్ వివాదం తెలంగాణ రాజకీయాల్లో కుదిపేస్తున్న సమయంలో సీఎం రేవంత్ చేసిన వ్యాఖ్యలు రాష్ట్రంలో ఆసక్తికర చర్చకు దారితీశాయి. ఆయన వ్యాఖ్యలు అధికార పార్టీకి పారదర్శకత, న్యాయపరమైన దిశగా ప్రభుత్వం నడుస్తోందన్న సంకేతాలను ఇస్తున్నట్టు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నా

## తెలంగాణలో మరో ఐదురోజులు వానలు..

### హెచ్చరించిన వాతావరణశాఖ



తెలంగాణలో ఈ నెల 29 వరకు వర్షాలు కొనసాగుతాయని వాతావరణశాఖ హెచ్చరించింది. మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని హెచ్చరించింది. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు వాతావరణశాఖ ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. గురువారం భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు పడుతాయని పేర్కొంది. శుక్రవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, వరంగల్, హన్మకొండ, జనగాం, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని తెలిపింది. ఆదివారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లోనూ భారీ వర్షాలుపడే సూచనలున్నాయని చెప్పింది. సోమవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, పెద్దపల్లి, భూపాలపల్లి, మలుగు, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వివరించింది.

వార్తాతరంగాలు శుక్రవారం 25 జూలై 2025

# సికింద్రాబాద్ లో కేటీఆర్ జన్మదిన వేడుకలు

**పాల్గోన్న ఎమ్మెల్యే తలసాని**

**సికింద్రాబాద్:**కేటీఆర్ జన్మదిన నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం కక్షపూరితంగా ఫ్లెక్సీలను తొలగించినంత మాత్రాన ప్రజల హృదయాల నుండి కేటీఆర్ ను దూరం చేయలేరని మాజీ మంత్రి సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ స్పష్టం చేశారు. బన్సీలాల్ పేట్ సెయింట్ ఫెలోమినా పాఠశాలలో గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో భాగంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. మాజీ రాజ్యసభ సభ్యుడు సంతోష్ కుమార్,మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ లు విద్యార్థులకు సైకిళ్ళను, పాఠశాల తరగతి సామాగ్రిని పంపిణీ చేశారు. మున్సిపల్ మంత్రిగా సేవలందించి హైదరాబాద్ నగరాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసిన ఘనత కేటీఆర్ కు దక్కుతుందని అన్నారు. గిఫ్ట్ ఏ స్మైల్ లో భాగంగా కేటీఆర్ గర్భిణీ స్త్రీలకు ఉచితంగా వైద్య కిట్లను పంపిణీ చేసినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఫ్లెక్సీలను తొలగించడం సరికాదని ఫ్లెక్సీలను తొలగించాలని తామనుకుంటే గత పది ఏళ్లలో కాంగ్రెస్ జెండా కనబడేది కాదని అన్నారు.

## ఉచిత బస్సు ప్రయాణం...

# మహిళలకు వరం

**ఎమ్మెల్యే సత్యనారాయణ రావు**



**జయశంకర్ భూపాలపల్లి:**మహిళలకు మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం వరమని భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. భూపాలపల్లి బస్టాండ్ లో డిపో మేనేజర్ ఇందూ అధ్యక్షతన నిర్వహించిన మహాలక్ష్మీ పథకం సంబురాల్లో ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఏర్పడిన ప్రజాపాలన ప్రభుత్వం అమలు చేసిన మొట్టమొదటి పథకం మహాలక్ష్మి పథకమని ఎమ్మెల్యే అన్నారు. ఆర్టీసీ బస్సులల్లో ఇప్పటి వరకు మహిళలకు 200 కోట్ల జీరో టికెట్లు జారీ చేశామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా మహిళల ఉచిత బస్సు ప్రయాణ విలువ రూ.6700 కోట్లుగా నమోదైందని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఉచిత బస్సు పథకం కోసం ఎప్పటికప్పుడు ఆర్టీసీకి నిధులు విడుదల చేస్తోందన్నారు. ఒక్క మన భూపాలపల్లి డిపోలోనే 1,44,72,000 మంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణం చేశారని, ఆర్టీసీకి మహాలక్ష్మీ ఆదాయం రూ.73,83,43,000 రూపాయలు వచ్చినట్లు తెలిపారు. మహిళలకు ప్రయాణ భద్రత, ఆర్థిక భారం తగ్గించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణ పథకం ఎంతో ప్రయోజనకరంగా మారిందని ఆయన పేర్కొన్నారు.ప్రభుత్వం తీసుకున్న ఈ ససోతోపేతమైన చొరవ వల్ల మహిళలు ఉచిత ప్రయాణం చేస్తూ చార్జీల డబ్బులు కుటుంబ అవసరాలకు ఉపయోగిస్తున్నారని, దీని వల్ల ఆర్థిక భారం తగ్గిందన్నారు. ఉచిత పప్రయాణం వల్ల అవసరమైన ప్రదేశాలకు ఒక్క.రూపాయి ఖర్చు లేకుండా ప్రయాణిస్తున్నారన్నారు. ఇది రాష్ట్ర ప్రభుత్వం మహిళా సాధికారత దిశగా తీసుకున్న కీలకమైన అడుగు అని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా మహిళలకు శుభాకాంక్షలు తెలుపుతూ మహాలక్ష్మి బస్సుతో మీ ప్రయాణం ఆనందదాయకంగా ఉండాలని ఆకాంక్షించారు.అనంతరం భూపాలపల్లి నుండి దూదేకులపల్లి గ్రామానికి వయా కమలాపూర్, రాంపూర్, గొల్లబుద్దారం మీదుగా బస్సు సర్వీసును ఆర్టీసీ డీఎంతో కలిసి ప్రారంభించారు. అనంతరం బస్సులో బాంబులగడ్డ వరకు ఆర్టీసీ డీఎం ఇందూ, జిల్లా ఆర్టీఐ మెంబర్ సుంకరి రామచంద్రయ్య, భూపాలపల్లి డీఎస్పీ సంపత్ రావు, సీఐ నరేష్ తో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రయాణం చేశారు.కార్యక్రమంలో ఆర్టీసీ అధికారులు, ప్రజాప్రతినిధులు, మహిళా ప్రయాణికులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వొడితల రాజేశ్వర్ రావు 14వ వర్ధంతి వేడుకలు

**తాత ఆశయాలను కొనసాగిస్తా**

**ప్రజలకు మరింత సేవ చేసేందుకు కృషి చేస్తా**





**హుజురాబాద్/జులై 24:**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వొడితల రాజేశ్వరరావు 14 వర్ధంతిని గురువారం పట్టణంలోని సైదాపూర్ క్రాస్ రోడ్ లో ఘనంగా నిర్వహించారు.ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.అనంతరం ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు.ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ రాజ్యసభ సభ్యునిగా,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకునిగా అనేక సేవలు అందించిన మహోన్నత వ్యక్తి అని,వారి బాటలో నడుస్తూ ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.పేద కుటుంబంలో జన్మించిన వారు విద్యకు దూరం కావొద్దని ఆలోచించిన వ్యక్తి రాజేశ్వర్ రావు అని,ఆనాటి ప్రధానమంత్రి పి.వీ.నరసింహారావుకు చేదోడు వాదోడుగా ఉండి ఆపద సమయంలో దేశ రాజకీయాల్లో తన వంతు సహాయం చేసి రాజకీయ చతురత ప్రదర్శించారని ఆయన సేవలు గుర్తు చేసుకున్నారు.తాత వారసుడిగా ఆయన ఆశయాలను కొనసాగిస్తూ విద్య,వైద్య విషయంలో ముందుండి పేద ప్రజలకు మరింత సేవ చేస్తానని తెలిపారు.అనంతరం పార్టీ కార్యాలయంలో వారి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో రాజేశ్వర రావు అభిమానులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఖమ్మం ఇల్లేందు రోడ్డులో

# స్తంభించిన రాకపోకలు

**తీవ్ర ఇక్కట్లలో ప్రయాణికులు**



**ఖమ్మం:**రోడ్డు విస్తరణలో భాగంగా రఘునాథపాలెం మండలం మంచుగొండ గ్రామం వద్ద కల్వర్టును తొలగించి అప్రోచ్ రోడ్డు నిర్మించి అధికారులు ట్రాఫిక్ ను డైవర్ట్ చేసారు. గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు అప్రోచ్ రోడ్డు కొట్టుకుపోవడంతో వాహనాలు బురదలో కూరుకుపోయి గంటల తరబడి ట్రాఫిక్ కు అంతరాయం కలిగింది. నిత్యం వాహనాల రాకపోకలతో రద్దీగా ఉండే ఖమ్మం ఇల్లేందు రహదారిపై ఆర్ బి అధికారుల నిర్లక్ష్యంపై ప్రజలు మండిపడుతున్నారు. ప్రయాణికులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ఆర్ బి అధికారులు తక్షణమే స్పందించి వెంటనే అప్రోచ్ రోడ్డు నిర్మించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# నాగం.. రాజకీయ సన్యాసం



**మహబూబ్ నగర్ జూలై 24:**నాగర్ కర్నూల్ జిల్లాలో సీనియర్ మోస్ట్ నాయకుడు నాగం జనార్ధనరెడ్డి. ఉమ్మడి రాష్ట్రంలో టీడీపీలో ఉన్నప్పుడు సీఎం పోస్టు మినహా అన్ని పదవులు అనుభవించిన దిగ్గజం. అలాంటాయన రాజకీయ ప్రస్థానానికి ఫుల్ స్టాప్ పెట్టడానికి డిసైడ్ అయ్యారంట. ఒకప్పుడు తిరుగులేని నాయకుడిగా వెలుగొందిన ఆయన.. తర్వాత పరిణామాలతో తీసుకున్న ఒక్క నిర్ణయంతో అధ:పాతళానికి వెళిపోయారు. నాటి నుండి ఎన్ని ప్రయత్నాలు చేసినా నాగంకు రాజకీయంగా ఏదీ కలిసి రాలేదు. ఇప్పుడు వైరాగ్యంతో రాజకీయాలకు రిటర్మెంట్ ప్రకటించాలని చూస్తున్నారంట.. తన స్థానంలో వారసుడ్ని తీసుకొచ్చేందుకు పొలిటికల్ కోచింగ్ మొదలుపెట్టారంట.. ఇంతకీ నాగం వారసుడు ఎవరు? నాగర్‌కర్నూల్ పేరు చెప్తే గుర్తుకొచ్చే నాగం జనార్ధన్‌రెడ్డి. నాగర్ కర్నూల్ నియోజకవర్గం అంటే నాగం అంటే.. నాగర్ కర్నూల్ అంటే నాగం అన్న రీతిలో, తెలుగుదేశం పార్టీ హయాంలో ఒక వెలుగు వెలిగారు నాగం జనార్ధనరెడ్డి. అటు పార్టీలో, ఇటు ప్రభుత్వంలో నెంబరు టూగా ఉమ్మడి రాష్ట్రంలో గట్టిగానే చక్రం తిప్పారు ఆ సీనియర్ నాయకుడు. సుదీర్ఘకాలం పాటు నాగర్ కర్నూల్ ఎమ్మెల్యేగా పనిచేసి చరిత్ర ఆయన సొంతం. ఒకటి కాదు రెండు కాదు ఏకంగా ఏడు సార్లు నాగం నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యేగా విజయం సాధించారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలుగుదేశం అధికారంలో ఉన్నప్పుడుమంత్రిగా పనిచేసిన నాగం జనార్ధన్ రెడ్డి నియోజకవర్గంలో పూర్తి స్థాయిలో పట్టు సాదించారు. చంద్రబాబుతో విభేదించి టీడీపీకి రాజీనామా. తెలంగాణ ఉద్యమ సమయంలో ఉస్మానియా క్యాంపస్లో తనపై దాడి తర్వాత తెలంగాణా కోసం టిడిపి అధినేతతో విభేదించి పార్టీకి, ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి తన రాజీనామా ఆమోదింప చేసుకోవడం కోసం అసెంబ్లీలో అప్పట్లో ఆయన చేసిన హడావుడి అంతా ఇంతా కాదు. ఆ క్రమంలో తెలంగాణా నగారా స్థాపించి తెలంగాణా కోసం బలిదానాలు వద్దు కొట్లాడి తెచ్చుకుందామంటూ భరోసా యాత్ర నిర్వహించారు. తిరిగి నాగర్ కర్నూల్ ఉప ఎన్నికల్లో స్వతంత్రుడిగా పోటీ చేసి గెలుపొందారు. తర్వాత తెలంగాణా రాష్ట్ర ఏర్పాటు కోసం బీజేపీలో చేరారు. బీజేపీ ఆయనకు సముచిత ప్రాధాన్యత కల్పించింది. నాగంతో పాటు కుమారుడికి టికెట్ ఇచ్చిన బీజేపీ. నాగం జనార్ధనరెడ్డికి 2014 ఎన్నికల్లో మహబూబ్‌నగర్ ఎంపీ టికెట్ కేటాయించిన బీజేపీ ఆయన కుమారుడు నాగం శశిధర్‌రెడ్డికి నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే టికెట్ కేటాయించింది. అయితే ఆ ఎన్నికల్లో తండ్రి కొడుకులు ఇద్దరు పరాజయం పాలవ్వడంతో రాజకీయంగా ఆయన పతనం ప్రారంభమైందన్న అభిప్రాయం ఉంది. అయితే తర్వాత బీజేపీలో ఇమడలేక 2018 ఎన్నికల నాటికి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. రాహుల్ గాంధీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన నాగం జనార్ధన్‌రెడ్డి 2022 డిసెంబరు 10న తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యుడిగా నియమితురాలయ్యారు. నాగం జనార్ధన్ రెడ్డి 2023 ఎన్నికల్లో నాగర్‌కర్నూల్ టికెట్ ఆశించగా, కాంగ్రెస్ పార్టీ హైకమాండ్ నిరాకరించడంతో ఆయన కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి అక్టోబరు 31న తెలంగాణ భవన్‌లో కేసీఆర్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. తన స్థానంలో కుమారుడ్ని తీసుకురావడానికి నాగం సన్నాహాలు. వరుసగా తగులుతున్న ఎదురుదెబ్బలతో నాగం జనార్ధనరెడ్డి రాజకీయాలకు గుడ్ బై చెప్పి తన కుమారుడిని తన ప్లేస్‌లోకి తీసుకొచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నారంట.. నాగం వారసుడు శశిధర్‌రెడ్డి ఇప్పటికే ఎమ్మెల్యేగా ఒకసారి పోటీ చేసి పరాజయం పాలయ్యారు. దాంతో డైరెక్ట్ ఎమ్మెల్యేగా కాకుండా లోకల్ లెవెల్ లో కుమారుడు పట్టు సాధిస్తే ఎమ్మెల్యేగా గెలవడం సునాయాసంగా అయితుందని నాగం భావిస్తున్నారంట. ఈసారి జరిగే మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ తరపున కౌన్సిలర్ అభ్యర్థిగా నాగం శశిధర్ రెడ్డిని రంగాల్లోకి దింపేందుకు గ్రౌండ్ లెవెల్ లో సెట్ చేస్తున్నారట నాగం.. కౌన్సిలర్ గా గెలుపొందితే మున్సిపల్ చైర్మన్‌గా తన కుమారుని కూర్చోబెట్టడం ఈజీ అవుతుందని లెక్కలు వేసుకుంటున్నారంట.. నాగర్ కర్నూల్ మున్సిపల్ పీఠం చేజిక్కించుకోవడానికే ఈసారి గులాబీ పార్టీ తరపున మున్సిపల్ ఎలక్షన్స్ భారం అంతా నాగం జనార్ధన్ రెడ్డే చూసుకుంటున్నారంట. మర్రి జనార్ధన్‌రెడ్డితో అండర్ స్టాండింగ్‌కు వచ్చిన నాగం. గత అసెంబ్లీ ఎన్నికల్లో నాగర్ కర్నూల్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి పోటీ చేశారు.. ఆయన స్వల్ప తేడాతో ఓటమిపాలయ్యారు.. అనంతరం నియోజకవర్గంలో పర్యటనలు, పార్టీ కార్యక్రమాలకు ఆయన దూరంగా ఉంటున్నారు.. వచ్చే ఎమ్మెల్యే ఎన్నికల వరకు తన వ్యాపారాలపై దృష్టి పెట్టాలని ఫిక్స్ అయ్యారంట.. ఆ క్రమంలో రానున్న మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ తరుపున అభ్యర్థులను దింపేందుకు నాగం ,మర్రి ఇద్దరు ఒక అండర్‌స్టాండింగ్‌కు వచ్చారంటున్నారు. నాగర్ కర్నూల్ లో ఉన్న 24 వార్డులో సగం టికెట్ల మర్రి జనార్ధన్ రెడ్డి అనుచరులకు , సగం నాగం జనార్ధన్ రెడ్డి అనుచరులకు ఇచ్చేలా అగ్రిమెంట్ కుదుర్చుకున్నారం

# మేడారంలో ఏం జరుగుతోంది...



**వరంగల్, జూలై 24:**సరిగ్గా ఏడాది క్రితం తెలంగాణ రాష్ట్రంలోని మేడారంలో ప్రకృతి ఒక్కసారిగా పడక విప్పింది. మేడారంలోని దట్టమైన అటవీ ప్రాంతంలో హోరుమని గాలులు వచ్చాయి. చూస్తుండగానే వందలాది వృక్షాలు నేలకు కూలిపోయాయి. వర్షాలు విపరీతంగా కురిసాయి. తద్వారా మేడారం పరిసర ప్రాంతాలన్నీ ధ్వంసం అయ్యాయి. ఈ వర్షాన్ని, హోరుగాలిని మర్చిపోకముందే భూకంపం వచ్చింది. భూకంపం తాకిడికి మేడారం సమ్మక్క, సారక్క గద్దెలు ఊగిపోయాయి. ప్రాణ నష్టం చోటు చేసుకోకపోయినాప్పటికీ.. ఆస్తి నష్టం సంభవించకపోయినప్పటికీ భూకంపం మాత్రం ప్రజలను భయకంపితులను చేసింది.మేడారం సంఘటన యాదృచ్ఛికంగా జరిగిందా.. ఇంకా ఏదైనా దాని వెనక ఉందా.. అనే ప్రశ్నలకు ఇప్పటికీ సమాధానం లభించలేదు. మేడారం ఘటన అలా ఉండగానే ఈ సంవత్సరం వర్షాకాలంలో ఇప్పటివరకు దేశంలో అలాంటి ఘటనలు కొన్ని ప్రాంతాలలో చోటుచేసుకున్నాయి. గడచిన నాలుగు నెలల్లో మనదేశంలో పలు ప్రాంతాలలో ప్రకృతి ఒకసారిగా తన ఉగ్రరూపాన్ని చూపించింది.. బీభత్సమైన గాలులు.. అదే స్థాయి వర్షాలతో ఆ ప్రాంతాలను అతాలకు తలం చేసింది. దాదాపు ఏప్రిల్ ఒకటి నుంచి జూలై 16 వరకు దేశంలో పలు ప్రాంతాలలో చోటుచేసుకున్న భారీ వర్షాల వల్ల ఏకంగా 1297 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ విషయాన్ని పార్లమెంట్లో కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది.ప్రకృతి విపత్తుల వల్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అత్యధికంగా 258 మంది చనిపోయారు. హిమాచల్ ప్రదేశ్ లో 171 మంది ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి.. మధ్యప్రదేశ్లో 148 మంది, బీహార్ రాష్ట్రంలో 101 మరణాలు చోటుచేసుకున్నాయి.. ఇక పశువులయితే దాదాపు 51 699 చనిపోయాయి.. 92,663 గృహాలు దెబ్బతిన్నాయి. దాదాపు 154, 394 హెక్టార్లలో పంట నష్టం వాటిల్లింది. ప్రకృతి విపత్తులు చోటుచేసుకున్న ప్రాంతాలలో అటవీ విధ్వంసం ఇష్టారాజ్యంగా సాగిపోతోంది. రోడ్లు, ప్రాజెక్టులు, ఇలా రకరకాల వాటి పేరుతో ఆ ప్రాంతాలలో ఉన్న అడవులను ధ్వంసం చేస్తున్నారు.. దీంతో జీవవైవిధ్యం క్రమంగా అదుపుతప్పుతోంది. దీంతో ఆ ప్రాంతాలలో ప్రకృతి విపత్తులు వరుసగా చోటుచేసుకుంటున్నాయి. ఈ ప్రాంతాలలో వర్షాలు, భీకరమైన గాలులు మాత్రమే కాదు భూకంపాలు కూడా వచ్చే అవకాశం ఉందని పర్యావరణ నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు..” ఈ ప్రాంతాలలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారు. గతంలో ఇక్కడ పచ్చటి అడువులు ఉండేవి. ఇప్పుడు అవి మాయమయ్యాయి. జంతువులు కూడా కాలగర్భంలో కలిసిపోయాయి. దీంతో బయోడైవర్సటీ మొత్తం సర్వనాశనమైంది. అందువల్లే ఈ ప్రాంతాలు ప్రకృతి నుంచి తీవ్రమైన ఒత్తిడి ఎదుర్కొంటున్నాయి.. ఈ స్థాయిలో నష్టం జరుగుతోంది అంటే.. భవిష్యత్తు ఎలా ఉంటుందో ఊహించుకోవచ్చు అని” పర్యావరణాన్ని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# కల్లలవుతున్న డాలర్ డ్రీమ్స్



**హైదరాబాద్, జూలై 24:**డాలర్ డ్రీమ్ ఎంతో మంది భారతీయులను అమెరికా బాట పట్టించింది. లక్షల మంది ప్రస్తుతం అమెరికాలో ఉన్నత చదువులు చదివి అక్కడే ఉద్యోగాలు చేస్తున్నారు. ఆరు నెలల క్రితం వరకు వీరి జీవితం సాఫీగా సాగిపోతూ వచ్చింది. కానీ, డొనాల్డ్ ట్రంప్ ఎప్పుడైతే అమెరికా అధ్యక్షుడిగా రెండోసారి పగ్గాలు చేపట్టారో.. మరుక్షణం నుంచి అమెరికాలో ఉంటున్న భారతీయులతోపాటు విదేశీయులకు ఇబ్బందులు మొదలయ్యాయి. అక్రమంగా ఉంటున్నారని వేల మందిని గుర్తించి స్వదేశాలకు పంపించింది. వీసాలపై ఆంక్షలు పెట్టింది. సోషల్ మీడియాపై ఆంక్షలు విధించింది. పాలస్తీనాకు మద్దతు తెలిపేవారి వీసాలు రద్దు చేసింది. మొత్తంగా ట్రంప్ రాక.. అమెరికాలోని విదేశీయుల డారల్ కలను చెరిపేస్తోంది. తాజాగా హెచ్%-%1బీ వీసాల ఎక్స్‌టెన్షన్ కోసం కూడా పడరాని పాట్లు పడుతున్నారు.యూఎస్‌సీఐఎస్ నిబంధనల ప్రకారం.. 240 రోజుల తర్వాత హెచ్%-%1బీ వీసా అనుమతి ఆగిపోతుంది. ఇది కార్మికులను ఆర్థిక, మానసిక ఒత్తిడిలోకి నెట్టింది.హెచ్%-%1బీ వీసా గరిష్టంగా ఆరేళ్లు చెల్లుబాటవుతు8ంది. అయితే పీఈఆర్ఎం అప్లికేషన్ ఏడాదిగా పెండింగ్‌లో ఉంటే ఆ ఉద్యోగులు ఎక్స్‌టెన్షన్‌కు అర్హులవుతారు. కానీ ఎక్స్‌టెన్షన్ దరఖాస్తు సమర్పించిన తర్వాత 240 రోజుల తర్వాత యూఎస్‌సీఐఎస్ నిబంధనల ప్రకారం.. పని చేయడం ఆపేయాలి. అయితే దేశంలో ఉండొచ్చు. ఈ నిబంధన కార్మికులకు ఇబ్బందిగా మారుతోంది. ఆర్థిక ఇబ్బందులు మొదలవుతున్నాయి. రెన్యూవల్‌లో జాప్యం, స్పష్టత లేకపోవడం ఖాళీగా ఉండేని పరిస్థితి తీసుకొస్తుంది. ఆదాయం లేక నష్టపోవడమే కాకుండా మానసిక ఒత్తిడితో పోరాడుతున్నారు. అమెరికాలో స్థిరపడి, పన్నులు చెల్లిస్తూ, చట్టాలను పాటిస్తూ జీవనం సాగిస్తున్నప్పటికీ ఖాళీగా ఉండడం కెరీర్‌ను స్తంభింపజేస్తుంది.వీసా రెన్యువల్‌కు అనుమతి పొంది 365 రోజులు దాటిన తర్వాత ఐ%-%140 దరఖాస్తు కార్మికులు ప్రీమియం ప్రాసెసింగ్ ద్వారా వేగంగా ఎక్స్‌టెన్షన్ పొందే అవకాశం ఉంటుంది. కానీ, ఈ సమయంలోనూ పనిలేకుండా ఉండాల్సిందే. ఇది ఆర్థికంగా ప్రీమియం ప్రాసెసింగ్ అందుబాటులోకి వచ్చే వరకు ఎటువంటి ఉపశమనం లేదు. ప్రయాణం చేయవద్దు, పని చేయవద్దు, ఎటువంటి రిస్క్ తీసుకోవద్దు. గ్రేస్ పీరియడ్ లేకపోవడం కార్మికులను మరింత ఇబ్బందుల్లోకి నెట్టివేస్తోంది.

## కేటీఆర్‌కు సీఎం రేవంత్ జన్మదిన శుభాకాంక్షలు



**హైదరాబాద్:** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు జన్మదినం సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. నిత్యం ప్రజాసేవలో నిమగ్నమవుతూ రాష్ట్రాభివృద్ధికి పాటుపడటంలో భగవంతుడు వారికి సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు.

# సిటీలో ట్రాఫిక్..కష్టాలు

**కిలోమీటరకు అరగంట సమయం**

**హైదరాబాద్, జూలై 24:** తెలంగాణలో గత నాలుగు, ఐదు రోజుల నుంచి భారీ వర్షాలు పడుతున్నాయి. ముఖ్యంగా హైదరాబాద్ లో వర్షాలు దంచికొడుతున్నాయి. భారీ వర్షాల కారణంగా పలు ప్రాంతాల్లో నగర వాసులు ఇబ్బందులు పడుతున్నారు. రోడ్లపైకి భారీగా వరద నీరు ప్రవహిస్తుండడంతో బయట అడుగుపెట్టేందుకు జనాలు అవస్థలు పడుతున్నారు. సాయంత్రం కాగానే వర్షం దంచికొడుతుండడంతో ఉద్యోగులు ఇంటికి వెళ్లేందుకు పెద్ద సాహసమే చేయాల్సి వస్తుంది. ఓవైపు వర్షం.. మరోవైపు ట్రాపిక్ తో భాగ్యనగర వాసులు నానా ఇబ్బందులు పడుతున్నారు. రెండు రోజుల క్రితం కురిసిన వర్షానికి ఉప్పల్, బేగంపేట, సికింద్రాబాద్, మెట్టుగూడ, పంజాగుట్ట, ముషీరాబాద్, తదితర ప్రాంతాల్లో రోడ్లపైకి భారీ వరద నీరు చేరుకుంది. ఈ రోజు కూడా బేగంపేట, ప్యారడైజ్, సికింద్రాబాద్ ప్రాంతాల్లో వర్షం పడుతోంది. సికింద్రాబాద్ ప్యాట్నీ నుంచి పంజాగుట్ట వరకు వెళ్లే ఫై ఓవర్ల మీద భారీ ట్రాఫిక్ ఏర్పడింది.. ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షం కారణంగా.. ట్రాఫిక్ ముందుకు కదలడం లేదు. ట్రాఫిక్ లో అంబులెన్సులు కూడా చిక్కుకుపోయాయి. దీంతో.. ట్రాఫిక్ ను క్లియర్ చేసేందుకు పోలీసులు కూడా ఇబ్బందులు పడుతున్నారు. ఇలా నగరంలో చాలా చోట్ల ట్రాఫిక్ సమస్య తలెత్తుంది. సికింద్రాబాద్ నుంచి జూబ్లీ హిల్స్ చెక్ పోస్ట్ వరకు భారీ ట్రాఫిక్ ఏర్పడింది. వర్ష కారణంగా రోడ్లపైకి వచ్చిన వరద నీరుతో ఈ సమస్య ఏర్పడుతోంది. కిలో మీటర్ ప్రయాణం చేసేందుకు అరగంట సమయం పడుతుందంటే.. ట్రాఫిక్ సమస్య ఏ రేంజ్ లో ఉందో అర్థం చేసుకోవచ్చు. ఐదు కిలోమీటర్లు ప్రయాణం చేయాలంటే గంట నుంచి గంటన్నరకు పైగా సమయం పడుతోందని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఓ వైపు భారీ వర్షం, మరో వైపు ట్రాఫిక్ జామ్ తో భాగ్యనగర ఇబ్బందులు పడుతున్నామని చెబుతున్నారు. పోలీస్ అధికారులు ట్రాఫిక్ జామ్ ను క్లియర్ చేసి సమస్యను పరిష్కరించాలని వాహనదారులు వేడుకుంటున్నారు.

# సినిమా





## పీఆర్ లేకుంటే కష్టం..

## హీరోయిన్ తెలుసుకున్న సత్యం



ఈ రోజుల్లో సినీ రంగాన్ని నడిపించేదే సోషల్ మీడియా, పీఆర్ అనే అభిప్రాయం ఉంది. అది లేకుండా ఇక్కడ మనుగడ సాగించడం చాలా కష్టం అంటారు. ఐతే ఒకప్పుడు మాత్రం తనకు ఇవేవీ అవసరం లేదని భావించేదాన్నని.. కానీ చాలా లేటుగా ఇవి ఎంత అవసరమో తెలుసుకున్నానని అంటోంది కోలీవుడ్ స్టార్ హీరోయిన్ రెజీనా కసాండ్రా. తాను ఒక దశలో సినిమాలే మానేద్దామని అనుకున్నానని.. కానీ తర్వాత తన ఆలోచన మారిందని ఆమె వెల్లడించింది. తెలుగు సినిమాల్లో నటించడం తనకు సవాలుగా మారిందని.. ఆ ఇబ్బందిని కూడా కష్టపడి అధిగమించానని ఆమె చెప్పింది.ఒక ఇంటర్వ్యూలో రెజీనా చెప్పిన మరిన్ని విశేషాలు తన మాటల్లోనే.. "నాకు ఫిలిం బ్యాగ్రౌండ్ లేదు. ఇండస్ట్రీలో కష్టపడి ఎదిగాను. సినిమాల్లోకి వచ్చిన మొదట్లో సెట్‌కు వెళ్లడం, నటించడం, వచ్చేయడం.. ఇంతే అనుకునేదాన్ని. పీఆర్, సోషల్ మీడియా.. ఇవేవీ అవసరం లేదు అనుకునేదాన్ని. చాన్నాళ్లు వీటికి దూరంగా ఉండేదాన్ని. నా నటనను చూసి అవకాశం ఇవ్వాలి తప్ప పబ్లిసిటీ చూసి కాదు అనుకునేదాన్ని. కానీ కాలం గడిచేకొద్దీ వీటి అవసరం తెలిసి వచ్చింది. ఇప్పుడు సోషల్ మీడియా ద్వారానే నా వర్క్‌ను జనాల్లోకి తీసుకెళ్తున్నాను. కెరీర్లో ఒక దశలో నాకు విసుగొచ్చింది. 2015-16 టైంలో ఇక సినిమాలు చేయాలనిపించలేదు. నటన మానేయాలనుకున్నా. చేతిలో ఉన్న సినిమలు పూర్తి చేసి ఒక కెరీర్‌కు ముగింపు పలకాలనుకున్నా. కానీ 2018 నుంచి మళ్లీ నాకు అవకాశాలు వరుస కట్టాయి.

## వీఎఫెక్స్ కంపెనీలో హెచ్ఆర్‌గా



జబర్దస్త్ యాంకర్‌తో ప్రయాణం మొదలుపెట్టి.. టాలీవుడ్లో బిజీ ఆర్టిస్టుల్లో ఒకరిగా ఎదిగింది అనసూయ భరద్వాజ్. 'రంగస్థలం' సినిమాతో నటిగా ఆమె కెరీర్ గొప్ప మలుపే తిరిగింది. ఇప్పటిదాకా 50 సినిమాలకు పైగానే నటించిందామె. ఐతే జబర్దస్త్‌తో అవకాశం అందుకోవడానికి ముందు తనేంటి అన్నది జనాలకు పెద్దగా ఐడియా లేదు. అంతకుముందే ఆమెకు సినిమాలతో సంబంధం ఉందట. సుకుమార్, త్రివిక్రమ్ లాంటి పెద్ద దర్శకుల కళ్లలో ఆమె పడిందట. కానీ అది నటిగా మాత్రం కాదట. ఒక వీఎఫెక్స్ కంపెనీలో హెచ్ఆర్‌గా పని చేస్తూ తాను ఈ అగ్ర దర్శకుల దృష్టిలో పడ్డట్లు ఆమె ఒక ఇంటర్వ్యూలో వెల్లడించింది.పెళ్లి కాక ముందు తాను ఒక హైదరాబాద్ బెస్ట్ టాప్ వీఎఫెక్స్ కంపెనీలో హెచ్ఆర్ మేనేజర్‌గా పని చేసినట్లు అనసూయ తెలిపింది. ఆ సంస్థ హాలీవుడ్‌లో ప్రెస్టీజియస్ ప్రాజెక్టులకు కంటెంట్ అందించినట్లు ఆమె చెప్పింది. 'కంత్రి' సినిమాలో చిన్న ఎన్టీఆర్ బొమ్మ కనిపించే వీఎఫెక్స్ కంటెంట్ చేసింది తమ కంపెనీనే అని.. ఆ టైంలో ఆ చిత్ర దర్వకుడు మెహర్ రమేష్ తమ కంపెనీకి వచ్చేవాడని.. ఆయనే కాక సుకుమార్, త్రివిక్రమ్ లాంటి పెద్ద దర్శకులు కూడా తమ ఆఫీసుకు వస్తూ పోతూ ఉండేవారని.. తాను హెచ్ఆర్‌గా వాళ్ల దృష్టిలో పడ్డానని అనసూయ వెల్లడించింది. తమ సంస్థ లైఫ్ ఆఫ్ పై సహా అనేక ప్రఖ్యాత హాలీవుడ్ చిత్రాలకు కంటెంట్ ఇచ్చిందని.. ఒక ఇండియన్ కంపెనీ ఇంత పెద్ద హాలీవుడ్ సినిమాలకు పని చేయడం చిన్న విషయం కాదని.. అందుకు తామెంతో గర్వించేవాళ్లమని అనసూయ తెలిపింది.


## నాకు కథలు చెప్పలేదు..

## డబ్బులివ్వలేదు



రాజకీయల్లోకి వెళ్లడం వల్ల సినిమాల పరంగా తాను చాలా నష్టపోయానని గతంలో పలు సందర్భాల్లో చెప్పాడు పవన్. ఐతే తిరిగి సినిమాల్లోకి రావాలని అనుకున్నపుడు తనకు ఇండస్ట్రీ నుంచి సరైన సహకారం లభించలేదంటూ తాజాగా ఆయన ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. తనకు కథలు చెప్పడం మానేశారని.. అలాగే తన సినిమాలకు డబ్బులు పెట్టడానికి ఫైనాన్షియర్లూ ముందుకు రాలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయాల్లోకి వెళ్లడం వల్ల సినిమాల పరంగా తాను చెల్లించుకున్న మూల్యం ఇదని పవన్ వ్యాఖ్యానించాడు. "నేను పెద్ద స్టార్ అనను. కానీ బాగా పాపులారిటీ ఉన్న నటుడినే. కానీ రాజకీయాల్లోకి వచ్చాక సినిమా వాళ్లు నన్ను నమ్మడం మానేశారు. నేను సినిమాల్లోకి మళ్లీ రావాలనుకున్నా సరే.. నాకు కథ చెప్పడానికి ఎవ్వరూ ముందుకు రాలేదు. ఇతను రాజకీయాల్లో ఉన్నాడు. మనం ఇతణ్ని నమ్మలేం అనుకున్నారు. నా దగ్గరికి రావడమే మానేశారు. ఇంకా చిత్రమైన విషయం ఏంటంటే.. నేను సపోర్ట్ చేసి నిలబెట్టిన ఫైనాన్షియర్లే నా సినిమాలకు ఫైనాన్స్ చేయడానికి వెనుకాడారు. రాజకీయాల్లోకి వెళ్లడం వల్ల నేను చెల్లించిన మూల్యం అది" అని పవన్ పేర్కొన్నాడు. ఇక 'హరిహర వీరమల్లు' సినిమా విషయంలో పడ్డ ఇబ్బందుల గురించి పవన్ మాట్లాడుతూ.. "ఇది ధర్మాన్ని కాపాడే నేపథ్యంలో సాగే సినిమా. కానీ దీన్ని పూర్తి చేయడం, రిలీజ్ చేయడంలో ఎన్నో ఇబ్బందులు ఎదురయ్యాయి. నేను ఎంత పాపులర్ నటుడిని అయినా.. వేరే హీరోలతో పోటీ పడే స్థాయిలో లేను. వాళ్లంతా ప్రొఫెషనల్స్. కానీ నేను సినిమాలు వదిలేసి రాజకీయాలకే ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వడం మొదలుపెట్టాను. దేశం కోసం, రాజకీయాల కోసం, సమాజం కోసం, ధర్మం కోసం పోరాటం మొదలుపెట్టాను. దీని వల్ల నా ప్రొఫెషనల్ కెరీర్ దెబ్బ తింది. ఈ సినిమా డబ్బుల కోసం చేసింది కాదు. నిర్మాత కష్టాల్లో ఉండడం చూసి నాకు డబ్బులు ఇవ్వకపోయినా పర్వాలేదనుకున్నాను. నాకు డబ్బులు ముఖ్యం కాదు. నా వంతుగా అన్ని రకాలుగా సహకారం అందించి ఈ సినిమాను ఎక్కువ మంది దగ్గరికి తీసుకువెళ్లాలని ప్రయత్నించాను" అని పవన్ తెలిపాడు.

## జైలర్ బాటలోనే కూలీ యాక్షన్



ఇంకో ఇరవై రోజుల్లో విడుదల కాబోతున్న కూలీ మీద అంతకంతా అంచనాలు ఎగబాకడమే కానీ తగ్గే సూచనలు కించిత్ కూడా కనిపించడం లేదు. టీజర్ లేకుండా కేవలం గ్లిమ్ప్స్ తోనే ఈ స్థాయి హైప్ సృష్టించడం ఒక్క దర్శకుడు లోకేష్ కనగరాజ్ కు మాత్రమే చెల్లింది. ఇక్కడ అనిరుధ్ రవిచందర్ పాత్రను తక్కువంచనా వేయడానికి లేదు. పాటలతో బజ్ తేవడంలో తన డ్యూటీకి వంద శాతం న్యాయం చేశాడు. ఇప్పటిదాకా మెయిన్ క్యాస్టింగ్ లుక్స్ ని వీడియో రూపంలో రిలీజ్ చేయని కూలి బృందం ట్రైలర్ తో చాలా ప్రశ్నలకు సమాధానం చెప్పాలి. తాజాగా చెన్నై టాక్ ఒకటి ఆసక్తికరంగా మారింది.కూలిలో కొంచెం జైలర్ తరహా ఫార్ములానే వాడబోతున్నట్టు సమాచారం. లైన్ పరంగా లోకేష్ మరీ కొత్తగా స్టోరీ ఏం రాసుకోలేదని వినికిడి. ఒకప్పుడు హార్బర్ ని తన చెప్పు చేతల్లో ఉంచుకుని బంగారం స్మగ్లింగ్ చేసిన ఒక డాన్ రిటైరయ్యాక తిరిగి అతని గతం వెంటాడుతుంది. ఒక ప్రమాదం నుంచి తప్పించుకోవడానికి తన గ్యాంగ్ పరిచయాలు బయటికి తీయాల్సి వస్తుంది. ఈ క్రమంలో జరిగే పరిణామాలు తీవ్రంగా ఉంటాయి. దేవా (రజని), సైమన్ (నాగార్జున) మధ్య జరిగిన యుద్ధంలో ఎవరెవరు వచ్చారు, ఎవరు బలయ్యారు, ఎవరు మిగిలారు లాంటి ప్రశ్నల చుట్టూ లోకేష్ టెర్రిఫిక్ స్క్రీన్ ప్లే రాసుకున్నాడట.

## యధార్థ ఘటనలతో లవ్‌స్టోరీ



యదార్థ సంఘటనలతో రూపొందిన ఓ వైవిధ్యమైన గ్రామీణ ప్రేమకథగా 'ఉసురే' ఆగస్టు 1న థియేటర్స్‌లో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. టీజయ్ అరుణాసలం, జననీ కునశీలన్ హీరో, హీరోయిన్స్‌గా రూపొందుతోన్న ఈ చిత్రానికి నవీన్ డి.గోపాల్ దర్శకుడు. శ్రీకృష్ణ ప్రొడక్షన్స్ సమర్పణలో బకియా లక్ష్మీ టాకీస్ పతాకంపై మౌళి ఎం రాధాకృష్ణ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. నిర్మాణానంతర పనులు తుదిదశకు చేరుకున్న ఈ చిత్రాన్ని ఆగస్టు 1న విడుదల చేస్తున్నారు మేకర్స్. సీనియర్ హీరోయిన్ రాశి ఈ చిత్రంలో ముఖ్యపాత్రలో నటిస్తున్నారు. కాగా ఈ చిత్రం పాటల విడుదల కార్యక్రమం హైదరాబాద్‌లో జరిగింది. ఈ సందర్భంగా దర్శకుడు నవీన్ డి.గోపాల్ మాట్లాడుతూ "ఈ సినిమాను చిత్తూరులోని ఓ గ్రామంలో చిత్రీకరించాం. ఓ అచ్చ తెలుగు సినిమా చూసిన ఫీలింగ్ ఉంటుంది. ఎంతో సహజంగా చిత్రీకరణ చేశాం"అని అన్నారు. నిర్మాత మౌళి ఎం. రాధాకృష్ణ మాట్లాడుతూ "ప్రతి ఒక్కరి హృదయానికి హత్తుకునే లవ్‌స్టో ఇది. ఈ చిత్రంలో హీరోయిన్ తల్లి పాత్రను రాశి చేశారు. పవర్‌ఫుల్ పాత్ర ఆమెది. ఈ సినిమా కోసం లోకేష్ కనగరాజ్, విజయ్‌సేతుపతి, శృతిహాసన్ అందరూ సపోర్ట్ చేశారు. కొత్త టీమ్‌తో రూపొందిన ఈ సినిమా అందరికి నచ్చుతుంది"అని తెలిపారు. సీనియర్ హీరోయిన్ రాశి మాట్లాడుతూ "ఈ చిత్రంలో నా పాత్ర ఎలా ఉంటుందో ట్రైలర్ చూశారు. ఈ చిత్రంలో నేను హీరోని కొట్టాను.. హీరోయిన్‌ని కొట్టాను.. ప్రేయసిరావే చిత్రంలో హీరో శ్రీకాంత్‌ని కొట్టాను.. ఆ సినిమా హిట్ అయ్యింది.

## యధార్థ ఘటనలతో లవ్‌స్టోరీ



యదార్థ సంఘటనలతో రూపొందిన ఓ వైవిధ్యమైన గ్రామీణ ప్రేమకథగా 'ఉసురే' ఆగస్టు 1న థియేటర్స్‌లో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. టీజయ్ అరుణాసలం, జననీ కునశీలన్ హీరో, హీరోయిన్స్‌గా రూపొందుతోన్న ఈ చిత్రానికి నవీన్ డి.గోపాల్ దర్శకుడు. శ్రీకృష్ణ ప్రొడక్షన్స్ సమర్పణలో బకియా లక్ష్మీ టాకీస్ పతాకంపై మౌళి ఎం రాధాకృష్ణ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. నిర్మాణానంతర పనులు తుదిదశకు చేరుకున్న ఈ చిత్రాన్ని ఆగస్టు 1న విడుదల చేస్తున్నారు మేకర్స్. సీనియర్ హీరోయిన్ రాశి ఈ చిత్రంలో ముఖ్యపాత్రలో నటిస్తున్నారు. కాగా ఈ చిత్రం పాటల విడుదల కార్యక్రమం హైదరాబాద్‌లో జరిగింది. ఈ సందర్భంగా దర్శకుడు నవీన్ డి.గోపాల్ మాట్లాడుతూ "ఈ సినిమాను చిత్తూరులోని ఓ గ్రామంలో చిత్రీకరించాం. ఓ అచ్చ తెలుగు సినిమా చూసిన ఫీలింగ్ ఉంటుంది. ఎంతో సహజంగా చిత్రీకరణ చేశాం"అని అన్నారు. నిర్మాత మౌళి ఎం. రాధాకృష్ణ మాట్లాడుతూ "ప్రతి ఒక్కరి హృదయానికి హత్తుకునే లవ్‌స్టో ఇది. ఈ చిత్రంలో హీరోయిన్ తల్లి పాత్రను రాశి చేశారు. పవర్‌ఫుల్ పాత్ర ఆమెది. ఈ సినిమా కోసం లోకేష్ కనగరాజ్, విజయ్‌సేతుపతి, శృతిహాసన్ అందరూ సపోర్ట్ చేశారు. కొత్త టీమ్‌తో రూపొందిన ఈ సినిమా అందరికి నచ్చుతుంది"అని తెలిపారు. సీనియర్ హీరోయిన్ రాశి మాట్లాడుతూ "ఈ చిత్రంలో నా పాత్ర ఎలా ఉంటుందో ట్రైలర్ చూశారు. ఈ చిత్రంలో నేను హీరోని కొట్టాను.. హీరోయిన్‌ని కొట్టాను.. ప్రేయసిరావే చిత్రంలో హీరో శ్రీకాంత్‌ని కొట్టాను.. ఆ సినిమా హిట్ అయ్యింది.



# క్రీడలు



## మాంచెస్టర్‌లో జైస్వాల్ చారిత్రాత్మక ఇన్నింగ్స్..




యశస్వి జైస్వాల్ మరోసారి తన అద్భుతమైన ఫామ్, టాలెంట్‌తో ఆకట్టుకున్నాడు. ఇంగ్లాండ్‌తో ఓల్డ్ ట్రాఫోర్డ్‌లో జరుగుతున్న నాలుగో టెస్టు మ్యాచ్‌లో అద్భుతమైన అర్ధ సెంచరీ సాధించి, భారత క్రికెట్ చరిత్రలో ఒక సరికొత్త రికార్డును నెలకొల్పాడు. గత 50 సంవత్సరాలలో ఓల్డ్ ట్రాఫోర్డ్‌లో అర్ధ సెంచరీ సాధించిన తొలి భారత ఓపెనర్ బ్యాట్స్‌మన్‌గా యశస్వి జైస్వాల్ నిలిచాడు. టాస్ ఓడిపోయిన తర్వాత మొదట బ్యాటింగ్ చేసిన భారత జట్టు.. యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్‌తో కలిసి మొదటి వికెట్‌కు 94 పరుగులు జోడించారు. రాహుల్ ఔటైన తర్వాత కూడా యశస్వి జైస్వాల్ ఆగలేదు. ఓల్డ్ ట్రాఫోర్డ్‌లో బలమైన ఇన్నింగ్స్ ఆడి చరిత్ర సృష్టించాడు. గత 50 ఏళ్లలో ఈ మైదానంలో ఏ భారత ఓపెనర్ చేయలేని ఘనతను జైస్వాల్ పూర్తి చేసి సరికొత్త చరిత్ర నెలకొల్పాడు. మాంచెస్టర్‌లోని ఓల్డ్ ట్రాఫోర్డ్ మైదానంలో జరిగిన తొలి ఇన్నింగ్స్‌లో యశస్వి 58 పరుగుల కీలకమైన ఇన్నింగ్స్ ఆడి అద్భుతమైన బ్యాటింగ్‌ను ప్రదర్శించాడు. ఈ సమయంలో అతను 107 బంతులు ఎదుర్కొన్నాడు. 10 ఫోర్లు, 1 సిక్స్ సహాయంతో తన ఇన్నింగ్స్‌ను చిరస్మరణీయంగా మార్చుకున్నాడు. అతని ఇన్నింగ్స్ భారత ఇన్నింగ్స్‌ను బలోపేతం చేయడమే కాకుండా, అతనికి ఒక ప్రత్యేక రికార్డును కూడా సృష్టించింది. గత 51 సంవత్సరాలలో ఓల్డ్ ట్రాఫోర్డ్‌లో 50 లేదా అంతకంటే ఎక్కువ పరుగులు చేసిన మొదటి భారత ఓపెనర్‌గా యశస్వి నిలిచాడు. భారత జట్టు ఓపెనింగ్‌లో గతంలో సునీల్ గావస్కర్ వంటి దిగ్గజాలు ఓల్డ్ ట్రాఫోర్డ్ మైదానంలో పరుగులు చేసినా, గత ఐదు దశాబ్దాలుగా ఏ భారత ఓపెనర్ కూడా ఇక్కడ అర్ధ సెంచరీ మార్కును దాటలేదు. ఈ మైదానంలో టీమిండియా రికార్డు కూడా అంత ఆశాజనకంగా లేదు. 1936లో తొలిసారి ఈ మైదానంలో అడుగుపెట్టిన భారత్, ఇప్పటివరకు ఒక్క టెస్టు మ్యాచ్ కూడా గెలవలేదు. ఈ నేపథ్యంలో, యశస్వి జైస్వాల్ సాధించిన ఈ అర్ధ సెంచరీ ఒక సాధారణ స్కోరు కాదని, ఇది ఒక చారిత్రాత్మక ఘనత అని క్రికెట్ పండితులు కొనియాడుతున్నారు. ఈ మైదానంలో సునీల్ గావస్కర్ అత్యధిక పరుగులు చేసిన భారత బ్యాట్స్‌మెన్‌గా నిలిచినప్పటికీ, ఆయన కూడా ఇక్కడ అర్ధ సెంచరీ మార్కును దాటలేదు. ఇప్పుడు యశస్వి జైస్వాల్ కేవలం 22 ఏళ్ల వయస్సులోనే ఈ అరుదైన ఫీట్‌ను సాధించి, తన పేరును రికార్డు పుస్తకాల్లో లిఖించుకున్నాడు. అతని ఈ అర్ధ సెంచరీ జట్టుకు మంచి పునాది వేయడమే కాకుండా, రాబోయే తరాలకు స్ఫూర్తినిచ్చేలా నిలిచింది.

## సునీల్ గవాస్కర్ సరసన చేరిన రాహుల్..!



సునీల్ గవాస్కర్ ఇంగ్లాండ్‌లో ఓపెనర్‌గా 1152 పరుగులు సాధించారు. ఆ తర్వాత కేఎల్ రాహుల్ ఇప్పుడు 1000 పరుగుల మైలురాయిని దాటి, ఈ జాబితాలో చేరిపోయాడు. ఇది కేవలం పరుగుల సంఖ్య మాత్రమే కాదు, కఠినమైన ఇంగ్లాండ్ పరిస్థితుల్లో ఒక ఓపెనర్‌గా రాహుల్ నిలకడైన ప్రదర్శనను సూచిస్తుంది. టెస్ట్ క్రికెట్‌లో ఓపెనర్‌గా స్థిరపడటం ఏ బ్యాట్స్‌మెన్‌కైనా ఒక సవాలుతో కూడుకున్న పని. ఎందుకంటే, కొత్త బంతితో, పదునైన బౌలింగ్‌ను ఎదుర్కొంటూ పరుగులు సాధించడం అంత సులువు కాదు. అయితే, టీమిండియా స్టార్ బ్యాట్స్‌మెన్ కేఎల్ రాహుల్, టెస్టు క్రికెట్‌లో ఓపెనర్‌గా అద్భుతమైన ప్రదర్శన చేస్తూ అరుదైన మైలురాళ్లను అందుకుంటున్నాడు. తాజాగా, ఇంగ్లాండ్ గడ్డపై ఓపెనర్‌గా 1000 టెస్ట్ పరుగులు పూర్తి చేసిన రెండో భారతీయ ఆటగాడిగా చరిత్ర సృష్టించాడు. ఈ ఘనత సాధించిన తొలి భారతీయ ఓపెనర్ దిగ్గజ సునీల్ గవాస్కర్ కావడం విశేషం. సునీల్ గవాస్కర్ ఇంగ్లాండ్‌లో ఓపెనర్‌గా 1152 పరుగులు సాధించారు. ఆ తర్వాత కేఎల్ రాహుల్ ఇప్పుడు 1000 పరుగుల మైలురాయిని దాటి, ఈ జాబితాలో చేరిపోయాడు. ఇది కేవలం పరుగుల సంఖ్య మాత్రమే కాదు, కఠినమైన ఇంగ్లాండ్ పరిస్థితుల్లో ఒక ఓపెనర్‌గా రాహుల్ నిలకడైన ప్రదర్శనను సూచిస్తుంది. స్వింగ్, సీమ్ బౌలింగ్‌కు అనుకూలించే పిచ్‌లపై పరుగులు చేయడం ఎంత కష్టమో క్రికెట్ అభిమానులకు తెలిసిందే. అటువంటి చోట రాహుల్ తన బ్యాటింగ్‌తో తన సత్తాను చాటాడు. ఇంగ్లాండ్‌లో మొత్తం 12 టెస్టులు ఆడిన రాహుల్, నాలుగు సెంచరీలు, రెండు అర్ధసెంచరీలతో కలిపి 1000 పరుగులకు పైగా సాధించాడు. అతని అత్యధిక స్కోరు 149. ఈ పర్యటనలో కూడా అతను అద్భుతమైన ఫామ్‌ను కొనసాగిస్తున్నాడు. ఇప్పటికే రెండు సెంచరీలు (ఎడ్జ్‌బాస్టన్, లార్డ్స్) నమోదు చేసి, టీమిండియా బ్యాటింగ్‌లో ఒక బలమైన స్తంభంగా నిలిచాడు. ఈ గణాంకాలు రాహుల్ విదేశీ గడ్డపై, ముఖ్యంగా కఠినమైన టెస్ట్ పరిస్థితుల్లో ఎంత స్థిరంగా రాణిస్తున్నాడో తెలియజేస్తాయి. టెస్ట్ క్రికెట్‌లో తన స్థానాన్ని సుస్థిరం చేసుకోవడానికి, విమర్శకుల నోళ్లను మూయించడానికి రాహుల్ చేస్తున్న కృషిని ఇది స్పష్టం చేస్తుంది. రాబోయే మ్యాచ్‌లలో కూడా అతని బ్యాటింగ్ ప్రదర్శన టీమిండియాకు ఎంతగానో ఉపయోగపడాలని కోరుకుందాం.

## వైభవ్ సూర్యవంశీ చెత్త రికార్డ్..



వైభవ్ సూర్యవంశీ భారీ సిక్సర్లు కొట్టడంలో పేరుగాంచాడు. ఇంగ్లాండ్ పర్యటనలో కూడా అతను ఇలాంటిదే చేశాడు. అండర్ 19 యూత్ వన్డే సిరీస్‌లో అతను 29 సిక్సర్లు కొట్టాడు. కానీ, యూత్ టెస్ట్ సిరీస్ ప్రారంభమైన వెంటనే, వైభవ్ సూర్యవంశీని చూసి ఆశ్చర్యపోయినట్లు అనిపించింది. ఇంగ్లాండ్‌తో జరిగిన రెండవ యూత్ టెస్ట్ రెండో ఇన్నింగ్స్‌లో వైభవ్ సూర్యవంశీ ఖాతా కూడా తెరవలేకపోయాడు. మరో విషయం ఏమిటంటే వైభవ్ సూర్యవంశీ మొదటి బంతికే ఔటయ్యాడు. అతను తన కెరీర్‌లో మొదటిసారి అలాంటి రోజును చూశాడు. రెండో యూత్ టెస్ట్‌లో ఇంగ్లాండ్ జట్టు టీమ్ ఇండియాకు 355 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. వైభవ్ సూర్యవంశీ, ఆయుష్ మాత్రే ఓపెనర్లుగా బరిలోకి దిగారు. ఇద్దరూ మంచి ఆరంభం ఇస్తారని జట్టు ఆశించింది. కానీ, ఆ ఆశ మొదటి బంతికే దెబ్బతింది. వైభవ్ సూర్యవంశీని మొదటి బంతికే అలెక్స్ గ్రీన్ బౌలింగ్ చేశాడు. వైభవ్ సూర్యవంశీ భారీ షాట్ ఆడటానికి ప్రయత్నించాడు. కానీ బంతి అతని బ్యాట్ అంచుకు తగిలి వికెట్‌ను తాకింది. తన యూత్ టెస్ట్ కెరీర్‌లో తొలిసారిగా, వైభవ్ సూర్యవంశీ మొదటి బంతికే ఔటయ్యాడు. ఇది మాత్రమే కాదు, ఈ మొత్తం పర్యటనలో సూర్యవంశీ తొలిసారి ఖాతా తెరవలేకపోయాడు. మొదటి ఇన్నింగ్స్‌లో కూడా అతను 20 పరుగులు మాత్రమే చేయగలిగాడు. యూత్ టెస్ట్ సిరీస్ వైభవ్ సూర్యవంశీకి చాలా చెడ్డగా నిరూపితమైంది. ఈ ఆటగాడు 4 ఇన్నింగ్స్‌లలో 90 పరుగులు మాత్రమే చేశాడు. సూర్యవంశీ సగటు 22.50గా ఉంది. వైభవ్ గణాంకాలు ఈ ఆటగాడు లాంగ్ ఫార్మాట్‌లో పరుగులు సాధించడానికి కొత్త వ్యూహంపై పని చేయాల్సి ఉంటుందని సూచిస్తున్నాయి. ఈ ఆటగాడికి ప్రస్తుతం 14 సంవత్సరాలు మాత్రమే. అతని ఆటను మెరుగుపరచుకోవడానికి చాలా సమయం మిగిలి ఉంది. ఇప్పుడు సూర్యవంశీ ఎలా తిరిగి వస్తాడో చూడాలి.

## నాకు ఆందోళన లేదు..




ఇంగ్లండ్‌తో జరుగుతున్న ఐదు టెస్టుల సిరీస్‌లో హైదరాబాదీ కుర్రాడు మహ్మద్ సిరాజ్ మంచి ఫామ్‌తో బౌలింగ్ చేస్తున్నాడు. రెండో టెస్ట్ తొలి ఇన్నింగ్స్‌లో ఆరు వికెట్లు పడగొట్టి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. అయితే ఈ సిరీస్‌లో స్టార్ పేసర్ బుమ్రాకు వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్ పేరిట విశ్రాంతి ఇస్తున్నట్లు సిరాజ్‌కి కూడా ఇవ్వాలని డిమాండ్లు వచ్చాయి. వాటి నాలుగో టెస్ట్‌కి ముందు సిరాజ్ స్పందించాడు. ఇప్పటివరకూ మూడు టెస్టుల్లో కలిసి సిరాజ్ 109 ఓవర్లు బౌలింగ్ చేశాడు. బుమ్రా రెండు టెస్టుల్లో 87, ఆకాశ్‌దీప్ 72, ప్రసిద్ధ్ 62 ఓవర్లు వేశారు. అయితే దీనిపై సిరాజ్ మాట్లాడుతూ.. ఇప్పటికీ తాను ఫిట్‌గానే ఉన్నానని.. చాలా ఆరోగ్యంగా ఉన్నానని చెప్పాడు. "ప్రస్తుత మోడ్రన్ క్రికెట్‌లో వర్క్‌లోడ్ భాగమే. ఎన్ని ఓవర్లు వేస్తున్నామనేది డేటా చెబుతుంది. నేను ఎన్ని ఓవర్లు వేశానో తెలుస్తుంది. కానీ, దాని గురించి నేనేమీ ఆందోళన చెందడం లేదు. వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని భారత విజయంలో కీలక పాత్ర పోషించడంపైనే దృష్టి పెడతా" అని సిరాజ్ అన్నాడు. ఇక వరల్డ్ ఛాంపియన్‌షిప్ లెజెండ్స్ టోర్నీలో పాకిస్థాన్‌తో మ్యాచ్ ఆడమని భారత ఛాంపియన్స్ జట్టు నిషేధించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మ్యాచ్‌ని రద్దు చేసిన నిర్వాహకులు ఇరు జట్లకు చెరో పాయింట్ ఇచ్చారు. పహల్గామ్ ఉగ్రవాద దాడి నేపథ్యంలో పాక్‌తో మ్యాచ్ ఆడేది లేదని భారత మాజీలు నిర్ణయం తీసుకున్నారు. అయితే దీనిపై సిరాజ్‌ను ప్రశ్నించగా.. దాని గురించి ఏం చెప్పాలో కూడా తెలియడం లేదని అన్నాడు. "అసలు అక్కడ ఏం జరిగిందో తెలియదు. కాబట్టి దాని గురించి ఏం మాట్లాడాలో కూడా తెలియదు" అని సిరాజ్ పేర్కొన్నాడు.

## ప్రి క్వార్టర్స్‌కు సింధు



చైనా ఓపెన్ సూపర్-1000 బ్యాడ్మింటన్ టోర్నీలో భారత షట్లర్లకు రాణించారు. రెండోరోజైన బుధవారం పివి సింధు, చిరాగ్-సాత్విక్ జంట ప్రి క్వార్టర్‌ఫైనల్లోకి దూసుకెళ్లారు. బుధవారం జరిగిన తొలిరౌండ్ పోటీలో పివి సింధు ఏకంగా 6వ సీడ్, 18ఏళ్ల మియాజకి(జపాన్)ను చిత్తుచేసింది. మియాజకిపై సింధు గెలుపొందడం ఇది వరుసగా రెండోసారి. హెూరాహెూరీగా సాగిన ఈ గేమ్‌లో సింధు 21-15, 8-21, 21-17తో మియాజకిని చిత్తుచేసింది. తొలి గేమ్ ప్రారంభం నుంచి సింధు అద్భుతంగా రాణించింది. తొలుత ఏకంగా ఏడు పాయింట్లు సాధించి ప్రత్యర్థికి గుక్క తిప్పుకోకుండా చేసింది. ఇక రెండో గేమ్‌లో మియజకి ప్రారంభం నుంచి చెలరేగి 12-8 పాయింట్ల ఆధిక్యతలో నిలిచింది. ఇరువురు షట్లర్ల మధ్య జరిగిన ఈ గేమ్ సుమారు 62 నిమిషాలసేపు సాగింది. జపాన్ ఓపెన్ సూపర్-750 తొలిరౌండ్‌లో ఓడిన సింధు.. ఈసారి రాణించడం విశేషం. ఇక పురుషుల డబుల్స్‌లో సాత్విక్-చిరాగ్ జంట జపాన్ జంటను వరుససెట్లలో ఓడించింది. ఏకపక్షంగా సాగిన ఈ గేమ్‌లో సాత్విక్-చిరాగ్ 21-13, 21-9తో కెన్యా మిట్సుషి-హిరోకీ జంటను ఓడించారు. మలేషియా ఓపెన్, ఇండియా, సింగపూర్ ఓపెన్‌లలో భారత డబుల్స్ జంట సెమీస్ గండం దాటలేకపోయింది.




# ఆరోగ్యం



## వర్షాకాలంలో ఐస్ క్రీమ్ తింటూ ఎంజాయ్ చేస్తున్నారా..?



ఐస్ క్రీం అంటే పిల్లల నుంచి పెద్దల వరకు అన్ని వయసుల వారు తినడానికి ఇష్టపడతారు. వేసవిలో చల్లని ఐస్ క్రీం తినడం సాధారణ విషయమే. కానీ, కొంతమంది సీజన్ తో సంబంధం లేకుండా తింటారు. శీతాకాలం, వర్షాకాలంలో ఐస్ క్రీం తినడానికి ఇష్టపడుతుంటారు. వేసవిలో ఐస్ క్రీమ్ ఎవరైనా తింటారు. కానీ వర్షాకాలంలో తింటేనే కదా త్రిల్ అని అనుకుంటారేమో.. అందుకే ఐస్ క్రీమ్ వర్షాకాలంలో తింటారు. ఇలా చల్లటి వర్షాకాలంలో ఐస్ క్రీం తినడం వల్ల కలిగే దుష్ప్రభావాలు తెలిస్తే షాక్ అవ్వాల్సిందే. వర్షాకాలంలో వాతావరణంలో మార్పుల కారణంగా వేడి వేడి ఆహారాలు తీసుకోవడం ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుందని నిపుణులు అంటున్నారు. దీనికి విరుద్ధంగా చల్లని ఆహారాలు తీసుకోవడం మంచిది కాదని వైద్యులు చెబుతున్నారు. ముఖ్యంగా, వర్షాకాలం, చలికాలంలో ఐస్ క్రీం వంటి ఆహారాలు తినడం వల్ల జలుబు, దగ్గు, ఛాతీ బిగుతుగా అనిపించడం వంటి సమస్యలు వస్తాయి. అంతే కాదు, కొన్ని రకాల ఇన్ఫెక్షన్లకు కూడా కారణం కావచ్చు అంటున్నారు నిపుణులు. ఐస్ క్రీంలో చక్కెర, కేలరీలు, అనవసరమైన కొవ్వులు అధికంగా ఉంటాయి. ఇది ఊబకాయం, గుండె జబ్బుల ప్రమాదాన్ని పెంచుతాయని అంటున్నారు. శీతాకాలం, వర్షాకాలంలో ఐస్ క్రీం తినడం వల్ల శరీరంలో ట్రైగ్లిజరైడ్, కొలెస్ట్రాల్ స్థాయిలు పెరుగుతాయని చెప్పారు.. ఇది దయాబెటిస్‌కు కూడా దారితీస్తుందని అంటున్నారు. అలాగే వర్షాకాలంలో ఐస్ క్రీం తినడం వల్ల జీర్ణవ్యవస్థ బలహీనపడుతుంది. గొంతు నొప్పి వంటి సమస్యలను ఎదుర్కోవలసి ఉంటుంది. అంతే కాదు, వర్షాకాలంలో ఐస్ క్రీం తినడం వల్ల మెదడులోని నరాలపై తీవ్ర ప్రభావం చూపుతుంది. తలనొప్పి, దంత సమస్యలు వచ్చే అవకాశం కూడా ఎక్కువ. ఐస్ క్రీం తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు పెరుగుతాయి. దీనివల్ల ఊబకాయం కూడా వస్తుంది. కాబట్టి, ఐస్ క్రీం అంటే మీకు ఎంత ఇష్టం ఉన్నప్పటికీ వర్షాకాలంలో ఐస్ క్రీం తినకపోవడమే మంచిదని చెబుతున్నారు.

## ఖాళీ కడుపుతో గ్రీన్ టీ తాగుతున్నారా..?



ప్రస్తుతం ఎక్కువ మంది చాయ్ ప్రియులు గ్రీన్ టీ అలవాటు చేసుకుంటున్నారు. ఎందుకంటే.. గ్రీన్ టీ అనేది ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అంతేకాదు.. బరువు తగ్గాలనే ప్రయత్నంలో ఉన్నవారు ఎక్కువగా గ్రీన్ టీ తీసుకుంటున్నారు. ఇది యాంటీఆక్సిడెంట్లతో నిండి ఉంటుంది. కొవ్వును కాల్చేస్తుంది. మీ చర్మాన్ని ప్రకాశవంతంగా ఉంచుతుంది. చెడు కొలెస్ట్రాల్‌ను క్లియర్ చేస్తుంది. కానీ, గ్రీన్ టీ విషయంలో కొన్ని జాగ్రత్తలు తప్పనిసరి అంటున్నారు ఆరోగ్యనిపుణులు. లేదంటే సమస్యలు తప్పవని హెచ్చరిస్తున్నారు. గ్రీన్ టీలో టానిన్లు ఉంటాయి. ఇవి కడుపు ఆమ్లతను పెంచుతాయి. మీకు వికారం లేదా ఉబ్బరం కలిగిస్తాయి. గ్రీన్ టీలో యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇందులో టానిన్లు, పాలీఫెనాల్స్ ఉంటాయి. అయితే, ఉదయం ఖాళీ కడుపున తీసుకోవడం వల్ల మన కడుపులో యాసిడ్ స్థాయిలు పెరిగిపోతాయి. అంతేకాదు, ఉదయాన్నే ఖాళీ కడుపుతో గ్రీన్ టీ తాగడం వల్ల అజీర్తికి కూడా చేస్తుంది. ప్రతిరోజూ ఉదయం ఖాళీ కడుపుతో గ్రీన్ టీ తాగడం వల్ల జీర్ణక్రియ మందగించే అవకాశం ఉంది. ఇది గ్యాస్ట్రిక్, యాసిడిటీ వంటి సమస్యలు రావొచ్చు. ఉదయం ఖాళీ కడుపుతో గ్రీన్ టీ తాగితే కడుపులో యాసిడ్ స్థాయి పెరిగి గ్యాస్, మలబద్ధకం, మైగ్రేన్ వంటి సమస్యలు రావచ్చు. గ్రీన్ టీలో కాఫీన్ ఉండటం వల్ల ఖాళీ కడుపుతో తాగితే కడుపులో అసౌకర్యం, హార్ట్‌బీట్ వేగం కావడం లేదా ఆందోళనగా అనిపించే అవకాశం ఉంటుంది. ఖాళీ కడుపుతో గ్రీన్ టీ తాగితే అందులోని కాఫీన్ కారణంగా నిద్రపట్టకపోవడం, మానసిక అసౌకర్యం, అలసట వంటి సమస్యలు ఏర్పడవచ్చు. గ్రీన్ టీలోని టానిన్ శరీరంలో ఐరన్‌ను తగ్గిస్తుంది. దీనివల్ల మీరు బలహీనంగా ఉంటారు. గ్రీన్ టీలో ఉండే విటమిన్లు, యాంటీఆక్సిడెంట్లు శరీర ఆరోగ్యాన్ని పెంపొందించడమే కాదు, చర్మాన్ని ఆరోగ్యంగా, కాంతివంతంగా ఉంచడంలో సహాయపడతాయి. గ్రీన్ టీ ఉదయం ఖాళీ కడుపున తీసుకోకూడదు. భోజనం తర్వాత లేదా టిఫిన్‌తో పాటు గ్రీన్ టీ తాగడం వల్ల జీర్ణక్రియ మెరుగవుతుంది. ఇదే సమయంలో దాని యాంటీఆక్సిడెంట్ లక్షణాలు పూర్తిగా ప్రభావితం కావడం వల్ల ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చు. ఇది మన శరీరానికి తక్షణ శక్తి కూడా అందిస్తుంది. అయితే, రాత్రి కూడా తిన్న తర్వాత తీసుకోవచ్చు. కానీ, ఖాళీ కడుపున మాత్రం గ్రీన్ టీ తీసుకోకూడదు.

## రోజంతా కూర్చునే ఉంటున్నారా..?



నేటి జీవన శైలిలో అనేక మార్పులు వచ్చాయి. ఉదయం నిద్ర లేచింది మొదలు రాత్రి నిద్ర పోయే వరకూ కాలంతో పోటీ పడుతూ ఉరుకుల పరుగుల జీవితాన్ని గడుపుతున్నారు. శారీరక శ్రమ కూడా తగ్గింది. అదే సమయంలో గంటల తరబడి నిరంతరం కూర్చొని పనిచేయడం వల్ల డెడ్ బట్ సింద్రోమ్ బారిన పడే ప్రమాదం కూడా పెరుగుతోంది. ఈ రోజు డెడ్ బట్ సింద్రోమ్ అంటే ఏమిటి? ఏ సమస్యలు వస్తాయి? ప్రస్తుతం ఎక్కువ మంది శారీరక శ్రమ తగ్గింది. ప్రజలు గంటల తరబడి ఆఫీసులో కూర్చొని పని చేస్తున్నారు. ఇలా నిరంతరం కూర్చుని గంటల తరబడి పనిచేయడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు వస్తున్నాయి. ఒక వైపు ఊబకాయం, మధుమేహం, గుండె జబ్బుల ప్రమాదం పెరుగుతోంది. మరోవైపు కొత్త సమస్య డెడ్ బట్ సింద్రోమ్ బారిన పడే అవకాశం ఉంది. నిరంతరం కూర్చోవడం వల్ల తుంటి పని చేయడం మర్చిపోతుంది. అప్పుడు చాలా సమస్యలు వస్తాయి. ఈ వ్యాధి గురించి అనేక విషయాలను వైద్యులు చెప్పారు. ఎక్కువసేపు ఒకే చోట కూర్చునే అలవాటు శరీరంలోని కండరాలపై, ముఖ్యంగా గ్లూట్ కండరాలపై చెడు ప్రభావాన్ని చూపుతుందని చెప్పారు. దీనిని 'డెడ్ బట్ సింద్రోమ్' అంటారు. ఎక్కువసేపు కూర్చోవడం వల్ల తుంటి కండరాలు బలహీనపడతాయి సమతుల్యత తగ్గుతుంది. ఈ సమస్య తుంటికి మాత్రమే పరిమితం కాదని.. నడుస్తున్నప్పుడు వెన్నునొప్పి, మోకాళ్లపై ఒత్తిడి, నడకలో సమస్యలు, అసమతుల్యతకు కూడా కారణమవుతుందని ఆయన అన్నారు. కనుక నిరంతరం కుర్చుని ఉద్యోగం చేసే వ్యక్తులు ప్రతి 30 నుంచి 45 నిమిషాలకు కూర్చీలో నుంచి లేచి శరీరాన్ని సాగదీయడం, నడవడం, చురుకైన జీవనశైలిని అవలంబించాలి. ఇలా చేయడం వలన 'డెడ్ బట్ సింద్రోమ్'ను నివారించడమే కాదు వెన్నెముక, కండరాల ఆరోగ్యాన్ని కూడా కాపాడుతుంది.

### ఖాళీ కడుపుతో స్వీట్స్ తినడం హానికరమా?

స్వీట్స్ అంటే ఇష్టపడని వారు ఎవరుంటారు చెప్పండి. చాలా మంది ఎంతో ఇష్టంగా ప్రతి రోజూ స్వీట్స్ తింటుంటారు. కొందరైతే ఉదయం అయ్యిందంటే చాలు పరగడుపునే స్వీట్స్ తింటుంటారు. స్వీట్స్ అంటే ఇష్టపడని వారు ఎవరుంటారు చెప్పండి. చాలా మంది ఎంతో ఇష్టంగా ప్రతి రోజూ స్వీట్స్ తింటుంటారు. కొందరైతే ఉదయం అయ్యిందంటే చాలు పరగడుపునే స్వీట్స్ తింటుంటారు. మరి మీరు ఎప్పుడైనా ఆలోచించారా? అసలు పరగడుపున స్వీట్స్ తినడం ఆరోగ్యాని మంచిదేనా? దీని వలన ఏమైనా సమస్యలు ఎదురవుతాయో? కాగా, ఇప్పుడు దాని గురించే వివరంగా తెలుసుకుందాం. ఉదయం అయ్యిందంటే చాలు చాలా మంది బిస్కెట్స్, చాక్లెట్స్ ఎక్కువగా తింటుంటారు. కానీ ఇది ఆరోగ్యానికి అస్సలే మంచిది కాద అని చెబుతున్నారు ఆరోగ్య నిపుణులు. ఖాళీ కడుపుతో స్వీట్స్ తినడం వలన ఇది టైప్ 2 దయాబెటిస్‌కు కారణం అవుతుందని చెబుతున్నారు వైద్యులు. వారు మాట్లాడుతూ.. పరగడుపున స్వీట్స్ తినడం వలన రక్తంలో చక్కెర స్థాయిలు పెరుగుతాయి. దీంతో ఇన్సులిన్ హార్మోన్ ఎక్కువగా విడుదల అవుతుంది. దీంతో ఇది ఊబకాయం, టైప్ 2 డయాబెటీస్‌కు కారణం అవుతుందని వారు తెలుపుతున్నారు. అంతే కాకుండా క్రమంగా ఇది శరీరంపై చాలా నెగిటివ్ ప్రభావం చూపిస్తుందంట. అలాగే జీర్ణక్రియపై తీవ్ర ప్రభావం చూపుతుందని చెబుతున్నారు నిపుణులు. అందుకే వీలైనంత వరకు పరగడుపున స్వీట్స్ అస్సలే తీసుకోకూడదంట. కొన్ని సార్లు పరగడుపున స్వీట్స్ తిన్నప్పుడు అది తక్షణ శక్తిని అందించినప్పటికి, తర్వాత అది ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుందని, రక్తంలో చక్కెర స్థాయిలు తగ్గినప్పుడు, అలసట, చికాకుకు, నీరసం వంటి సమస్యలు ఎదురవుతాయంట. మెల్లి మెల్లిగా ఇది రోగనిరోధక శక్తిని దెబ్బతీస్తుంది. రక్తంలో చక్కెర స్థాయిలు వేగంగా పెరుగుతాయి. ఊబకాయం వంటి సమస్యలు వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది.

## ఈ చిన్న అలవాటుతో ఇన్ని లాభాలా?



వర్షాకాలంలో మీరు ఆరోగ్యంగా ఉండాలనుకుంటే, ఈరోజు నుండే వేడినీరు తాగడం ప్రారంభించండి. కొంచెం శ్రద్ధ.. ఈ చిన్న అలవాటుతో.. మీరు అనేక వ్యాధుల నుండి మిమ్మల్ని మీరు రక్షించుకోవచ్చు. వర్షాకాలం వచ్చిన వెంటనే వాతావరణం ఆహ్లాదకరంగా మారుతుంది. చల్లని గాలులు, మేఘాలు.. తేలికపాటి వర్షం మనసుకు ప్రశాంతతను ఇస్తాయి.. కానీ ఈ కాలంలో ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం మరింత ముఖ్యం.. తరచుగా వేసవిలో మనం చాలా నీరు తాగుతాము.. చల్లటి నీటిని కూడా ఇష్టపడతాము. కానీ వర్షం వచ్చిన వెంటనే, ఇప్పుడు వేడి నీరు తాగవలసిన అవసరం లేదని ప్రజలు భావిస్తారు. అయితే, వర్షాకాలంలో కూడా గోరువెచ్చని నీరు తాగడం చాలా ముఖ్యమైనది.. మన ఆరోగ్యానికి ప్రయోజనకరం అని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. వర్షాకాలంలో వాతావరణంలో తేమ ఎక్కువగా ఉంటుంది.. దీని కారణంగా బ్యాక్టీరియా, వైరస్‌లు, ఫంగస్ వేగంగా పెరగడం ప్రారంభిస్తాయి. వర్షాకాలంలో ఇన్ఫెక్షన్ ప్రమాదం పెరగడానికి ఇదే కారణం.. ఈ కాలంలో, జలుబు, దగ్గు, గొంతు నొప్పి, కడుపు నొప్పి, విరేచనాలు, వైరల్ వ్యాధులు వంటి వ్యాధులు త్వరగా వస్తాయి. అటువంటి పరిస్థితిలో, మీరు వేడి నీటిని తాగడం అలవాటు చేసుకుంటే, ఈ వ్యాధులను చాలా వరకు నివారించవచ్చు అంటున్నారు వైద్య నిపుణులు. వర్షాకాలంలో వేడినీరు తాగడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడటమే కాకుండా, రోగనిరోధక శక్తి కూడా బలపడుతుందని ఎయిమ్స్ ఢిల్లీ గ్యాస్ట్రో నిపుణురాలు డాక్టర్ అనన్య గుప్తా అంటున్నారు. మనం వేడినీరు తాగినప్పుడు, అది శరీరం లోపలికి వెళ్లి పేరుకుపోయిన విషాన్ని తొలగించడంలో సహాయపడుతుంది. ఇది కడుపును శుభ్రపరుస్తుంది. గ్యాస్, అసిడిటీ వంటి సమస్యల నుండి ఉపశమనం కలిగిస్తుంది. వర్షాకాలంలో తరచుగా కడుపు సమస్యలు ఉన్నవారికి వేడి నీరు చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. గోరువెచ్చని నీరు త్రాగడం వల్ల గొంతు–ఛాతీలో పేరుకుపోయిన శ్లేష్మం బయటకు వెళ్లిపోతుంది. ఇది శ్వాసను సులభతరం చేస్తుంది. వర్షాకాలంలో, తరచుగా జలుబు, దగ్గు వస్తుంది. అటువంటి పరిస్థితిలో గోరువెచ్చని నీరు త్రాగడం చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ఇది గొంతుకు ఉపశమనం ఇస్తుంది. ఇన్ఫెక్షన్ పెరగకుండా నిరోధిస్తుంది. దీనితో పాటు, గోరువెచ్చని నీరు చర్మానికి కూడా మంచిది. శరీరం లోపలి నుండి శుభ్రంగా ఉన్నప్పుడు, ముఖం కూడా మెరుస్తుంది. చాలా మంది ఉదయాన్నే నిమ్మకాయ, తేనె కలిపిన గోరువెచ్చని నీటిని తాగుతారు. ఇది బరువు తగ్గడంలో సహాయపడటమే కాకుండా శరీరానికి శక్తిని ఇస్తుంది. వర్షాకాలంలో కూడా ఈ అలవాటును కొనసాగించవచ్చు. ముఖ్యంగా మనం బయటి ఆహారం ఎక్కువగా తిన్నప్పుడు లేదా మన జీర్ణక్రియకు అంతరాయం కలిగితే.. గోరువెచ్చని నీరు తాగితే ఉపశమనం లభిస్తుంది.. అయితే.. నీరు చాలా వేడిగా తాగకూడదన్న విషయాన్ని గుర్తుంచుకోవాలి.. చాలా వేడి నీరు గొంతు, కడుపు లోపలి పొరను దెబ్బతీస్తుంది. కాబట్టి ఎల్లప్పుడూ గోరువెచ్చని నీటిని త్రాగాలి. ఇది కొద్దిగా వెచ్చగా ఉంటుంది. కానీ త్రాగడానికి అనుకూలంగా ఉంటుంది. వర్షాకాలంలో గోరువెచ్చని నీరు త్రాగడం ఒక సులభమైన.. ప్రభావవంతమైన గృహ నివారణ. ఇది మంచి జీర్ణక్రియను నిర్వహించడానికి, వ్యాధులను నివారించడానికి, శరీరాన్ని నిర్విషీకరణ చేయడానికి సహాయపడుతుంది. మీరు కూడా ఈ సీజన్‌లో మీ ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవాలనుకుంటే, రోజుకు కనీసం 2 నుండి 3 సార్లు గోరువెచ్చని నీరు త్రాగాలి. ఈ అలవాటు చిన్నదే.. కానీ దాని ప్రయోజనాలు అపారమైనవని నిపుణులు చెబుతున్నారు.



# వ్యాపారం



## 6 గంటల ప్రయాణం 2 గంటల్లోనే..



దేశంలో రహదారులు మరింత మెరుగవుతున్నాయి. ప్రయాణంలో ఎలాంటి అలసట, ఇబ్బంది లేకుండా సరికొత్త ఎక్స్‌ప్రెస్ వేలు అందుబాటులోకి తీసుకువస్తోంది కేంద్ర ప్రభుత్వం. అతి తక్కువ సమయంలోనే ప్రయాణాన్ని పూర్తి చేసేలా రహదారులను రూపొందిస్తోంది. ఢిల్లీ నుండి డెహ్రాడూన్ వరకు 210 కి.మీ. పొడవైన కొత్త ఎక్స్‌ప్రెస్‌వే ప్రయాణాన్ని సులభతరం చేయడమే కాకుండా ఉత్తర భారతదేశంలోని అనేక నగరాల ముఖచిత్రాన్ని కూడా మారుస్తుంది కేంద్ర ప్రభుత్వం. రూ.13,000 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న ఈ ఎక్స్‌ప్రెస్‌వే.. భారత్‌మాల ప్రాజెక్టులో ఒక భాగం. ఇది ప్రయాణ సమయాన్ని 6.5 గంటల నుండి కేవలం 2.5 గంటలకు తగ్గిస్తుంది. ఈ ఎక్స్‌ప్రెస్‌వేను నాలుగు భాగాలుగా నిర్మిస్తున్నారు. మొదటి దశ ఢిల్లీ నుండి బాగ్‌పత్ వరకు 32 కి.మీ ఎలివేటెడ్ విభాగం. దీనిని ఇప్పుడు కేవలం 25 నిమిషాల్లో పూర్తి చేయవచ్చు. రెండవ దశ బాగ్‌పత్ నుండి సహారన్‌పూర్ వరకు 118 కి.మీ గ్రీన్‌ఫీల్డ్ కారిడార్. ఇందులో 60 కి పైగా అండర్‌పాస్‌లు, 4 ఇంటర్‌ఛేంజ్‌లు ఉంటాయి. మూడవ దశ సహారన్‌పూర్ బైపాస్ నుండి గణేష్‌పూర్ వరకు 40 కి.మీ ఆరు లేన్ల రహదారి. ఇది పర్యాటకం, నివాస అభివృద్ధిని ప్రోత్సహిస్తుంది. నాల్గవ దశ గణేష్‌పూర్ నుండి డెహ్రాడూన్ వరకు 19.5 కి.మీ. పొడవు. రాజాజీ టైగర్ రిజర్వ్, శివాలిక్ కొండల గుండా వెళుతుంది. దాత్ కాళీ దేవి సొరంగం ప్రత్యేక ఆకర్షణగా ఉంటుంది. ఎక్స్‌ప్రెస్‌వేతో పాటు డెహ్రాడూన్‌లో మెట్రో ప్రాజెక్ట్ కూడా రెండు దశల్లో వేగంగా అభివృద్ధి చెందుతోంది. హరిద్వార్-ఋషికేశ్ (32 కి.మీ), నేపాలీ ఫామ్-డెహ్రాడూన్ (41 కి.మీ) మార్గాల్లో మొత్తం 73 కి.మీ. పొడవైన లైన్ నిర్మిస్తున్నారు. అలాగే జాలీ గ్రాంట్ విమానాశ్రయ విస్తరణ కూడా ప్రారంభమైంది. ఇది అంతర్జాతీయ కనెక్టివిటీని పెంచుతుంది. ఈ ప్రాంతం అభివృద్ధిని మరింత వేగవంతం చేస్తుంది.

## సరిహద్దులు దాటుతున్న యూపీఐ..




ాఖ్వాఖ్రీ అనేది ప్రపంచవ్యాప్తంగా డబ్బు పంపడానికి, స్వీకరించడానికి మిమ్మల్ని అనుమతించే ఆన్‌లైన్ చెల్లింపు వ్యవస్థ. ఇది డిజిటల్ వాలెట్‌గా పనిచేస్తుంది. మీ బ్యాంక్ ఖాతా, క్రెడిట్ కార్డ్ లేదా డెబిట్ కార్డ్‌ను లింక్ చేయడం ద్వారా ఆన్‌లైన్ చెల్లింపులు చేయడానికి మిమ్మల్ని అనుమతిస్తుంది.. సరిహద్దుల మీదుగా డబ్బు పంపడాన్ని ఖ్రా× తో కిరాణా సామాగ్రికి చెల్లించినంత సులభతరం చేయాలని ాఖ్వాఖ్రీ కోరుకుంటోంది. బుధవారం, భారతదేశంలోని ఖ్రా× తో సహా ప్రపంచంలోని కొన్ని అతిపెద్ద డిజిటల్ వాలెట్లు, చెల్లింపు వ్యవస్థలను అనుసంధానించే ప్రపంచ చెల్లింపు వేదిక "ాఖ్వాఖ్రీ జెశీతీశ్రీు"ను ప్రారంభించడం ద్వారా కంపెనీ ఆ దిశలో ఒక పెద్ద అడుగు వేసింది. భారతదేశంతో సహా ప్రపంచంలోని అనేక దేశాలలో ఖ్రా× సంచలనం సృష్టిస్తోంది. దేశంలో ఖ్రా× ద్వారా లావాదేవీలు వేగంగా పెరుగుతున్నాయి. కూరగాయల కొనుగోలు నుంచి ఆన్‌లైన్ షాపింగ్ వరకు ప్రతి చోట యూపీఐ చెల్లింపులు కొనసాగుతున్నాయి. ఇంతలో గ్లోబల్ పేమెంట్ కంపెనీ పేపాల్ ాఖ్వాఖ్రీ వరల్డ్‌ను ప్రారంభించింది. దీని ఉద్దేశ్యం ప్రపంచంలోనే అతిపెద్ద చెల్లింపు వ్యవస్థలు, డిజిటల్ వాలెట్‌లతో కనెక్ట్ అవ్వడం. దీనితో భారతీయ వినియోగదారులు ఇప్పుడు ాఖ్వాఖ్రీ ద్వారా యూపీఐని ఉపయోగించి సరిహద్దు దాటిన చెల్లింపులను సులభంగా చేయవచ్చు. ఈ కొత్త వ్యవస్థను భారతదేశంలోని చీూజ× ఇంటర్నేషనల్, టెన్‌పే గ్లోబల్, మెర్కాడోపేగో, వెన్మోల సహకారంతో ప్రారంభించారు. దీని ద్వారా ప్రపంచవ్యాప్తంగా దాదాపు 2 బిలియన్ల మంది వినియోగదారులు చెల్లింపులు చేయడం, డబ్బు బదిలీ చేయడం గతంలో కంటే సులభం అవుతుంది. ఇది క్రెడిట్ కార్డులు లేదా ఇతర ఛానెల్‌ల అవసరాన్ని తొలగిస్తుంది. ఇది చెల్లింపు ప్రక్రియను సులభతరం చేస్తుంది. వివిధ దేశాలలో ప్రతి యూపీఐ యాప్‌ను ప్రారంభించాల్సిన అవసరం ఉండదు. ఈ ప్లాట్‌ఫామ్ పేపాల్, వెన్మో మధ్య ఇంటర్‌ఆపరేబిలిటీని అందించడం ద్వారా ప్రారంభమవుతుంది. దాని ప్రారంభ ప్రయోగంలో ఖ్రా× కూడా చేర్చబడుతుంది.

## దక్షిణాఫ్రికా కంపెనీపై నాట్కో ఆసక్తి

NATCO
Natco Pharma Limited

హైదరాబాద్ కేంద్రంగా పనిచేసే నాట్కో ఫార్మా వ్యాపార విస్తరణ చేపట్టింది. ఇందులో భాగంగా దక్షిణా ఫ్రికాకు చెందిన ఫార్మా కంపెనీ యాడ్‌కాక్ ఇన్‌గ్రామ్ హోల్డింగ్స్ ఈక్విటీలో 36 శాతం మైనారిటీ వాటా కొనుగోలు చేసేందుకు సంసిద్ధత వ్యక్తం చేసింది. ఇందుకోసం యాడ్‌కాక్ ఇన్‌గ్రామ్ వాటాదారులకు ఒక్కో షేరుకు 4.27 డాలర్ల చొప్పున 22.6 కోట్ల డాలర్లు (సుమారు రూ.2,100 కోట్లు) చెల్లించేందుకు సిద్ధంగా ఉన్నట్టు ప్రకటించింది. వాటాదారులు ఇందుకు అంగీకరిస్తే యాడ్‌కాక్ ఇన్‌గ్రామ్ ఈక్విటీలో నాట్కో ఫార్మాకు 35.75 వాటా లభిస్తుంది. నాట్కో ఫార్మాకు ఇప్పటికే ఈ కంపెనీ ఈక్విటీలో 0.8 శాతం వాటా ఉంది. అన్ని అనుమతులు లభిస్తే నాలుగు నెలల్లో ఈ లావాదేవీ పూర్తవుతుందని భావిస్తున్నారు. ఫార్మా మార్కెట్ పరంగా చూస్తే ఆఫ్రికా ఖండంలో దక్షిణాఫ్రికా అతి పెద్ద మార్కెట్. ఈ మార్కెట్‌లో యాడ్‌కాక్ ఇన్‌గ్రామ్ కంపెనీకి మంచి పట్టుంది. యాడ్‌కాక్ ఇన్‌గ్రామ్ ఈక్విటీలో 36 శాతం కొనుగోలు చేయడం ద్వారా దక్షిణాఫ్రికాతో పాటు మిగతా ఆఫ్రికా దేశాల్లోనూ పట్టు పెంచుకునే అవకాశం ఉంటుందని నాట్కో ఫార్మా సీఈఓ, వైస్ చైర్మన్ రాజీవ్ నన్నపనేని చెప్పారు. నాట్కో ఫార్మా వంటి దిగ్గజంతో జట్టు కట్టడం తమకూ మేలు చేస్తుందని భావిస్తున్నట్టు యాడ్‌కాక్ ఇన్‌గ్రామ్ సీఈఓ ఆండ్రూ హాల్ తెలిపారు. దీని వల్ల మరింత చౌకగా తమ ఔషధాలు అందించగలుగుతామన్నారు. పైగా నాట్కో కంపెనీ 36 శాతం వాటా కోసం ఆఫర్ చేస్తున్న ధర, మార్కెట్ ధర కంటే ఎక్కువగా ఉన్నందున మైనారిటీ వాటాదారులకూ మేలు జరుగుతుందన్నారు.

## భగ్గుమంటున్న వెండి ధరలు..

## వారికి మాత్రం పండగే



ఒకప్పుడు బంగారానికి ప్రత్యామ్నాయంగా, 'పేదల బంగారం'గా మాత్రమే పేరుగాంచిన వెండి, ఇప్పుడు తన నిజమైన విలువను చాటుకుంటోంది. కోవిడ్ మహమ్మారి ప్రారంభమైన నాటి కనిష్ట స్థాయిల నుంచి వెండి ధరలు ఏకంగా 3.5 రెట్లు పెరిగి, బంగారాన్ని కూడా అధిగమించాయి. నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఈ పెరుగుదల తాత్కాలికం కాదు. దీర్ఘకాలికంగా వెండి ధరల ర్యాలీ కొనసాగే అవకాశం ఉంది. దీనికి ప్రధానంగా ఐదు కారణాలు దోహదపడుతున్నాయి. ఒకప్పుడు "పేదల బంగారం"గా పేరు పొందిన వెండి, ఇప్పుడు దూసుకుపోతోంది. కొవిడ్ కనిష్ట స్థాయిల నుంచి 3.5 రెట్లు పెరిగిన వెండి ధరల వెనుక, పెరుగుతున్న పారిశ్రామిక డిమాండ్, సరఫరా కొరత వంటి ఐదు కీలక కారణాలున్నాయి. ఆధునిక యుగంలో వెండి కేవలం నగలు, నాణేలకు మాత్రమే పరిమితం కాకుండా, ఒక కీలక పారిశ్రామిక లోహంగా మారింది. ముఖ్యంగా ఎలక్ట్రిక్ వాహనాలు, సోలార్ ప్యానెల్స్ తయారీలో వెండి విస్తృతంగా వినియోగించబడుతోంది. ప్రపంచవ్యాప్తంగా వాతావరణ మార్పులపై పెరుగుతున్న ఆందోళనలు, పునరుత్పాదక ఇంధన వనరుల పట్ల ఆసక్తి సోలార్ రంగానికి భారీ ఊతం ఇస్తున్నాయి. సోలార్ ప్యానెళ్లలో వెండి ఒక వాహకంగా ఉపయోగపడటంతో పాటు, ఈవీల్లోని అనేక ఎలక్ట్రానిక్ భాగాలలోనూ దీనిని వాడతారు. ఈ రెండు రంగాలు వేగంగా విస్తరిస్తుండటంతో, వెండికి డిమాండ్ ఊహించని విధంగా పెరుగుతోంది. వెండి ఉత్పత్తికి కొన్ని పరిమితులున్నాయి. ఇది ఎక్కువగా రాగి, సీసం, జింక్ వంటి ఇతర లోహాల తవ్వకాల సమయంలో ఉప-ఉత్పత్తిగా లభిస్తుంది. అందువల్ల, ప్రత్యేకంగా వెండి కోసం గనులను తవ్వడం తక్కువ. ప్రధాన లోహాల ఉత్పత్తి తగ్గితే, వెండి సరఫరా కూడా ప్రభావితమవుతుంది. ప్రస్తుతం ఉన్న గనుల్లో ఉత్పత్తి ఖర్చులు పెరగడం, కొత్త గనుల ఏర్పాటుకు సమయం పట్టడం సరఫరాపై ఒత్తిడిని పెంచుతున్నాయి. పెరుగుతున్న డిమాండ్‌కు తగ్గ సరఫరా లేకపోవడం వెండి ధరల పెరుగుదలకు ముఖ్య కారణం. చరిత్రలో బంగారం, వెండి ద్రవ్యోల్బణం నుంచి రక్షణ కవచాలుగా పనిచేశాయి. ద్రవ్యోల్బణం పెరిగినప్పుడు లేదా ఆర్థిక అనిశ్చితి నెలకొన్నప్పుడు, పెట్టుబడిదారులు తమ సంపదను రక్షించుకోవడానికి భౌతిక ఆస్తుల వైపు మొగ్గు చూపుతారు. వెండి తన విలువను నిలబెట్టుకోవడంలో, కొన్నిసార్లు ద్రవ్యోల్బణాన్ని మించి రాబడులను ఇవ్వడంలో సమర్థతను చూపింది. ప్రస్తుత ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో హెచ్చుతగ్గులు కొనసాగుతున్నందున, వెండి ఒక సురక్షితమైన పెట్టుబడిగా ముందుకు సాగుతోంది. గత కొన్ని సంవత్సరాలుగా సిల్వర్ ఈటీఎఫ్‌లు, వెండి కాయిన్స్, సిల్వర్ బార్స్ కొనుగోలులో రిటైల్, సంస్థాగత పెట్టుబడిదారుల ఆసక్తి బాగా పెరిగింది. పారిశ్రామిక వినియోగం, రిటైల్ వినియోగం రెండూ పెరగడం పెట్టుబడిదారులను ఆకట్టుకుంటోంది.

## అడ్డంగా బుక్కైన మింత్రా..

## రంగంలోకి దిగిన ఈడీ..?




ఈ కామర్స్ రంగంలో మింత్రా దూసుకపోతుంది. బట్టలకు సంబంధించి అమెజాన్, ఫ్లిప్ కార్ట్‌లకు గట్టి పోటీనిస్తుంది. అయితే మింత్రాపై ఈడీ కేసు నమోదు చేయడం సంచలనంగా మారింది. రూ.1,654.35 కోట్ల రూపాయల విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల నిబంధనలను ఉల్లంఘించినందుకు మింత్రా తో పాటు దాని అనుబంధ కంపెనీలు, డైరెక్టర్లపై ఈడీ కేసు నమోదు చేసింది.ప్రస్తుతం ఏదీ కొనాలన్న ఆన్‌లైన్‌లోనే. బట్టల నుంచి ప్రతి చిన్న వస్తువు వరకు ఇంట్లోనే బుక్ చేయడం కామన్‌గా మారింది. ప్రజల అవసరాలకు తగ్గట్లుగా ఇప్పటికే ఎన్నో ఈ కామర్స్ సైట్లు పుట్టుకొచ్చాయి. అమెజాన్, ఫ్లిప్ కార్ట్, మింత్రా వంటి యాప్స్ ప్రజలకు అందుబాటులో ఉన్నాయి. గత కొంత కాలంగా బట్టలకు సంబంధించి మింత్రా దూసుకపోతుంది. బట్టలు అనగానే నెటిజన్స్ ఎక్కువగా ఈ యాప్‌నే యూజ్ చేస్తున్నారు. దీంతో ఫ్లిప్ కార్ట్, అమెజాన్ వంటి వాటికి గట్టి పోటీ ఇస్తుంది. ఈ క్రమంలో మింత్రాపై ఈడీ కేసు నమోదు చేయడం చర్చనీయాంశంగా మారింది. మింత్రా ఫెమా ఉల్లంఘనలకు పాల్పడినట్లు ఈడీ ఆరోపిస్తుంది. రూ.1,654.35 కోట్ల రూపాయల విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల నిబంధనలను ఉల్లంఘించినందుకు మింత్రాతో పాటు దాని అనుబంధ కంపెనీలు, డైరెక్టర్లపై ఈడీ కేసు నమోదు చేసింది. మింత్రా డిజైన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఎఫ్‌డీఐ నిబంధనలను ఉల్లంఘించి..మల్టీ బ్రాండ్ రిటైల్ ట్రేడింగ్ నిర్వహిస్తున్నట్లు ఈడీ చెబుతోంది. విశ్వసనీయ సమాచారం ఆధారంగా బెంగళూరు జోనల్ కార్యాలయంలో కేసు నమోదు చేసినట్లు దర్యాప్తు సంస్థ తెలిపింది. హోల్‌సేల్ వ్యాపారాన్ని నిర్వహిస్తున్నామనే కారణంతో మింత్రా రూ.1654.35 కోట్ల విలువైన ఎఫ్‌డీఐని అందుకున్నట్లు ఈడీ దర్యాప్తులో తేలింది. అయితే ఎక్కువ ఉత్పత్తులను వెక్టర్ ఈ-కామర్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు మింత్రా విక్రయించింది. ఆ తర్వాత వెక్టర్ కస్టమర్లకు అమ్మింది. ఇక్కడ వెక్టర్ కూడా మింత్రా అనుబంధ సంస్థ కావడం గమనార్హం. నిబంధనల ప్రకారం.. హోల్‌సేల్ మోడల్ కింద పనిచేసే కంపెనీలు తమ వస్తువులలో 25శాతం వరకు మాత్రమే తమ అనుబంధ సంస్థలకు విక్రయించొచ్చు. మింత్రా మాత్రం తన అమ్మకాలలో 100శాతం వెక్టర్ ఇ-కామర్స్‌కు అమ్మేసింది. ఒకే గ్రూప్‌కు చెందిన సంస్థకు 100శాతం విక్రయాలు జరిపి.. మింత్రా ఫెమా నిబంధనలను ఉల్లంఘించిందని ఈడీ ఆరోపించింది. నిజానికి హోల్‌సేల్ వ్యాపారం చేసే సంస్థలు నేరుగా కస్టమర్లకు ఉత్పత్తులను అందించకూడదు. రిటైలర్లకు లేదా ఇతర వ్యాపార సంస్థలకు హోల్‌సేల్‌గా అమ్మాలి. అయితే మింత్రా మాత్రం తన అనుబంధ సంస్థ ద్వారా నేరుగా కస్టమర్లకు ఉత్పత్తులను అమ్మింది. ఇది ఫెమా ఉల్లంఘనల కిందకు వస్తుందని.. అందుకే కేసు నమోదు చేసినట్లు ఈడీ తెలిపింది. ఈ కేసుపై మాత్రం మింత్రా ఇంకా స్పందించలేదు.

# షాద్ నగర్ కు 250 టన్నుల యూరియా తక్షణమే విడుదల

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి**

ఎంపీ డీకే అరుణ సహకారంతో మార్క్ ఫెడ్ అధికారులను కలుసుకున్న పాలమూరు విష్ణు

**షాద్నగర్ 24(స్కై న్యూస్):**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి మహబూబ్ నగర్ పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణమ్మ గారి సూచన మేరకు తెలంగాణ మార్క్ ఫెడ్ జనరల్ మేనేజర్ విష్ణువర్ధన్ రావుని కలిసి షాద్ నగర్ నియోజకవర్గంలో గల యూరియా కొరత గురించి ఆయన దృష్టికి తీసుకురాగా ఆ సమస్య గురించి పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణమ్మ తమతో మాట్లాడిన విషయం తెలిపి ఎంపీ సూచన మేరకు షాద్ నగర్ నియోజకవర్గంలో విరివిగా కురుస్తున్న వర్షాన్ని దృష్టిలో ఉంచుకొని షాద్ నగర్ నియోజకవర్గ రైతులకు అదనంగా 250 టన్నుల యూరియా ఈరోజే తక్షణమే విడుదల చేయనున్నట్లు తెలిపారు. అదేవిధంగా రైతుల సమస్యలను దృష్టిలో ఉంచుకొని స్పందించిన పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణమ్మకు తెలంగాణ మార్ఖెడ్ జనరల్ మేనేజర్ విష్ణువర్ధన్ రావుకు, జిల్లా అగ్రికల్చర్ ఆఫీసర్ ఉషాతో మాట్లాడి సమస్యను పరిష్కరించిన ఎంపీకి షాద్ నగర్ నియోజకవర్గ రైతాంగం తరుపున పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు..

# అట్టహాసంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



**నాగర్ కర్నూల్ జులై 24 (స్కైన్యూస్)** బిఆర్ఎస్ రాష్ట్ర కార్యనిర్వహక అధ్యక్షులు మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలను గురువారం జిల్లా కేంద్రంలో ఆ పార్టీ శ్రేణులు అట్టహాసంగా నిర్వహించారు జిల్లా వ్యాప్తంగా ముఖ్య నేతల పిలుపుమేరకు మండల కేంద్రాలలో కేకు కట్ చేసి సేవా కార్యక్రమాలను నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి స్వగృహంలో పలువురు నాయకులు ప్రజాప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు కేకు కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షను ప్రపంచానికి చాటి రాష్ట్రాన్ని సాధించడంలో తండ్రి కెసిఆర్ కు అండగా ఉంటూ యువతను ప్రోత్సహించడం జరిగిందని అన్నారు. రాష్ట్ర మంత్రిగా ఎందరో యువతకు ఆదర్శంగా నిలవడంతో పాటు ఉపాధి అవకాశాలను పెంచే విధంగా ఐటి పారిశ్రామిక రంగాన్ని అభివృద్ధి పరచడంలో ఎంతో కృషి చేశారని కొనియాడారు యువతకు మార్గదర్శిగా రాష్ట్రాన్ని గ్లోబల్ హబ్ గా తీర్చిదిద్దడంలో కేటీఆర్ పాత్ర మరువలేనిదని అన్నారు ఈ కార్యక్రమంలో అర్థం రవి శ్రీశైలం బొడ్డు రమణ బాబురావు ముఖేష్ మన్యపు రెడ్డి వెంకట్ రాములు కృష్ణారెడ్డి జాఫర్ తోపాటు మునిసిపాలిటీ మరియు రూరల్ గ్రామాల ముఖ్య నాయకులు పాల్గొన్నారు

# వారిది విధ్వంసం.. మాది విద్యాభివృద్ధి..

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..**

**ఫరూక్ నగర్ హైస్కూల్ అభివృద్ధి నేపథ్యంలో ఎమ్మెల్యేను కలిసిన పూర్వ విద్యార్థులు..**

**తమ పాఠశాల అభివృద్ధి చేస్తున్నందుకు స్థానిక పూర్వ విద్యార్థుల కృతజ్ఞతలు..**





**షాద్నగర్ 24(స్కైన్యూస్):**గత పాలకులు విద్యను విధ్వంసం చేశారు.. ప్రభుత్వ పాఠశాలలను నిర్వీర్యం చేశారు.. మా ప్రభుత్వం విద్యాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టింది.. విద్యార్థులకు అన్ని సదుపాయాల కల్పించేందుకు చిత్తశుద్ధితో పనిచేస్తుంది.. అంటూ ఎమ్మెల్యే వేర్లపల్లి శంకర్ అన్నారు. ఫరూక్ నగర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలను అభివృద్ధి చేసేందుకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సంకల్పించిన నేపథ్యంలో పూర్వ విద్యార్థులు ఆయనను కలుసుకున్నారు. పురపాలిక పరిధిలోని 12వ వార్డుకు చెందిన వివిధ పార్టీల నాయకులు, పూర్వ విద్యార్థులు కలిసి ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహకారాన్ని కూడా అందజేస్తామని ఈ సందర్భంగా వారు తెలిపారు. సమంత తాముగా పార్టీలకు అతీతంగా ముందుకు వచ్చిన ఫోటో విద్యార్థులను ఎమ్మెల్యే ఎల్లపల్లి శంకర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చెన్నయ్య, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందేమోహన్, 12వ వార్డుకు చెందిన ఆకుల ప్రదీప్, కాంగ్రెస్ నాయకులు సయ్యద్ ఖదీర్, గంగమోని సత్యం, మేడిగ వీరేష్, నందిగామ నరసింహ, వెంకటేష్ గౌడ్, గంగమోని సత్తయ్య, బాలకృష్ణ, ప్రభాకర్, కురువ గడ్డ భాను, కడమోని గణేష్, వీరాంజనేయులు, కొక్కు సునీల్, రామాంజనేయులు, శివ, మంగలి రఘు, మంగలి శ్రీకాంత్, కుమ్మరి రవితేజ, కుమ్మరి శ్రావణ్, గంగ్రాతి సాయి, శ్రీకాంత్, కమ్మరి మహేష్, కమ్మరి రంజిత్, కడమోని యాదగిరి తదితరులు పాల్గొన్నారు..

# భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



**నాగర్ కర్నూల్ జులై 24( స్కైన్యూస్)** రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ను కలిసి వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు హనుమాన్లు మాట్లాడుతూ ఎందరో విద్యార్థులకు అనేక కష్టనష్టాలను ఎదుర్కొని మధ్యాహ్న భోజనాన్ని సమకూరుస్తున్న తమ సమస్యలను కేంద్ర ప్రభుత్వం పట్టించుకోని వెంటనే పరిష్కరించాలని కోరారు. కనీస వసతులు లేకపోయినా సకాలంలో విద్యార్థులకు మెరుగైన పౌష్టికాహారాన్ని అందించడంలో తాము చేస్తున్న పాత్రను గుర్తించాలని జీతాలను పెంచాలని కోరారు ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బాబాయ్ కార్యదర్శి అబ్దుల్ అమీర్ ఖాన్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు మంజుల ఉపాధ్యక్షులు సంతోష్ గొట్టే కార్యదర్శి గంగన్న నాయకులు భారతమ్మ విజయమ్మ సుల్తానమ్మ వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# ఎస్ సి హాస్టల్ విద్యార్థులకు టేక్ రెంట్ హెల్త్ చెకప్:మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శిరీష



**చిన్న చింతకుంట జులై 24 (స్కై న్యూస్):** చిన్నచింతకుంట ఎస్సి హాస్టల్ లో విద్యార్థులకు గురువారం హెల్త్ క్యాప్ నిర్వహించబడింది 85 మంది విద్యార్థులలో 46 విద్యార్థులకు టేక్ రెంటు హెల్త్ చెకప్ చేయబడింది. ఈ కార్యక్రమంలో పి హెచ్ ఎన్ శోభారాణి ఏఎన్ఎం పద్మావతి ఎస్సీ హాస్టల్ వార్డెన్ విజయ్ కుమార్ తో పాటు విద్యార్థులు హాస్టల్ వర్కర్స్ పాల్గొన్నారు.

# ఉపాధి మార్గదర్శకుడు... మాజీ మంత్రి కేటీఆర్

**మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్**

**షాద్ నగర్ ఘనంగా మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు**

**సర్కార్ దావాఖానలో పండ్లు, బ్రెడ్లు పంపిణీ**

**పార్టీ కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి సంబరాలు**


**జానంపేట భవాని మాత దేవాలయంలో ప్రత్యేక పూజలు**

**సోలిపూర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు జన్మదిన కానుకల పంపిణీ**

**జన్మదిన వేడుకలకు పెద్ద సంఖ్యలో తరలివచ్చిన పార్టీ శ్రేణులు**



**షాద్నగర్ 24(స్కైన్యూస్):**స్వరాష్ట్రంలో ఉపాధి అవకాశాలను మెరుగుపరచడంతో పాటు ఉపాధి రంగానికి మార్గదర్శకులుగా నిలిచిన గొప్ప మేధావి, ఉపాధి సృష్టికర్త మాజీ మంత్రి కేటీఆర్ అని మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ కొనియాడారు. గురువారం షాద్ నగర్ పట్టణంలోని సర్కార్ దవాఖాన ఆవరణలో నిర్వహించిన మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు ఆయన పాల్గొని మాట్లాడారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ యువత ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లే పరిస్థితి ఉండేదని, స్వరాష్ట్రం సాధించుకున్న అనంతరం, మాజీ సీఎం కేసీఆర్ నాయకత్వంలో మాజీ మంత్రి కేటీఆర్ ఎన్నో పరిశ్రమలకు పురుడు పోసి వేలాది మంది యువతకు ఉపాధిని కల్పించిన ఘనుడని ఈ సందర్భంగా పేర్కొన్నారు. దేశంలోనే హైదరాబాద్ ఐటీ రంగంలో మొదటి స్థానంలో నిలిచిందంటే అందుకు ప్రధానకారకులు కేటీఆర్ అనే విషయం ప్రతి ఐటీ నిపుణుడికి తెలుసని చెప్పారు. పార్టీ శ్రేణులను సైతం



ఎప్పటికప్పుడు చైతన్య పరుస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరును ఎండగడుతూ ప్రజల పక్షాన నిలుస్తున్నారని చెప్పారు. కేటీఆర్ ఇలాంటి వ్యక్తి తెలంగాణ ప్రజలకు ఎంతో అవసరమని, ఆయన పనితీరు నేటితరం యువతకు, రాజకీయ నాయకులకు ఆదర్శనీయమని కొనియాడారు. ఇందులో భాగంగానే సర్కారు దవాఖానాలో రోగులకు పండ్లు, బ్రెడ్లను పంపిణీ చేశారు. దవఖాన ఆవరణలో పార్టీ శ్రేణుల మధ్య కేకులు కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. జానంపేట భవాని మాత దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. సోలిపూర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు జన్మదిన కానుకలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ మాజీ వైస్ చైర్మన్ ఈట గణేష్, మున్సిపల్ మాజీ చైర్మన్ నరేందర్, బీఆర్ఎస్ అధ్యక్షులు నటరాజ్, లక్ష్మణ్ నాయక్, ప్రధాన కార్యదర్శులు వీరేశం, రవి యాదవ్, సీనియర్ నాయకులు కడెంపెల్లి శ్రీనివాస్ గౌడ్, నక్కల వెంకటేష్ గౌడ్, మన్నె నారాయణ, లక్ష్మీనరసింహా రెడ్డి, జిల్లెల వెంకటరెడ్డి, ఎమ్మె సత్యనారాయణ, వెంకట్ రెడ్డి, వెంకటేష్ గౌడ్, మాజీ కౌన్సిలర్లు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, బీఆర్ఎస్ శ్రేణులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యంతో ఎదగాలి

**జోగులాంబ గద్వాల, జూలై 24 (స్కై న్యూస్):**ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యంతో చదువుతూ అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ అన్నారు.గురువారం గద్వాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో హెల్పింగ్ హ్యాండ్స్ చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,విద్యార్థులు చదువుపై నిబద్ధతతో శ్రద్ధ చూపితే ఏ లక్ష్యమైనా చేరుకోవచ్చని అన్నారు.విద్యార్థులు ఉపాధ్యాయులు,తల్లిదండ్రుల మాటలను పాటిస్తూ క్రమశిక్షణతో కష్టపడి చదివితే,ఉన్నత స్థాయికి చేరగలరని అన్నారు.ఒక చిన్న గ్రామం నుంచి చదువుతోనే ఐఏఎస్ స్థాయికి చేరినట్టు పేర్కొంటూ,ఎక్కడి నుంచి వచ్చామన్నది కాదు ర కన్న కలలను కృషితో విజయాన్ని సాధించాలన్నారు. గతేడాది రాష్ట్రంలో 32వ స్థానంలో ఉన్న గద్వాల జిల్లా,ఈ సంవత్సరం 26వ స్థానానికి చేరి 10.36% మెరుగుదల సాధించినట్లు తెలిపారు.పదవ తరగతి విద్య భవిష్యత్తుకి పునాది కనుక ఇప్పుడే దృష్టి పెట్టాలని, ఎంతసేపు చదువుతామన్నది కాదు,ఎంత శ్రద్ధగా చదువుతున్నామన్నదే ముఖ్యమనీ స్పష్టం చేశారు.విద్యార్థుల ఫలితాలు మెరుగుపడేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి వారం జిల్లాలో పాఠశాలలను క్షేత్రస్థాయిలో సందర్శించి, విద్యార్థులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి అవసరాలను తెలుసుకొని, విద్యారంగంలో వారు ముందుకు సాగేందుకు నిరంతరం తగిన చర్యలు తీసుకుతుంటామని తెలిపారు.ఈ ప్రభుత్వ పాఠశాలలో ఉన్న మరుగుదొడ్లు, భవనాల సమస్యలను త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ ఏడాది కనీసం 90 శాతంపై మార్కులతో 20 మందిపై విద్యార్థులు ఉత్తీర్ణులు కావాలని లక్ష్యంగా పెట్టుకోవాలన్నారు. మంచి ఫలితాలు సాధించిన వారిని స్వాతంత్ర్య దినోత్సవం,గణతంత్ర దినోత్సవాల సందర్భంగా ఘనంగా కలెక్టరేట్ లో సత్కరిస్తామని అన్నారు.1933లో స్థాపితమైన ఈ పాఠశాల,2033 నాటికి వందేళ్లు పూర్తవుతుందన్నారు.ఇక్కడి నుంచే ఎస్బీఐ ఛైర్మన్ వంటి గొప్ప వ్యక్తులు ఎదిగినట్లు గుర్తుచేస్తూ, ప్రస్తుతం చదువుతున్న విద్యార్థులు కూడా భవిష్యత్తులో గొప్ప స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.చదువుతో పాటు శారీరక ఆరోగ్యం కూడా అవసరమని,విద్యార్థులు ప్రతి రోజు వ్యాయామం చేయాలని సూచించారు. తల్లిదండ్రుల కృషిని వృథా చేయకుండా చదువుపై పూర్తిగా దృష్టి పెట్టాలని,ప్రతి



విద్యార్థి రోల్ మోడల్గా ఎదగాలని కలెక్టర్ హితబోధ చేశారు. పదవ తరగతి విద్యార్థుల కోసం లాంగ్వేజ్ మెటీరియల్ రూపొందించి అందించిన హెల్పింగ్ హాండ్స్ కలెక్టర్ హర్షం వ్యక్తం చేసి,ట్రస్ట్ చైర్మన్ రత్నసింహారెడ్డిని అభినందించారు. ఈ మెటీరియల్ను ఉపయోగించి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హ్యాండ్స్ చారిటీ ట్రస్ట్ చైర్మన్ రత్న సింహ రెడ్డి,మండల విద్యాధికారి శ్రీనివాసులు గౌడ్, ప్రధానోపాధ్యాయులు రేణుక దేవి, ట్రస్ట్ సభ్యులు,ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం పరిమళించే.. పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి ఔదార్యం

**కేటీఆర్ జన్మదిన సందర్భంగా తల సేమియా బాధితులకు రూ. 3 లక్షల చెక్కు అందజేత**

**ఎమ్మెల్సీ నవీన్ రెడ్డిని అభినందించిన కేటీఆర్**

**సామాజిక సేవలను ఉధృతం చేయాలని కేటీఆర్ పిలుపు**

**ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డిని అభినందించిన కేటీఆర్, మాజీ ఎంపీ కవిత**

**తెలంగాణ మార్గదర్శి కేటీఆర్ - ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి**



**షాద్నగర్ 24(స్కైన్యూస్):**ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న అని ఈ విషయంలో పాలమూరు ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి నిరూపించారని, తల సేమియాతో బాధపడుతున్న వ్యాధిగ్రస్తుల సహాయార్థం తన జన్మదినాన్ని పురస్కరించుకొని మూడు లక్షల రూపాయలు చెక్కు తన చేతుల ద్వారా అందజేయడం ఎంతో సంతోషంగా ఉందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే. తారకమరామారావు (కేటీఆర్) అభినందించారు. బిఆర్ఎస్ అధినేత కేటీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని హైదరాబాద్ లో జరిగిన జన్మదిన వేడుకలకు మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి ప్రత్యేకంగా హాజరయ్యారు. కేటీఆర్ చేతుల మీదుగా 3లక్షల చెక్కును ఎమ్మెల్సి నవీన్ రెడ్డి తల సేమియా వ్యాధిగ్రస్తులకు చెక్కును అందజేశారు. మహబూబాబాద్ మాజీ ఎంపీ మాలోతు కవిత తదితరులు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి వెంట ఉన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. ఎమ్మెల్సి నవీన్ రెడ్డిని అభినందిస్తు ఇలాంటి సామాజిక సేవ కార్యక్రమాలు ఎంతో సంతృప్తిని ఇస్తాయని ఆయన పేర్కొన్నారు. తల సేమియా వ్యాధిగ్రస్తులను సామాజికంగా ప్రతి ఒక్కరు ఏదో ఒక విధంగా ఆదుకోవాల్సిన అవసరం ఉందని కేటీఆర్ సూచించారు. తన జన్మదినం సందర్భంగా పెద్ద ఎత్తున సామాజిక సేవ కార్యక్రమాలు ఆర్థికంగా ఇతర రూపకంగా చేపట్టిన అభిమానులకు పార్టీ ప్రజాప్రతినిధులకు అందరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన సందర్భంగా తలసేమియా వ్యాధితో బాధపడుతున్న వ్యాధి గ్రస్థులకు వైద్య సహాయర్థం ఉమ్మడి పాలమూరు జిల్లా తరఫున 3 లక్షల ఆర్థిక సాయాన్ని చెక్కు ద్వారా కేటీఆర్ చేతుల మీదుగా అందజేయడం ఎంతో సంతోషాన్ని కలిగిస్తుందని ఆయన తెలిపారు. ఇలాంటి పుట్టినరోజులు కేటీఆర్ ఎన్నో జరుపుకోవాలని రాష్ట్రానికి మార్గదర్శక నిలవాలని తెలంగాణ అభివృద్ధి విషయంలో ఒక దిక్సూచిగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. రాబోయేది తెలంగాణలో బిఆర్ఎస్ ప్రభుత్వమేనని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ కవిత నవీన్ కుమార్ రెడ్డిని అభినందించారు..

# శనివారం దిశా సర్వసభ్య సమావేశం

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**




**కొత్తగూడెం జూలై 24 (స్కై న్యూస్ ):**శనివారం 26వ తేదీన మధ్యాహ్నం మూడు గంటలకు ఐ డి ఓ సి కార్యాలయంలో దిశా కమిటీ సమావేశం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘురామ రెడ్డి అధ్యక్షతన జరగనున్న ఈ సమావేశానికి కో చైర్మన్ మెహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్ ,జడ్పీ చైర్మన్, శాసనమండలి, శాసనసభ్యులు, దిశా కమిటీ సభ్యులు అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొననున్నారని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ యొక్క సమావేశంలో అన్ని శాఖల అధికారులు తమ శాఖలలో చేపడుతున్న పనుల పై నివేదికలతో సమావేశానికి హాజరు కావాలని అధికారులను ఆదేశించారు.

# కొట్టి ఆధ్వర్యంలో కేటీఆర్ పుట్టినరోజు వేడుకలు



**లక్ష్మీదేవి పల్లి జూలై 24 (స్కై న్యూస్ ):**బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పుట్టినరోజు సందర్భంగా జిల్లా పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు, పిలుపు మేరకు నియోజకవర్గం ఇంచార్జ్ వనమా వెంకటేశ్వరావు నాయకత్వంలో కొట్టి వెంకటేశ్వరావు ఆధ్వర్యంలో ఘనంగా కె టి ఆర్ జన్మదిన వేడుకల సందర్భంగా లక్ష్మీదేవిపల్లి మండలం కేంద్రం లో గల శ్రీ దాస్ ఆంజనేయ స్వామి సన్నిధిలో పూజ కార్యక్రమం నిర్వహించి,అనంతరం మండలం కేంద్రంలో కేక్ కట్ చేసి, కొత్తగూడెం ప్రభుత్వ హాస్పిటల్ నందు పాలు పండ్లు బ్రేడ్ పంపిణీ చేయడం జరిగింది,అనాధ ఆశ్రమంలో వృద్దులు సమక్షంలో కేక్ కటింగ్ చేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో కొత్తగూడెం మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ దాము లక్ష్మీదేవిపల్లి బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నరు.

# ఆత్మకూర్ లో మాజీ మంత్రి కేటీఆర్ బర్డే ఘనంగా నిర్వహించారు



**దేవరకద్ర, ఆత్మకూర్ జులై 24 (స్కై న్యూస్):** భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి వర్యులు కేటీఆర్ పుట్టినరోజు సందర్భంగా మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి గారి అదేశానుసరంగా బి.ఆర్.యెస్ పార్టీ మండల అధ్యక్షులు రవి కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో ఆత్మకూరు మండలంలోని స్థానిక గెస్ట్ హౌస్ లో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియచేసిన ఆత్మకూరు మండల మరియు మున్సిపల్ బి.ఆర్.యెస్ నాయకులు కార్యకర్తలు కేకులను కట్ చేసి ఒకరినొకరు తినిపించుకొని సంబరాలు చేసుకున్నారు.

# కాంపెల్లి కనకేష్ పటేల్, మంతపురి రాజు గౌడ్ ల ఆధ్వర్యంలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

పాల్వంచ జూలై 24 (స్త్రైన్యూస్ ):బిఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు, సిరిసిల్ల శాసనసభ్యులు, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలను పాల్వంచ కో-ఆపరేటివ్ సొసైటీ ఉపాధ్యక్షులు కాంపెల్లి కనకేష్ పటేల్, పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షులు మంతపురి రాజుగౌడ్ ల ఆధ్వర్యంలో పాల్వంచలోని పూర్వ హైస్కూల్ ప్రాంగణంలో పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రి నందు ఘనంగా నిర్వహించి కేకులు కట్ చేసి కేటీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపినారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు బ్రెడ్డు, పండ్లు పంపిణీ చేసినారు. ఈ సందర్భంగా కాంపెల్లి కనకేష్ పటేల్, మంతపురి రాజు గౌడ్ లు మాట్లాడుతూ కేటీఆర్ రాజకీయాల్లోకి వచ్చినప్పుడు నుండి బిఆర్ఎస్ పార్టీలో కీలకంగా వ్యవహరిస్తూ కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడంలో ఆయనకు వెన్నంటి ఉండి నిత్యం అలుపెరుగని ఉద్యమాలు చేస్తూ తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలకంగా వ్యవహరించారని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొమ్మిదిన్నర సంవత్సరాలు మున్సిపల్ శాఖ ఐటీ శాఖల మంత్రిగా పనిచేసి దేశంలోనే తెలంగాణను ఐటీ రంగంలో అగ్ర భాగాన నిలబెట్టారని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ఎన్నికల్లో వాగ్దానం చేసినటువంటి 6 గ్యారంటీలు, 420 హామీలను 20 నెలలు గడిచిన అమలు చేయకపోవడంతో నిత్యం ప్రజాక్షేత్రంలో



నిలదీస్తూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ప్రతిక్షణం పోరాటం చేస్తూ కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి, మంత్రులకు నిద్ర లేకుండా చేస్తున్నారని ఒకపక్క కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని పోరాటం చేస్తూ మరోపక్క బిఆర్ఎస్ పార్టీని బలోపేతం చేస్తూ బిఆర్ఎస్ నాయకులకు కార్యకర్తలకు దిశా, నిర్దేశం చేస్తూ పార్టీని ముందుకు తీసుకెళుతున్నారని, రాబోయే సార్వత్రిక ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ విజయం కోసం తీవ్రంగా కృషి చేస్తున్నారని, కెటిఆర్ పట్టుదల, కార్య దక్షత చూసి బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు ఆయనను అనుసరించాలని, 2028 లో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, పార్టీని అధికారంలోకి తెచ్చే వరకు ఆయన విశ్రమించరని,



ఆయనతోపాటు మనమందరము కలిసి నడవాలని, రాబోయే రోజుల్లో కేటీఆర్ ఇంకా ఉన్నతమైన స్థానంలో ఉండి ఇంకా అత్యున్నతమైన పదవులు పొందాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మల్లెల రవిచంద్ర, కాలేరు సింధు తపస్వి, జూపల్లి దుర్గాప్రసాద్, సంగ్రోత్ రంజిత్, మారుముళ్ళ కిరణ్, ఉప్పెర్ల పుల్లారావు, కాంపాటి ప్రసాద్, కొట్టె రాఘవేంద్ర (రవి), పూజల ప్రసాద్, ఆలకుంట శోభన్, కుమ్మరి కుంట్ల వినోద్, పోసారపు అరుణ్, కాలేరు అఖిల్ మహర్షి, దరిమెళ్ళ మురళీకృష్ణ, నయీమ్, అబ్దుల్, మధు, యశ్వంత్, గిరి, భార్గవ్, సాయిరాం, ఉమామహేష్, నాగ, వంశీ, హుస్సేన్, జంపన్న, యూనస్ తదితరులు పాల్గొన్నారు.

# బాక్సింగ్ క్రీడాకారులకు టీ-షర్టుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే

భద్రాద్రి కొత్తగూడెం, జూలై 24 (స్త్రైన్యూస్ ):రాష్ట్ర స్థాయి అండర్-14 బాక్సింగ్ స్టేట్ మీట్ ఈ నెల 25, 26, 27 తేదీలలో హైదరాబాద్ ఠేకేపేట్ గ్రౌండ్ లో జరుగనున్నది. ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బాక్సింగ్ క్రీడాకారులకు ప్రోత్సాహం కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించబడింది. ఈ



కార్యక్రమంలో ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు చేతుల మీదుగా బాక్సింగ్ క్రీడాకారులకు టీ-షర్టులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత క్రీడలవైపు మొగ్గుచూపడం అభినందనీయం. ఇటువంటి కార్యక్రమాలు వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు, రాష్ట్రం తరఫున గర్వంగా నిలిచే ప్రతిభను వెలికితీస్తాయి,అని పేర్కొన్నారు.ఈ సందర్భంగా జిల్లా యువజన క్రీడా కార్యాలయం అధికారి పరంధామ రెడ్డి గారు మాట్లాడుతూ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన క్రీడాకారులు రాష్ట్ర స్థాయిలో ప్రాతినిధ్యం వహించడానికి సిద్ధమవుతుండటం గర్వకారణం. వారిని ప్రోత్సహించేందుకు తీసుకుంటున్న చర్యలు మరింత మంచి ఫలితాలను ఇస్తాయి," అని అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి షాబీర్ పాషా, వాసిరెడ్డి మురళి, తోట రాజు, జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ సెక్రటరీ మట్టపర్తి రమేష్, కోచ్ ఆర్. శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వంలో దశలవారీగా అభివృద్ధి పనులు

**మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ సలహాలు అవసరం లేదు**

**కాంగ్రెస్ సీనియర్ నాయకుడు వినోద్‌కుమార్**



మహబూబ్ నగర్, జూలై 24(స్త్రైన్యూస్):ప్రజా ప్రభుత్వంలో ఉమ్మడి జిల్లాలోని 14 అసెంబ్లీ నియోజకవర్గాల్లో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి ఎన్.వినోద్‌కుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తన హయాంలో మినీ ట్యాంక్‌బండ్ పనులు, అండర్ డ్రైనేజీ కోసం రూ.250 కోట్లు తెచ్చిన, మన్యంకొండ వద్ద రోప్‌వే కోసం టెండర్లు అయ్యాయని మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఎన్నికల సమయంలో జేఎన్‌టీయూ వచ్చిందని హడావిడి చేశారని, మరి ఆ జీవో ఎక్కడుందని ప్రశ్నించారు. ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి నేతృత్వంలో పీయూకు లా, ఇంజనీరింగ్ కళాశాలలు మంజూరు అయ్యాయని, యూనివర్సిటీ అభివృద్ధికి రూ.100 కోట్లు తీసుకురావడం జరిగిందన్నారు. మాజీ మంత్రి హయాంలో కేవలం శిలాఫలకాలకే పరిమితమయ్యారని, కాని కాంగ్రెస్ ప్రభుత్వం దశలవారీగా అభివృద్ధి పనులు చేస్తున్నట్లు తెలిపారు. మాజీ మంత్రి సలహాలు, సూచనలు మా ప్రభుత్వానికి అవసరం లేదన్నారు. మరో సీనియర్ నాయకుడు ఎన్‌పీ.వెంకటేశ్ మాట్లాడుతూ బీసీల గురించి మాట్లాడే అర్హత మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌కు లేదని విమర్శించారు. వైఎస్ఆర్ హయాంలో 34 శాతం బీసీ రిజర్వేషన్లు ఉంటే కేసీఆర్ వచ్చిన తర్వాత 23 శాతం చేసినప్పుడు మీరు ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన చేపట్టి 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని నిర్ణయించడం జరిగిందన్నారు. మాజీ మంత్రి మాటలకు ప్రజలు నవ్వుకుంటున్నారని ఎద్దేవాచేశారు. మున్సిపల్ మాజీ చైర్మన్ ఆనంద్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే నాయకత్వంలో కార్పొరేషన్‌లోని అన్ని వార్డుల్లో అభివృద్ధి పనులు జరుగుతున్నట్లు తెలిపారు. రానున్న ఎన్నికల దృష్టిలో పెట్టుకొని మాజీ మంత్రి రాజకీయ లబ్ధికోసం కోసం మాట్లాడుతున్నారని ఆరోపించారు. సమావేశంలో ముడా చైర్మన్ లక్ష్మణ్‌యాదవ్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, మీడియాసెల్ కన్వీనర్ సీజే బెనహర్, నాయకులు అజ్మత్‌అలీ, ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం ఏరియాలో WPS & GA వార్షికోత్సవం

కొత్తగూడెం ఏరియాలోని ఆర్‌సిఓఏ క్లబ్ నందు తేదీ.23.07.2025 (బుధవారం)న సాయంత్రం 07.00 గంటలకు %ప్లా ఆ ఈూ% వార్షికోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు గారు ముఖ్య అతిధిగా విచ్చేసారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన కార్యక్రమమును నిర్వహించారు, అనంతరం ఈ ఆర్థిక సంవత్సరం 2024-25 లో నిర్వహించిన వివిధ ఆటల పోటీల ఆన్యువల్ రిపోర్ట్ (వార్షిక) ను తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా జిఎం గారు మాట్లాడుతూ"%" కార్మికులు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి, మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో దోహదపడతాయని అన్నారు. కార్మికులలో టీమ్ స్పిరిట్ పెంపొందించడానికి క్రీడలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ఈ టీమ్ స్పిరిట్ తో బొగ్గు ఉత్పత్తి మరియు రక్షణలో కూడా మెరుగుదల ఉందని అన్నారు. సింగరేణిలో అధిక సంఖ్యలో యువ రక్తం ఉందని, క్రీడలపై ఆసక్తి చూపించే విధంగా కార్మికులు క్రీడలు ఆడేలా వెటరన్ క్రీడాకారులు మరియు కో-ఆర్డినేటర్ లు ప్రోత్సహించాలని సూచించారు. క్రీడాకారులందరూ క్రీడా స్ఫూర్తితో ఆటలు ఆడాలని, కొత్తగూడెం ఏరియాకి కంపెనీ లెవెల్ లో అధిక సంఖ్యలో బహుమతులు గెలిచి, కోల్ ఇండియాలో కొత్తగూడెం ఏరియా ప్రతిభ కనబరిచినందుకు అభినందించారు. డిపార్ట్మెంటల్ క్రీడలు మరియు ఆటలు పరదర్శకంగా మరియు విజయవంతంగా



నిర్వహించినందుకు సంబంధించిన అధికారులకు మరియు డబల్యూపిఎస్%ఆ%జిఏ టీమ్ సభ్యులను అభినందించారు. అనంతరం కోల్ ఇండియా లో బాడీ బిల్డింగ్ విభాగంలో పాల్గొని గోల్డ్ మెడల్స్ సాధించి మిస్టర్. కోల్ ఇండియాగా ఎంపికైన ఎం. రామకృష్ణ, అసిస్టెంట్ ఫైర్మెన్, జేవిఆర్ ఓ.సి. %××% అలాగే ఈ.సుష్మా రాణి, జూనియర్ అసిస్టెంట్, ఎస్టేట్ డిపార్ట్మెంట్ 100 మీటర్స్, లాంగ్ జంప్, ట్రిపుల్ జంప్ పోటీలలో సిల్వర్ మెడల్స్ అలాగే 4%ఇ%100 రిలే పోటీలలో కాంస్య మెడల్ కలిపి మొత్తం 4 మెడల్స్ సాధించినందుకు అలాగే పబ్లిక్ సెక్టార్ నందు అథ్లెటిక్ విభాగంలో పాల్గొనందుకు పి.పవన్ కుమార్ లను శాలువాతో సత్కరించి చెక్కులను అందించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. అదేవిధంగా డిపార్ట్మెంటల్



క్రీడలలో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతుల ప్రధాన కార్యక్రమం జరిగింది. అనంతరం సేవా సభ్యులకు, సాంస్కృతిక కార్యక్రమాలలో పిల్లలకు మరియు అధికారులకు బహుమతులను బహూకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిఎం గారితో పాటు కొత్తగూడెం ఏరియా ఏఐటియుసి యూనియన్ అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రెటరీ జక్కుల గట్టయ్య, ఐఎన్‌టియుసి యూనియన్ వైస్ ప్రెసిడెంట్ ఎండి. రజాక్, డిజిఎం (పర్సనల్) జీ.వి. మోహన్ రావు, అధికారులు కరీముల్లా, అభిలాష్, ఖలీల్ అహ్మద్, షేక్. షకీల్, స్పోర్ట్స్ కో ఆర్డినేటర్ జె. రాంబాబు, జనరల్ కెప్టెన్ కె. నాగమోహన్, మరియు స్పోర్ట్స్ మెంబర్స్ సిహెచ్. సాగర్, కె. శ్రీనివాస రెడ్డి, ఎన్.వెంకటేశ్వర్లు, ఏ. మహేష్ ఇతర క్రీడాకారులు పాల్గొన్నారు.

# వారిది విధ్వంసం.. మాది విద్యాభివృద్ధి..

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..**

**ఫరూక్ నగర్ హైస్కూల్ అభివృద్ధి నేపథ్యంలో ఎమ్మెల్యేను కలిసిన పూర్వ విద్యార్థులు..**

**తమ పాఠశాల అభివృద్ధి చేస్తున్నందుకు స్థానిక పూర్వ విద్యార్థుల కృతజ్ఞతలు..**

షాద్నగర్ 24(స్త్రైన్యూస్):గత పాలకులు విద్యను విధ్వంసం చేశారు.. ప్రభుత్వ పాఠశాలలను నిర్వీర్యం చేశారు.. మా ప్రభుత్వం విద్యాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టింది.. విద్యార్థులకు అన్ని సదుపాయాల కల్పించేందుకు చిత్తశుద్ధితో పనిచేస్తుంది.. అంటూ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ఫరూక్ నగర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలను అభివృద్ధి చేసేందుకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సంకల్పించిన నేపథ్యంలో పూర్వ విద్యార్థులు ఆయనను కలుసుకున్నారు. పురపాలిక పరిధిలోని 12వ వార్డుకు చెందిన వివిధ పార్టీల నాయకులు, పూర్వ విద్యార్థులు కలిసి ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహకారాన్ని కూడా అందజేస్తామని ఈ సందర్భంగా వారు తెలిపారు. సమంత తామూగా పార్టీలకు అతీతంగా ముందుకు వచ్చిన ఫోటో విద్యార్థులను ఎమ్మెల్యే ఎల్లపల్లి శంకర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ



అధ్యక్షుడు చెన్నయ్య, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందేమోహన్, 12వ వార్డుకు చెందిన ఆకుల ప్రదీప్, కాంగ్రెస్ నాయకులు సయ్యద్ ఖదీర్, గంగమోని



సత్యం, మేడిగ వీరేష్, నందిగామ నరసింహ, వెంకటేష్ గౌడ్, గంగమోని సత్తయ్య, బాలకృష్ణ, ప్రభాకర్, కురువ గడ్డ భాను, కడమోని గణేష్, వీరాంజనేయులు, కొమ్ము సునీల్, రామాంజనేయులు, శివ, మంగలి రఘు, మంగలి శ్రీకాంత్, కుమ్మరి రవితేజ, కుమ్మరి శ్రావణ్, గంద్రాతి సాయి, శ్రీకాంత్, కమ్మరి మహేష్, కమ్మరి రంజిత్, కడమోని యాదగిరి తదితరులు పాల్గొన్నారు..

# జన హృదయాల్లో కొలువైన నాయకుడు కేటీఆర్..

చిన్న చింతకుంట జూలై 24 (స్త్రైన్యూస్):అనునిత్యం పేదలకు పరితపించే శ్రామికుడు కల్వకుంట్ల రామన్న హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు అని చిన్నచింతకుంట బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కోట రామ్ అన్నారు. చిన్న చింతకుంట మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులకు ప్రజాప్రతినిధులకు కార్యకర్తలకు శు



భాకాంక్షలు అని తెలిపారు. అనంతరం నాయకులు కేటీఆర్ జన్మదిన కేకును కట్ చేసి ఒకరికొకరు తినిపించుకుని ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచుల మోహన్ గౌడ్, శివశంకర్ గౌడ్, మండల నాయకులు మల్లెల బాలరాజు,వడ్డేమాన్ గ్రామ అధ్యక్షులు సాయిలు,మహిమూద్, అమ్మాపూర్ గ్రామ అధ్యక్షులు బాలరాం,లాల్‌కోట లక్ష్మణ్,మండల యూత్ ప్రధాన కార్యదర్శి కురుమూర్తి, మండల యూత్ ఉపాధ్యక్షులు రియాజ్,అశోక్,రాకేష్, విష్ణు మండల నాయకులు,గ్రామ నాయకులు, ఆల యువసేన యువకులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే ని మర్యాదపూర్వకంగా కలిసి డ్రగ్ ఇన్స్పెక్టర్...



జోగులాంబ గద్వాల,జులై24(స్త్రైన్యూస్):గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నందు గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ని జిల్లా నూతన డ్రగ్ ఇన్స్పెక్టర్ జి. విజయ్ కుమార్ గారు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా సత్కరించారు.

# కోడిగుడ్లు సరఫరా చేయాలి

జోగులాంబ గద్వాల, జూలై 24 (స్త్రైన్యూస్):జిల్లాలోని సంక్షేమ వసతి గృహలు, అంగన్వాడీ కేంద్రాలు,రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలలకు ఆగ్మార్క్ నియమాల ప్రకారం కోడిగుడ్ల సరఫరా చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ్ రావు తెలిపారు.గురువారం ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్ నందు కోడి గుడ్ల కొనుగోలుకు జిల్లా స్థాయి టెండర్ ప్రీ-బిడ్ సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో అంగన్వాడీలు,రెసిడెన్షియల్ పాఠశాలలు, హాస్టల్స్ వంటి సంస్థలకు (మధ్యాహ్న భోజన పథకం మినహా) ఒక సంవత్సరం పాటు గుడ్ల సరఫరా కోసం టెండర్ ప్రక్రియ నిర్వహించబడుతుందని తెలిపారు. 2025-26 విద్యా సంవత్సరంలో అవసరమయ్యే 1 కోట్ల 34లక్షల 16వేల 862 గుడ్లను సరఫరా చేసేందుకు ఆన్లైన్ ద్వారా టెండర్లు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు.ఈ నెల 22 నుండి 30 తేదీ సాయంత్రం 5 గంటల వరకు బిడ్ డాక్యుమెంట్లను డౌన్లోడ్ చేసుకుని అంతర్జాలంలో బిడ్లను సమర్పించాల్సి ఉంటుందన్నారు.సమర్పించిన బిడ్ హార్డ్ కాపీలను జూలై 30 తేదీ సాయంత్రం 5 గంటలలోగా ఐడీఓసీ, హాల్ ఎఫ్-8నస్న సంక్షేమ శాఖ కార్యాలయంలో



సమర్పించాలన్నారు.జూలై 31 మధ్యాహ్నం 3:000 గంటలకు టెక్నికల్ బిడ్లను తెరవడం జరుగుతుందని,ఆగస్టు 1 ఉదయం 11:00 గంటలకు ధరల బిడ్ తెరవడం జరుగుతుందని తెలిపారు.పౌల్ట్రీ రంగంలో అనుభవం ఉన్న తెలంగాణ రైతులకే ఈ టెండర్కు అర్హులని, ఆగ్మార్క్,ఎఫ్.ఎస్.ఎస్.ఏ.ఐ, ఐ.ఎస్.ఓ 22000:2018 సర్టిఫికెట్లు తప్పనిసరిగా ఉండాలని అన్నారు.గడిచిన 3 సంవత్సరాలలో కనీసం ఒక్క ఏడాది ?15 కోట్ల గుడ్ల సరఫరా అనుభవం ఉండాలని,ప్రతి సంవత్సరం ?4 కోట్ల టర్నోవర్, 40% ఉత్పత్తి స్వంతంగా ఉండాలన్నారు.గరిష్ఠంగా 8 జిల్లాలకు దరఖాస్తు చేయవచ్చని, టెండర్ ప్రక్రియ పారదర్శకంగా ఉంటుందని దరఖాస్తులు %ప్రజూ:%/వటంపతీ.వశ్రీఅన్తుయిఖు.ప్రశీజ.అఅ% ద్వారా డిజిటల్ సంతకంతో సమర్పించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి నిశిత,డీఈబ్ల్యూఓ, సునంద విద్యాశాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే గండ్ర దంపతులు...

## బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఘనంగా బర్త్ డే వేడుకలు.

## రక్తదానం చేసిన మాజీ ఎమ్మెల్యే గండ్ర.

**జయశంకర్ భూపాలపల్లి:**తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి, భారత రాష్ట్ర సమితి పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఏమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకను భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి మరియు వరంగల్ జిల్లా జడ్పీ మాజీ ఛైర్పర్సన్ %ఁ% భూపాలపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు గండ్ర జ్యోతి గురువారం భూపాలపల్లి లో ఘనంగా నిర్వహించారు.భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు ఏర్పాటు చేసిన పుట్టిన రోజు వేడుకల్లో పాల్గొన్ని రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి, మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి రక్తం దానంచేసి, అనంతరం కేక్ కట్ చేసి, కేటీఆర్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియచేశారు.అనంతరం గండ్ర జ్యోతి బిఆర్ఎస్ పార్టీ నాయకులతో భూపాలపల్లి జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.గణపురం మండలం, చెల్పూర్ గ్రామ మాజీ సర్పంచ్ మధుసూదన్ రావు ఆధ్వర్యం లో చెల్పూర్ బస్ స్టాండ్ సెంటర్లో ఏర్పాటు చేసిన కేటీఆర్ పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్ని, కేక్ కట్ చేసి, స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో మరియు భారత రాష్ట్ర సమితి పార్టీని సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లడానికి భగవంతుడు ఆశీర్వాదం ఇవ్వాలని కోరుకుంటూ ఆ దేవుని ప్రార్థిస్తూన్నా. కేటీ రామారావు ఈరోజు చాలామంది నాయకులకు కొడుకులు ఉంటారు కానీ తండ్రి తగ్గ తనయుడిగా పోరాట పటిమతో తెలంగాణ రాష్ట్రం సాధించడంలో క్రియాశీలక పాత్ర పోషించిందు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో కూడా కేటీఆర్ అదే పద్ధతిలో తెలంగాణ రాష్ట్రానికి కేటీఆర్ కీలకమైనట్లు వంటి మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అదేవిధంగా ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఇండస్ట్రీస్ మంత్రిగా తెలంగాణ రాష్ట్ర యొక్క రూపు రేఖలు మార్చినటువంటి గొప్ప నాయకుడు. తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్ విశ్వ నగరంగా కావడానికి ఎంతో కృషి చేశారు. నేను ఈ మధ్యకాలంలోనే అమెరికా పర్యటన చేసి వచ్చిన అమెరికా కంటే కూడా మన హైదరాబాదేం తక్కువ కాదు అమెరికాలో ఒక పట్టణం లో రెండు హై టవర్స్ ఉంటాయి. కానీ మనం ఈరోజు హైదరాబాద్లో వెస్ట్ సైడ్ పోతే మొత్తం కూడా పెద్ద పెద్ద ఆకాశాన్ని అందుకునేటువంటి టవర్లు ఉన్నాయి. ఈరోజు హైదరాబాదు అనేక పారిశ్రామిక రంగాలకు సెంటర్ పాయింట్గా ఈరోజు ఎంతో మందికి ఉపాధిని ఇచ్చేటువంటి కార్యక్రమాలు ఆయన 10 సంవత్సరాల కాలంలో ఎంతో చొరవ చూపెట్టి ప్రపంచంలో అనేక పెద్ద సంస్థ లైనట్టువంటి మైక్రోసాఫ్ట్ గాని, గూగుల్ గాని అదేవిధంగా ఎన్నెన్నో పెద్ద సంస్థలన్నీ కూడా హైదరాబాద్ తీసుకొచ్చి, అదేవిధంగా ఫార్మా రంగంలో కూడా ఎన్నో పెద్ద పరిశ్రమలు ఇక్కడ తీసుకురావడంతో పాటు ఒక పెద్ద సిటీ ఉండాలి అని ఒక ఫార్మా సిటీని కూడా పెద్ద మొత్తంలో ల్యాండ్ సేకరించి పరిశ్రమలు పెట్టడానికి ఎంతో ముందు చూపునటువంటి నాయకుడు మన వరంగల్ జిల్లాలో కూడా కాకతీయ టెక్స్టైల్ పార్కును ఈరోజు మన ప్రాంతం నుంచి భీమండికి అదేవిధంగా ఎక్కడెక్కడకు మహారాష్ట్ర, బొంబాయి ప్రాంతాల్లో కెళ్ళి ఉద్యోగాలు చేసుకోవడం ఎందుకు మన బిడ్డలు మన దగ్గర చేసుకోవాలని ఉద్దేశంతోటి ఒక మెగా టెక్స్ టైల్స్ ఏర్పాటు చేశారు.మన భూపాలపల్లి పట్టణాన్ని కూడా వారు మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖ మంత్రిగా ఉండి దాదాపు ఒక 50 కోట్ల రూపాయలు తోటి డ్రింకింగ్ వాటర్ సమస్య గురించి గానీ, ఈరోజు మన



ప్రాంతంలో ఉండేటువంటి వాళ్లకు ఆడుకోవడానికి క్రీడా ప్రాంగణాలు గానీ మార్కెట్లో ఈరోజు అవసరాలు పెరుగుతా ఉంటే ఎక్కడికక్కడ మరి కూరగాయల వెజిటేబుల్ సెంటర్ పెట్టుకోడానికి గాని ఇట్లా అనేక కార్యక్రమాలు ఈరోజు భూపాలపల్లి యొక్క దిశను దశను మార్చినటువంటి నాయకుడు. మనకు మెడికల్ కాలేజ్ రావడానికి కూడా ప్రత్యేక చోరువ తీసుకొని అది వచ్చే వరకు చూసినటువంటి నాయకుడు.భూపాలపల్లి లో ట్రాఫిక్ని దృష్టిలో పెట్టుకొని ఒక బైపాస్ రోడ్డు రావడానికి కూడా సహకరించినటువంటి నాయకుడు మన కేటీఆర్. మరి యువకుడుగా మరి యువకుల్లో యువకుడిగా పెద్దల్లో పెద్దవాడిగా అందరిలో అందరివాడిగా ఉండి ఈరోజు ప్రసంశలు పొందుతున్నారు. ఈ రోజు బి ఆర్ ఎస్ పార్టీ కుటుంబ సభ్యులతో కలిసి ఆయన జన్మదినాన్ని జరుపుకోవడం చాలా సంతోషం. మీ అందరూ కూడా పాల్గొని అన్ని దానాల కంటే మిన్న రక్తదానమే మిన్న అని నేడు ఏర్పాటు చేసిన రక్తదాన శిభిరంలో పాల్గొన్ని రక్త ధానం చేసిన మీ అందరికీ ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియచేశారు. అదే విధంగా ఈ నెల 27 తేదీన కేటీఆర్ భూపాలపల్లి నియోజక వర్గాన్నికి విచ్చేస్తున్న సందర్భంగా ప్రతి ఒక్కరూ ఇట్టి కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమంను విజయ వతం చేయాలని కోరారు.

# ఆన్లైన్ తరగతులు ఉపయోగించుకుని విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలి...





**పాల్వంచ జూలై 24 (స్కై న్యూస్ ):**రాష్ట్ర ప్రభుత్వం ఖాన్ అకాడమీ సంయుక్త నిర్వహణలో కేజీబీవీ విద్యార్థులకు 6 నుండి 12వ తరగతి వరకు భౌతిక రసాయన శాస్త్రాలు గణితం పై ఆన్లైన్ క్లాసులు నిర్వహిస్తున్నదని, దీనిని విద్యార్థులు సమర్థవంతంగా వినియోగించుకొని మంచి విద్యాసామర్థ్యాలు సాధించడంతోపాటు పోటీ పరీక్షలలో మంచి ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ విద్యార్థినులకు సూచించారు. పాల్వంచలోని కేజీబీవీ విద్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించిన ఆయన అక్కడ పిల్లలు ఖాన్ అకాడమీ ద్వారా ఏర్పాటైన ఆన్లైన్ తరగతులను, వాటిని పిల్లలు వినియోగిస్తున్న విధానాన్ని పరిశీలించారు.అనంతరం విద్యాలయంలోని గ్రంథాలయాన్ని కంప్యూటర్ ల్యాబ్ ను పరిశీలించి పిల్లలకు అవసరమైన పుస్తకాలను ఎక్కువగా తెప్పించుకోవాలని ఏమేమి పుస్తకాల అవసరం పిల్లలకు ఉంటాయో ఆ పుస్తకాల జాబితాను తనకు అందజేయాలని, అదేవిధంగా ప్రస్తుతం ఉన్న ఏడు కంప్యూటర్లకు తోడు ఇంకా ఎన్ని కంప్యూటర్లు అవసరము తెలియజేస్తే వీటన్నింటినీ అందజేస్తానని కలెక్టర్ హామీ ఇచ్చారు. పాఠశాలకు కావలసిన మౌలిక వసతుల విషయంలో ఎటువంటి రాజీ పడకుండా అవసరమైన అన్ని వస్తువులు కల్పించాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. అదేవిధంగా పాఠశాలకు కావలసిన ఇంటర్నెట్ సౌకర్యాన్ని కూడా కల్పించాలని జిల్లా విద్యాశాఖ అధికారిని ఆదేశించారు. పాల్వంచ కేజీబీవీని ఒక మోడల్ కేజీబీవీ గా అభివృద్ధి పరిచి రాష్ట్రంలోని ఉన్నత స్థాయిలో నిలబెట్టడానికి అందరూ కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎం. వెంకటేశ్వరచారి, జిల్లా అకాడమిక్ మోనిటరింగ్ అధికారి ఏ. నాగరాజు శేఖర్, కమ్యూనిటీ మొబిలైజేషన్ అధికారి ఎస్ కే సైదులు, బాలిక విద్య కోఆర్డినేటర్ జె. అన్నామని, విద్యాసాక్ ఇంజనీరింగ్ అధికారులు, పాల్వంచ తాసిల్దార్ పాల్గొన్నారు.

# అధికారులు అందరూ కలిసి సమన్వయంతో పనిచేయాలి...

## నిబద్ధత, క్రమశిక్షణ, అనుభవంతో విధి నిర్వహణ చేయాలి

## పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



**గోదావరిఖని:** శాంతి భద్రతల, నేరాల నియంత్రణ విషయంలో పోలీస్ అధికారులు అధికారులు, సిబ్బంది సమన్వయంతో అనుభవం, నిబద్ధత, క్రమశిక్షణ తో పనిచేయాలి అని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, ఐపిఎస్., పోలీస్ అధికారులకు సూచించారు. నేరా సమీక్షాలో భాగంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పోలీస్ అధికారులతో పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా గురువారం నాడు కమిషనరేట్ కార్యాలయములో అర్ధ వార్షిక నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. డిసిపి లు, అడిషనల్ డీసీపీ అడ్మిన్, ఎసిపిలు, ఇన్స్పెక్టర్లు, ఎస్.ఐలు పాల్గొన్న ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ ముందుగా పోలీస్ స్టేషన్, డివిజన్, జోన్లవారిగా పెండింగ్ కేసులకు సంబంధించి నేరస్థుల అరెస్టు, దర్యాప్తు, సాక్ష్యాధారాల సేకరణ, చార్జ్షీట్కు సంబంధించి ప్రస్తుత కేసుల స్థితిగతులపై పోలీస్ కమిషనర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా రామగుండము పోలీస్ కమిషనరేట్ పరిధిలో నమోద్కైన గ్రేవ్ కేసులు, మహిళలపై నేరాలు, ఆస్తి నేరాలు, పోక్సో కేసులు, మిస్సింగ్, గంజాయి, రోడ్డు ప్రమాదాల కేసులకు సంబంధించి సమాచారంతో పాటు, గత ఆరు నెలల కాలంలో జరిగిన తప్పిదాలు, భవిష్యత్తు లో కేసుల పరిష్కారం కోసం ఏ విధమైన చర్యలు తీసుకోవడం జరిగిందని మొదల్కైన అంశాలపై పోలీస్ కమిషనర్ పోలీస్ స్టేషన్ వారిగా పోలీస్ అధికారులతో సమీక్షా జరిపారు. అదేవిదంగా నేరాల నియంత్రణ కోసం అధికారులు తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై పోలీస్ కమిషనర్ అధికారులతో చర్చించడంతో పాటు, అధికారులతో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ .... ప్రస్తుతం సైబర్ క్రైమ్స్ అనేది ఒక పెద్ద సమస్య. సైబర్ క్రైమ్స్ పై శ్రద్ధ పెట్టాలి. ప్రజలు అవగాహన పరుస్తూ పోలీస్ అధికారులు సైబర్ క్రైమ్స్ పై అవగాహన ఉండి నేరాల నివారణకు, దర్యాప్తు కు సిద్ధంగా ఉండాలి. ఇతర కేసుల దర్యాప్తులో విషయంలో అధికారులు ప్రస్తుతం అందుబాటులో వున్న టెక్నాలజీతో పాటు, శాస్త్రీయ పద్దతిను కూడా అనుసరిస్తూ దర్యాప్తు చేపట్టాలని, అనవసరమైన ఇష్యూ లలో ఎవ్వరిని పోలీస్ స్టేషన్ కు పిలిపించకూడదు. ఏదైనా సంఘటన జరిగినప్పుడు తప్పక వీడియోగ్రాఫి తప్పక చేపించాలి. ఈ సాక్ష్యంలో వీడియో, ఫోటో గ్రాఫి అప్లోడ్ చేయాలి. అప్పుడు అవి నేరా దర్యాప్తు మరియు నిందితుల పై నేరా నిరూపణ లో బలమైన సాక్ష్యం అవుతుంది దానిని మార్చే అవకాశం ఎవ్వరికి ఉండదు అన్నారు.గతం లో నమోదైన పెండింగ్ లో వున్న కేసులను త్వరితగతిన పరిష్కరించాలని, ప్రధానంగా మహిళలపై జరిగిన నేరాలకు సంబంధించి కేసుల్లో దర్యాప్తు వేగవంతం చేయడంతో పాటు, నిందితులకు కోర్టులో శిక్షలు పడేవిధంగా తగు సాక్ష్యాధారాలను కోర్టుకు అందజేయాల్సిందిగా అలాగే మహిళలు, బాలికల మిస్సింగ్ కేసుల్లో అధికారులు వేగం స్పందించాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఎన్ఫోర్స్మెంట్ వర్క్ చేస్తే నేరాల నియంత్రణ, ప్రజల తో మంచి సత్సంబంధాలు పెరుగుతాయి, ప్రజలకు అందుబాటులో ఉంటూ విషబుల్ గా ఉంటాం, ఆ ప్రాంతం లో ఉన్న సమస్యలు తెలుస్తాయి. కొత్త విషయాలు తెలుస్తాయి, సమస్యలు ముందే తెలిస్తే నేరం జరగకుండా , సమస్య పెద్దగా అవ్వకుండా ముందస్తు చర్యలు చేయవచ్చు.రానున్న పంచాయితీ ఎన్నికలను దృష్టిలో వుంచుకోని స్టేషన్ అధికారులు తమ పరిధిలోని గ్రామాలను సందర్శించి తగు సమాచారాన్ని సేకరించాలి. ప్రతి గ్రామం లో తప్పనిసరిగా సిసి కెమెరాలు ఏర్పాటు చేసే విధంగా చూడాలి. ప్రతి ఒక్క అధికారి, సిబ్బంది వారి వారి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ప్రతి ఒక్క గ్రామం, కాలని, ముఖ్య ప్రదేశాలు, సమస్యత్మకంగా ఉన్న గ్రామలు, వ్యక్తుల, ప్రజాప్రతినిధులు, జనాభా, అన్ని వివరాలు అందరికి తెలిసి ఉండాలి.ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోనీ సీనియర్ పోలీస్ అధికారులు, సిబ్బంది అనుభవాలాను తెలుసుకోవడం, ఇన్ఫర్మేషన్ వ్యవస్థ ను మెరుగు పరుచుకోవడం, ఏదైనా సమస్య సమయంలో ఎలా ప్రవర్తించాలి, ఎలా కంట్రోల్ చేయాలి నూతన అధికారులకు, సిబ్బంది శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలి ట్రబుల్ మాంగర్స్, రౌడీషీటర్ల పట్ల కఠినంగా వ్యవహరించడంతో పాటు వారి కదలికలపై నిరంతరం నిఘా ఉంచాలన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడేవారి పట్ల కఠినంగా వ్యవహిరంచాలని, దొంగతనాలు జరగకుండా అధికారులు నిరంతరం అప్రమత్తంగా వుంటూ, నేరాల నియంత్రణ కు తీసుకోవాల్సిన ముందస్తు చర్యలు విజబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు రోడ్డు సేఫ్టీ విభాగంతో కల్సి పనిచేయాలని, ముఖ్యంగా రోడ్డు ప్రమాదాలు అధికంగా జరిగే ప్రాంతాలను గుర్తించడంతో పాటు రోడ్డు ప్రమాదాలకు గల కారణాలపై విశ్లేషణ చేసి ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలు చేపట్టాలని సూచించారు.చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడిన చట్టపరమైన కఠినమైన చర్యలు తప్పవని గంజాయి అక్రమ రవాణా, నిల్వ, సరఫరా, సేవించడంపై నిఘా, నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని, చట్ట విరుద్ధంగా ఎవరు పనిచేసిన ఎవరిని వదిలి పెట్టేది, ఉపేక్షించేది లేదు అని హెచ్చరించారు. ం

# దేశ ప్రజల మనుగడకు కమ్యూనిస్టులే దిక్చూచి

## ప్రజా ఉద్యమానికి నా జీవితం అంకింతం

## కొత్తగూడెం గొంతుకనవుతా

## స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుదాం

## కూనంనేని సాంబశివరావు

## పట్టణంలో భారీ ర్యాలీ ఎరుపెక్కిన గూడెం వీధులు






**కొత్తగూడెం జూలై24( స్కై న్యూస్ :** దేశప్రజల మనుగడుకు కమ్యూనిస్టులే దిక్చూచి అని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావు అన్నారు. గురువారం స్థానిక పద్మశాలి భవన్లో కొత్తగూడెం పట్టణ 27 మహాసభ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్ బజార్ సెంటర్ నుండి భజనమందిర్ వరకు ఐదువేల మందితో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో మహిళలు నృత్యాలతో అలరించారు. పట్టణంలోని అన్ని కార్మిక వర్గాల ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చారు. దీంతో కొత్తగూడెం వీధులన్నీ ఎర్రజెండాలతో రెపరెపలాడాయి. సభా ప్రాంగణం వద్ద అరుణ పతాకాన్ని కూనంనేని ఆవిష్కరించిన అనంతరం అమరులకు నివాళ్లర్పించారు. మునిగడప వెంకటేశ్వర్లు, కంచర్ల జమలయ్య అధ్యక్షతన జరిగిన సభలో కూనంనేని మాట్లాడుతూ ఈ ప్రాంతంతో 45 ఏళ్ల అనుబంధం ఉందని, ఈ సుదీర్ఘ రాజకీయప్రస్థానంలో అనేక ఆటుపోట్లు చవిచూసి ప్రాణాలకు తెగించి పోరాటాలు నిర్వహించినట్లు తెలిపారు. కమ్యూనిస్టు ఐఖ్యబలంతో అనేక కాలనీలను నిర్మించామని, ఇప్పుడు ఆ కాలనీల్లో ప్రజలు సుఖ సంతోషాలతో జీవనం సాగిస్తున్నారని చెప్పారు. ఈ ప్రాంత ప్రజలకు నా పై ఉన్న ప్రేమానురాగాలకు కట్టుబడి ఉంటాని, తనపై నమ్మకంతో ఎంఎల్ఎస్ఐగా రెండు పర్యాయాలు గెలిపించిన ప్రజల రుణం తీర్చుకుంటానన్నారు. కేంద్రంలోని నరేంద్రమోడి సర్కార్ కార్మిక వ్యతిరేక విధానాలు అనుసరిస్తోందని, వాటిని తప్పికొట్టాలన్నారు. మోడిపాలకు వ్యతిరేకంగా ఈనెల 9న ఇచ్చిన సమ్మె పిలుపు దేశ చరిత్రలోనే సువర్ణాక్షరాలతో లిఖించబడే అంశమని, వేలాది మంది కార్మికులు రోడ్లపైకి వచ్చి నిరసన తెలిపారని చెప్పారు. ఓట్ల రాజకీయాలు చేస్తూ బెదిరింపులకు పాల్పడుతున్నారని, ప్రశ్నించేవారిని జైళ్లలో పెడుతూ ఇడి, సిబిసిఐడి పేరిట దెబ్బతీసేందుకు కుట్రలు జరుగుతున్నాయని మండిపడ్డారు. గత ఎన్నికల్లో అతితక్కువ శాతం ఓట్లు వచ్చిన వారే పాలిస్తున్నారని, ఎన్నికల్లో దామాషా పద్దతిలో ఓట్లను లెక్కించి దాని ప్రకారమే పదవులు ఇవ్వాలన్నారు. కొత్తగూడెం పూర్తిగా పారిశ్రామిక ప్రాంతమని, ఇక్కడి అనేక మంది కార్మికులు జీవనం సాగిస్తుంటారని, కార్మికుల శ్రేయస్సుకు కమ్యూనిస్టు పార్టీ కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని, ఇప్పటికే దేశంలో ఎక్కడా లేని విధంగా కొత్తగూడెం కేంద్రంగా ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ఏర్పాటుకు మార్గం సుగుమమైందన్నారు. కాలనీలు,తండాలు, బస్తీల్లో మౌళిక సదుపాయల కల్పనకు కృషి చేస్తున్నామని, అందుకు పనులు కూడా సాగుతున్నాయన్నారు. పలు రకాల నిధులను తెప్పించి మారుమూల ప్రాంతాలను సైతం అభివృద్ధి చేస్తున్నామన్నారు. త్వరలో జరగబోయే కార్పోరేషన్ ఎన్నికల్లో సిపిఐ పార్టీని అగ్రభాగాన నిలిపి కొత్తగూడెంలో ఎర్రజెండాను మరోసారి ఎగురవేయాలని పిలుపునిచ్చారు. ఈ ప్రాంతాభివృద్ధికి ఎంతో మంది కమ్యూనిస్టు నాయకులు త్యాగాలు చేశారని, వారి త్యాగాలను స్మరించుకుంటూ ముందుకు సాగుదామన్నారు. సిపిఐ పోరాటాల ఫలితంగా 1 లక్ష 50 వేల ఎకరాలకు పోడు భూములకు పట్టాలొచ్చాయని, ఎంతో కాలంగా ఇళ్ల స్థలాల కోసం ఎదురు చూస్తున్న జర్నలిస్టుల కలను త్వరలో నెరవేరుస్తామని, ఇప్పటికే స్థల సమీకరణ జరిగినందున దానిని వీలైన పద్దతిలో ఇచ్చేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా మాట్లాడుతూ కమ్యూనిజానికి అంతంలేదని, ఎర్రజెండా నిత్యం ప్రజల మధ్యలోనే ఉంటుందన్నారు. వందేళ్ల కమ్యూనిస్టు ఉద్యమం చిరస్మరణీయంగా ఉందని, రాబోయే వందేళ్లపాటు పేదల పక్షానే పోరాటాలు చేస్తుందని చెప్పారు. స్థానిక ఎన్నికల సమరానికి ప్రతీ కమ్యూనిస్టు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు చంద్రగిరి శ్రీనివాసరావు, చలిగంటి శ్రీనివాసరావు, రమణమూర్తి, వంగా వెంకట్, లక్ష్మీ పతి, వీరస్వామి, కందుల భాస్కర్, గెద్దాడ నగేష్, కరీష రత్నకుమారి, గడ్డం రాజయ్య, లక్ష్మీ, భాగం మాధవరావు, దారా శ్రీనివాస్, మాజీ వార్డు కౌన్సిలర్లు ఈసఫ్, మాచర్ల శ్రీనివాస్, చారీ, విజయ్,మునిగడప పద్మ, ధర్మరాజు, నెరేళ్ల రమేష్, బత్తుల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఏ నిమిషం కూడా మిమ్మల్ని మర్చిపోను... విస్మరించను

## వచ్చే సోమ, మంగళ వారాల్లో నూతన అక్రిడేషన్ జారీ విధివిధానాలపై చర్చిద్దాం

## ఇండ్ల స్థలాల జారీ ప్రక్రియ కోర్టు పరిధిలోని అంశం

## ఎలా చేస్తే జర్నలిస్టులకు మేలు చేకూరుతుందో... న్యాయ నిపుణుల సలహా తీసుకుంటున్నాం

## టీయూడబ్ల్యూజే (ఐజేయూ) 4వ జిల్లా మహాసభలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

**ఖమ్మం జులై 24 (స్కైన్యూస్)** జర్నలిస్టులను ఏ నిమిషం కూడా విస్మరించనని ఇందిరమ్మ ప్రభుత్వ ఏర్పడటం లో జర్నలిస్టుల పాత్ర కూడా కీలకమని గత 18నెలలుగా ప్రజాపాలన సజావుగా సాగడంలో వారి సహకరం ఉందని వారి న్యాయపరమైన కోరికలు తీర్చడానికి ఇందిరమ్మ ప్రభుత్వం ఎప్పుడూ ముందే ఉంటుందని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. వైరాలోని శబరి గార్డెన్స్లో గురువారం జరిగిన టీయూడబ్ల్యూజే (ఐజేయూ) 4వ జిల్లా మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సభను ఉద్దేశించి మంత్రి ప్రసంగించారు. ఆ వివరాలు ఆయన మాటల్లోనే... రంగ రంగ వైభవంగా వైరా పట్టణంలో ఏర్పాటు చేసుకున్న ఐజేయూ మహాసభకు నేను రావడం ఆనందంగా ఉంది. పదేండ్ల పాటు అధికారంలో ఉన్న ఆనాటి ప్రభుత్వంలో నేనూ కొంతకాలం ఉన్నప్పటికీ మీకోసం ఏమి చేయలేని నిస్సహాయక స్థితిలో కొనసాగాను. ఈ సమాజంలో జరుగుతున్న అన్యాయాలను అక్రమాలను, నిజాన్ని వెలికితీయడంలో మీరు పడ్డ బాధలు నాకు తెలుసు. ఈ జిల్లాలోనే కాదు... రాష్ట్ర వ్యాప్తంగా అనేకమంది ఇబ్బందులు పడ్డ జర్నలిస్టులు ఉన్నారు. మీరు కోరుకున్న మూడు కోరికల్లో ఒకటి ఇండ్ల స్థలాల కేటాయింపు సుప్రీం కోర్టు పరిధిలో ఉంది. ఎలా చేస్తే జర్నలిస్టులకు మేలు చేకూరుతుందో న్యాయ నిపుణుల సలహా తీసుకుంటున్నాం. నూతన అక్రిడేషన్ జారీ విధివిధానాలపై సోమ లేదా మంగళవారాల్లో చర్చించి ఎలా చేస్తే బాగుంటుందో ఓ నిర్ణయం తీసుకుందాం. దీనిపై ఓ స్పష్టత వస్తే హెల్త్ కార్డులు ఇవ్వడమనేది పెద్ద ఇబ్బంది కాదు. ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చేదాంట్లో జర్నలిస్టులు కూడా ప్రధాన పాత్ర పోషించారు. ఎట్టి పరిస్థితుల్లో నేను కానీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కానీ మీ న్యాయమైన కోరికలను నెరవేర్చే దాంట్లో పాజిటివ్ దృక్పథంతో ముందుంటామని మరోమారు స్పష్టంగా చెప్ప దల్చుకున్నాను ఏదైనా ఓ నిర్ణయం తీసుకుంటే అది కాంప్లికేటెడ్ కావొద్దని... ఏ ఒక్కరూ కూడా వేలెత్తి చూపొద్దని ఉద్దేశ్యంతో మీడియా మిత్రుల కోరికల అమలుకు కాస్తా జాప్యం జరుగుతుంది. ఆచరణ సాధ్యం కానీ హామీలు ఈ ప్రభుత్వం ఇవ్వదని పేర్కొంటూ ఈ సభకు ఆహ్వానించిన సభ్యులకు పేరు పేరునా ధన్యవాదాలు తెలుపుతూ మంత్రి పొంగులేటి తన ప్రసంగాన్ని ముగించారు



## నూతన ఉపరాష్ట్రపతి ఎన్నికకు రంగం సిద్ధం

**న్యూఢిల్లీ:** ఉపరాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌కడ్ రాజీనామా అనంతరం కేంద్ర ఎన్నికల సంఘం తదుపరి ఉపరాష్ట్రపతి ఎన్నికకు సంబంధించిన ప్రక్రియను ప్రారంభించింది. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 324 ప్రకారం ఉపరాష్ట్రపతి ఎన్నికలను నిర్వహించేందుకు ఎన్నికల కమిషన్‌కు అధికారం ఉంది. ఈ ఎన్నికలు 1952 నాటి ప్రెసిడెన్షియల్ అండ్ వైస్ ప్రెసిడెన్షియల్ ఎలక్షన్స్ యాక్ట్, 1974 నాటి ఎన్నికల నియమావళి ప్రకారం నిర్వహించనున్నారు. జగ్‌దీప్ ధన్‌కడ్ రాజీనామా నేపథ్యంలో నూతన ఉపరాష్ట్రపతి ఎన్నికకు కేంద్ర ఎన్నికల సంఘం త్వరలోనే ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించనుంది. కాగా ఈ ప్రక్రియకు సంబంధించిన ఇప్పటికే పలు కీలక కార్యాచరణలు ప్రారంభమైనట్లు కమిషన్ వెల్లడించింది. లోక్‌సభ, రాజ్యసభలకు ఎన్నికైన, నామినేట్ అయిన సభ్యులతో కూడిన ఓటర్ల జాబితాను తయారు చేసినట్లు తెలిపింది. అలాగే రిటర్నింగ్ ఆఫీసర్, అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్‌లను కూడా ఖరారు చేశారని సమాచారం. త్వరలోనే ఉపరాష్ట్రపతి ఎ?న్నికలకు సంబంధించిన పూర్తి షెడ్యూల్ విడుదల చేయనున్నట్లు కమిషన్ డిప్యూటీ డైరెక్టర్ పీ. పవన్ తెలిపారు.


## గాజాలో పెరుగుతున్న ఆకలి చావులు..

## 48 గంటల్లో 20 మంది మృతి



ఇజ్రాయెల్ బలగాల దిగ్బంధనంలో విలవిల్లాడుతున్న గాజా ప్రాంతంలో ఆకలి చావుల సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది. గడచిన 48 గంటల్లో ఈ ప్రాంతంలో 20 మంది ఆకలితో మరణించారని హమాస్ మంగళవారం ప్రకటించింది. ఇది దిగ్భ్రాంతికర పరిణామమని పాలస్తీనాలో హమాస్ ఆధ్వర్యంలో నడుస్తున్న ఆరోగ్యశాఖ డైరెక్టర్ మునీర్ అల్ బరష్ అన్నారు. గాజాలో యుద్ధం ప్రారంభమైన నాటి నుంచి మొత్తం 88 మంది ఆకలి చావులకు గురయ్యారనీ, వారిలో 20 మంది గత రెండు రోజుల్లోనే మృతిచెందడం విషమిస్తున్న పరిస్థితికి అద్దంపడుతోందని బరష్ ఆవేదన వ్యక్తంచేశారు. కాగా గాజాలో ఇప్పటివరకు తీవ్ర పోరాటానికి దూరంగా ఉన్న ప్రాంతాల్లోకి ఇజ్రాయెల్ బలగాలు చొచ్చుకుపోతున్నాయి. ఇజ్రాయెల్ సైన్యం యథేచ్ఛగా మారణహోమం కొనసాగిస్తోంది.

# 2498(ఏ) కేసుల్లో హడావుడి అరెస్ట్‌లు వద్దు




వరకట్న వేధింపుల కేసుల విషయంలో సుప్రీంకోర్టు తాజాగా ఒక కీలకమైన నిర్ణయం తీసుకుంది. ఈ 498 (ఏ) కేసు దుర్వినియోగాన్ని అడ్డుకోవడమే లక్ష్యంగా 2022లో అలహాబాద్ హైకోర్టు జారీ చేసిన మార్గదర్శకాలను సమర్థించింది. వరకట్న వేధింపుల కేసుల్లో భర్త లేదా అతడి కుటుంబ సభ్యులను తొందరపడి అరెస్ట్ చేయరాదని స్పష్టం చేసింది. దేశంలో ఇటీవలి కాలంలో వరకట్న వేధింపుల కేసులు గణనీయంగా పెరుగుతున్నాయి. చిన్న చిన్న కారణాలతో విడాకుల కోసం కోర్టు మెట్లు ఎక్కడం ఒకటైతే.. వరకట్నం కోసం వేధిస్తున్నారంటూ భర్త, అత్తమామలు, ఇతర బంధువులపై 498 (ఏ) కేసులు వేయడమూ మనం చూస్తున్నాం. కొన్ని సందర్భాల్లో ఇవి తప్పుడు కేసులని న్యాయస్థానాల్లో తేలడం, పిటిషనర్లకు హెచ్చరికలు, జరిమానాలు విధించడమూ వినే ఉంటాం. దేశ సర్వోన్నత న్యాయస్థానం సైతం 498 (ఏ) దుర్వినియోగమవుతోందని, అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని పలు సందర్భాల్లో వ్యాఖ్యానించింది కూడా.

ఈ నేపథ్యంలో మంగళవారం చీఫ్ జస్టిస్ బి.ఆర్.గవాయి, జస్టిస్ ఎ.జి.మసీహలతో కూడిన బెంచ్ కొన్ని కీలకమైన మార్గదర్శకాలను జారీ చేసింది. వాటి ప్రకారం..

ఎఫ్ఐఆర్ నమోదైన తరువాత కనీసం రెండు నెలలపాటు ఎలాంటి అరెస్ట్‌లు చేయకూడదు. ఈ సమయం వివాద పరిష్కారానికి అవకాశం కల్పిస్తుంది. ఎఫ్ఐఆర్ నమోదైన తరువాత ఫిర్యాదులను ముందుగా ప్రతి జిల్లాలోని ఫ్యామిలీ వెల్ఫేర్ కమిటీలకు రిఫర్ చేయాలి. ఈ కమిటీలో శిక్షణ పొందిన మధ్యవర్తులు, న్యాయ విద్య అభ్యసిస్తున్న విద్యార్థులు, సామాజిక కార్యకర్తలు, విశ్రాంత న్యాయమూర్తులు, సీనియర్ అధికారులు లేదా వారి సహచరులు ఉండాలి. ఫ్యామిలీ వెల్ఫేర్ కమిటీ సభ్యులను సాక్షులుగా న్యాయస్థానాలు పిలవకూడదు. వివాద పరిష్కారానికి ఫ్యామిలీ వెల్ఫేర్ కమిటీలో జరిగే చర్చల్లో ఇరు పక్షాల వారు కనీసం నలుగురు బంధువులు (పెద్దవాళ్లు)లను భాగస్వాములుగా చేయాలి. ఆ తరువాత ఫ్యామిలీ వెల్ఫేర్ కమిటీ తదుపరి చర్యల కోసం పోలీసులు, మేజిస్ట్రేట్లకు వివరణాత్మకమైన నివేదిక సమర్పించాలి. (ఇదంతా రెండు నెలల్లోపు పూర్తి కావాలి) ఫ్యామిలీ వెల్ఫేర్ కమిటీ చర్చలు జరుగుతున్న సమయంలో పోలీసులు ఎలాంటి దుందుడుకు చర్యలకు పాల్పడరాదు. అయితే సాధారణ విచారణను మాత్రం పోలీసులు కొనసాగించవచ్చు. కమిటీ సభ్యులకు, విచారణ అధికారులకు ప్రత్యేకమైన శిక్షణ కల్పించాలి. వివాదం ఫ్యామిలీ వెల్ఫేర్ కమిటీలోనే సమసిపోతే జిల్లా జడ్జీలు క్రిమినల్ కేసులను మూసివేయవచ్చు.

**దుర్వినియోగం తగ్గుతుందా?**

498(ఏ) దుర్వినియోగం తగ్గేందుకు ఈ కొత్త మార్గదర్శకాలు ఉపయోగపడతాయని న్యాయ నిపుణులు చెబుతున్నారు. చాలా సందర్భాల్లో ఏమాత్రం సంబంధం లేని కుటుంబ సభ్యులు తగిన పద్ధతి లేకుండానే అనవసరమైన వేధింపులకు గురవుతూంటారని, అలాంటి వాటిని ఈ మార్గదర్శకాల అమలుతో అరికట్టవచ్చునని వారు వివరిస్తున్నారు. ఆసక్తికరమైన విషయం ఏమిటంటే.. సుప్రీంకోర్టు తాజా నిర్ణయానికి దారి తీసిన కేసులో భర్తతోపాటు అతడి తండ్రిని కూడా సుమారు వంద రోజులపాటు జైలు నిర్బంధం అనుభవించాల్సి వచ్చింది. వరకట్నం కోసం వేధిస్తున్నారంటూ భార్య వేసిన కేసులో హత్యాయత్నం, మానభంగం వంటి ఆరోపణలూ చేయడంతో ఆ పరిస్థితి ఏర్పడింది.

## జస్టిస్ వర్మ కోసం టాప్ లాయర్లు..

# విచారణకు సీజేఐ దూరం





జస్టిస్ యశ్వంత్ వర్మ నోట్ల కట్టల ఆరోపణల వ్యవహారంలో శరవేగంగా కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. ఒకవైపు పార్లమెంట్‌లో ఆయన్ని అభిశంసించేందుకు ప్రయత్నాలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. మరోవైపు.. సుప్రీం కోర్టులో ఆయన వేసిన పిటిషన్‌పై ఇవాళ కీలక పరిణామం చోటుచేసుకుంది. జస్టిస్ యశ్వంత్ వర్మ పిటిషన్ విచారణ నుంచి భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ బుధవారం వైదొలిగారు. ఈ పిటిషన్‌ను విచారించేందుకు ప్రత్యేక బెంచ్‌ను ఏర్పాటు చేయిస్తామని తెలిపారాయన. "బహుశా ఈ పిటిషన్‌ను నేను విచారణ చేయలేనుకుంటా. ఎందుకంటే.. జస్టిస్ సంజీవ్ ఖన్నా(మాజీ సీజేఐ) నేతృత్వంలో జరిగిన విచారణలో నేను భాగమయ్యాను. కాబట్టి దీన్ని వేరొక బెంచ్‌కు బదిలీ చేస్తా" అని పిటిషన్ తరఫు న్యాయవాది కపిల్ సిబాల్‌కు సీజేఐ స్పష్టం చేశారు. మార్చి 14వ తేదీన ఢిల్లీ హైకోర్టు జడ్జిగా విధులు నిర్వహించిన జస్టిస్ యశ్వంత్ వర్మ అధికారిక బంగ్లాలో అగ్నిప్రమాదం సంభవించి.. కాలిన స్థితిలో నోట్ల కట్టలు కనిపించాయి. 'న్యాయవ్యవస్థలో అవినీతి..' అంటూ ఈ వ్యవహారం తీవ్ర దుమారం రేపింది. ఈ ఘటనను తీవ్రంగా పరిగణించిన సుప్రీం కోర్టు.. ఆయన్ని హుటాహుటిన అలహాబాద్ హైకోర్టుకు ట్రాన్స్‌ఫర్ చేసింది. అదే సమయంలో ఈ ఘటనపై దర్యాప్తునకు ముగ్గురు జడ్జిల కమిటీని ఏర్పాటు చేయించింది. ఆ కమిటీ తన నివేదికను అప్పటి చీఫ్ జస్టిస్ సంజీవ్ ఖన్నాకు అందించగా.. ఆయన దానిని లేఖ రూపంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్మకు పంపారు. ఆ నివేదిక ప్రకారం.. జస్టిస్ యశ్వంత్ వర్మ అవినీతికి పాల్పడ్డారని, స్వచ్ఛందంగా రాజీనామాకు ఆయన అంగీకరించలేదని, కాబట్టి ఆయన్ని తొలగించాలని ఇన్-హౌజ్ కమిటీ సిఫార్సు చేసింది. అయితే తన వాదన వినకుండానే చర్యలు తీసుకుంటున్నారని సుప్రీం కోర్టులో జడ్జి యశ్వంత్ వర్మ పిటిషన్ వేశారు. ఈ పిటిషన్‌ను అత్యవసరంగా విచారణ చేపట్టాలని ఇవాళ(బుధవారం) ఆయన తరఫు లాయర్ కపిల్ సిబాల్ సీజేఐ బెంచ్‌ను కోరారు. జస్టిస్ వర్మ తరఫున కపిల్ సిబాల్‌తో పాటు ముకుల్ రోహత్గి, రాకేష్ ద్వివేది, సిద్ధార్థ్ లూథ్రాలాంటి టాప్ లాయర్లు వాదనలు వినిపిస్తుండడం గమనార్హం. ఇదిలా ఉంటే.. ఈ పార్లమెంట్ సెషన్‌లోనే ఆయనపై అభిశంసనకు చర్యలు నడుస్తున్నాయి. ఇలాంటి అభిశంసన తీర్మానం కోసం లోక్‌సభలో కనీసం 100 మంది, రాజ్యసభలో కనీసం 50 మంది సభ్యులు అభిశంసన నోటీసుపై సంతకం చేయాలి. అయితే జస్టిస్ వర్మ కేసులో ఇప్పటికే 145 మంది లోక్‌సభ సభ్యులు, 63 మంది రాజ్యసభ సభ్యులు ఇప్పటికే అభిశంసన నోటీసుపై సంతకం చేశారు. జడ్జి తొలగింపు కోసం భారత రాజ్యాంగంలోని 124, 217, 218 ఆర్టికల్స్ ప్రకారం నోటీసు దాఖలైంది. అయితే.. ఎంపీలు ఇచ్చిన అభిశంసన నోటీసును స్వీకరించిన కొన్ని గంటలకే రాజ్యసభ ఛైర్మన్, ఉపరాష్ట్రపతి అయిన జగ్దీప్ ధన్‌ఖడ్ తన పదవికి రాజీనామా చేయడం గమనార్హం.

**నెక్స్ట్ ఏంటంటే..**

లోక్‌సభ స్పీకర్ , రాజ్యసభ ఛైర్మన్ సంయుక్తంగా ముగ్గురు సభ్యుల విచారణ కమిటీని నియమించనున్నారు. ఈ కమిటీలో సుప్రీం కోర్టు న్యాయమూర్తి ఒకరు, ఓ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, ఓ ప్రఖ్యాత న్యాయవేత్త ఉంటారు. ఈ కమిటీకి నివేదిక సమర్పించడానికి మూడు నెలల గడువు ఇస్తారు. అయితే ఈ కమిటీ ముందు తన వాదనలు వినిపించేందుకు జస్టిస్ యశ్వంత్ వర్మకు అవకాశం(మూడుసార్లు) ఉంటుంది. గతంలో త్రీజడ్జి కమిటీ సమర్పించిన నివేదికతో పాటు జస్టిస్ వర్మ వాదనలు, సాక్ష్యాలను పరిశీలించాకే స్పెషల్ కమిటీ ఒక నివేదికను సమర్పిస్తుంది. ఈపై ఇరు సభల్లో ఆ నివేదికపై చర్చ జరిగాక.. అభిశంసన తీర్మానాన్నిప్రవేశపెడతారు. దానిని 2/3 మెజారిటీతో సభ్యులు ఆమోదించాక రాష్ట్రపతికి పంపిస్తారు. అప్పుడు ఆయన తొలగింపుపై రాష్ట్రపతి సంతకం చేసి ఉత్తర్వులు జారీ చేస్తారు. అయితే ప్రస్తుతం పార్లమెంట్ ఉభయ సభలు వాయిదా పడుతున్నాయి. అదే సమయంలో ఆయన పిటిషన్ సుప్రీం కోర్టులో పెండింగ్‌లో ఉంది. ఆగష్టు 21వ తేదీతో పార్లమెంట్ సమావేశాలు ముగియనున్నాయి. ఈ తరుణంలో ఆయన్ని తొలగించడం ఈ సెషన్‌లో సాధ్యం కాకపోవచ్చని న్యాయనిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## భారత్-పాక్ వివాదంపై పాతపాటే ఎత్తుకున్న అమెరికా.. దీటుగా జవాబిచ్చిన భారత్



భారత్-పాక్ విషయంలో అగ్రరాజ్యం అమెరికా మళ్లీ పాతపాటే ఎత్తుకుంది. రెండు దేశాల మధ్య ఉద్రిక్తతల తగ్గింపులో అమెరికా పాత్ర కీలకమని పేర్కొంది. అంతర్జాతీయ శాంతి, భద్రతల అంశంపై ఐక్యరాజ్య సమితి భద్రతా మండలిలో జరిగిన ఉన్నత స్థాయి చర్చలో అమెరికా రాయబారి డోరతీ షియా ఈ మేరకు వ్యాఖ్యానించారు. గత మూడు నెలల్లో ఇజ్రాయెల్-ఇరాన్, భారత్-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతల తగ్గింపులో అమెరికా కీలక పాత్ర పోషించిందని పేర్కొన్నారు. 'ప్రపంచవ్యాప్తంగా వివాదాలకు మధ్యవర్తిత్వం వహించడం, శాంతియుత పరిష్కారాలను ముందుకు తీసుకెళ్లడంలో అమెరికా నిబద్ధతతో ఉంది. ఇటీవలే భారత్-పాక్ మధ్య ఉద్రిక్తతలను తగ్గించడంలో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పరిపాలన కీలక పాత్ర పోషించింది' అని యూఎన్ భద్రతా మండలి బహిరంగ చర్చలో వ్యాఖ్యానించారు. అమె రికా వాదనపై భారత్ తీవ్రంగా స్పందించింది. ఈ మేరకు ఐరాస భద్రతా మండలిలో భారత శాశ్వత రాయబారి పర్వతనేని హరీష్ మాట్లాడుతూ.. ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు తగ్గుముఖం పట్టడం అనేది కేవలం భారత్, పాకిస్థాన్ మధ్య నేరుగా జరిగిన సైనిక చర్చల ఫలితమేనని స్పష్టం చేశారు. పాక్ అభ్యర్థన మేరకే కాల్పుల విరమణకు అంగీకరించినట్లు వెల్లడించారు. ఈ వివాదంలో ఎవరి ప్రమేయం లేదని.. ఇదే విషయాన్ని అమెరికాకు కూడా ఇప్పటికే స్పష్టంగా చెప్పినట్లు భారత రాయబారి గుర్తు చేశారు.

## లోక్‌సభలో ప్రధాని సమక్షంలో ఆపరేషన్ సింధూర్‌పై చర్చ..



లోక్‌సభలో ఈ నెల 28 నుంచి ఆపరేషన్ సింధూర్‌పై చర్చ జరగనుంది. ఈ విషయాన్ని కేంద్ర ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. విశ్వసనీయ వర్గాలు ఇచ్చిన సమాచారం ప్రకారం.. లోక్‌సభలో ఆపరేషన్ సింధూర్‌పై చర్చ కోసం 16 గంటల సమయం కేటాయించారు. ప్రధాని నరేంద్రమోదీ సమక్షంలో చర్చ జరగనుంది. చర్చ ముగిసిన తర్వాత రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ చర్చపై సమాధానం ఇవ్వనున్నారు. అటు రాజ్యసభలో కూడా ఆపరేషన్ సింధూర్‌పై చర్చ జరగనున్నట్లు కేంద్ర ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. అయితే రాజ్యసభలో 9 గంటలపాటు చర్చ జరగనుంది. జూలై 29 నుంచి చర్చ చేపట్టనున్నారు. రాజ్యసభలో కూడా చర్చకు రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ సమాధానం ఇస్తారు. కాగా ఏప్రిల్ 22న జమ్ముకశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఉగ్రవాదులు మారణహోమానికి పాల్పడ్డారు. మహిళలు, చిన్నారులను వదిలేసి పురుష పర్యాటకులే లక్ష్యంగా కాల్చిచంపారు. కొన్ని నిమిషాల వ్యవధిలో మొత్తం 26 మంది ప్రాణాలు తీశారు. వారిలో ఒకరు నేపాల్ జాతీయుడు కాగా, మిగతా వాళ్లంతా భారతీయులు. అయితే ఈ దాడికి ప్రతీకారంగా భారత్.. ఆపరేషన్ సింధూర్ పేరుతో పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలపై దాడులకు పాల్పడింది.

## ట్రంప్ 25 సార్లు అన్నారు



**ఇంటర్నెట్‌డెస్క్:** భారత్-పాక్ మధ్య కాల్పుల విరమణకు ఒప్పించానని అమెరికా అధినేత ట్రంప్ 25 సార్లు చెప్పారని దీనిపై కేంద్రం వివరణ ఇవ్వాలని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ డిమాండ్ చేశారు. పార్లమెంటు ప్రాంగణంలో విలేకరులతో మాట్లాడుతూ ఆయన వ్యాఖ్యానించారు. "కేంద్రం ఏమని చెబుతుంది. ట్రంప్ కాల్పుల విరమణ చేయించారనా..? కానీ అలా చెప్పలేరు. అయినా, అదే నిజం. ఇది కేవలం కాల్పుల విరమణ వరకే కాదు. మనం చర్చించాల్సిన చాలా పెద్ద సమస్యలు ఉన్నాయి.. కాల్పుల విరమణ చేయించినట్లు 25 సార్లు ట్రంప్ చెప్పారు. అసలు ట్రంప్ ఎవరు..? అది ఆయన పనికాదు. ప్రధాని సమాధానం ఇవ్వడంలేదు. అది వాస్తవం.. " అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు.

**మరో సారి ట్రంప్ నోట అదే మాట..**

భారత్-పాక్ మధ్య కాల్పుల విరమణకు ఒప్పించామని మంగళవారం కూడా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి ప్రకటించారు. ఈ ఘర్షణలో ఐదు విమానాలు కూలిపోయినట్లు చెప్పారు. కాకపోతే.. ఏ దేశానివో మాత్రం వెల్లడించలేదు. ఈ ఘర్షణ అణు యుద్ధం వరకు వెళ్లేదన్నారు. రెండు వైపులా యుద్ధవిమానాలు కూలిపోయినట్టు పేర్కొన్నారు. మరోవైపు ఇటీవల జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోభాల్ ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ భారత్ వైపు నష్టం జరిగినట్టు కనీసం ఓ గాజు పెంకునైనా చూపించాలని సవాల్ చేయడం గమనార్హం.

## దాడి చేస్తే మరాఠీలో మాట్లాడేస్తారా?'



**ముంబై:** మహారాష్ట్రలో కొనసాగుతున్న భాషా వివాదంపై రాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఒక బహిరంగ సమావేశంలో ఆయన మాట్లాడుతూ 'ఎవరైనా అకస్మాత్తుగా వచ్చి, మరాఠీలో మాట్లాడమంటూ ఆ భాష రానివారిపై దాడి చేస్తే, వారు వెంటనే మరాఠీలో మాట్లాడగలుగుతానా?.. అలా చేస్తే అది మహారాష్ట్రకే హాని కలిగిస్తుంది' అని వ్యాఖ్యానించారు. తమిళనాడులో తాను ఉన్న సమయంలో ఇలాంటి భాషా వివాదాన్ని చూశానని తెలిపారు. ఒకరోజు రాత్రి ఒంటిగంట ప్రాంతంలో తాను కారులో ప్రయాణిస్తుండగా, రోడ్డు పక్కన ఒక వ్యక్తిపై పలువురు దాడి చేయడాన్ని తాను చూశానన్నారు. తరువాత తాను జోక్యం చేసుకుని, ఆరా తీయగా, బాధితుడు ఉత్తర భారతదేశానికి చెందిన లారీ డ్రైవర్ అని తెలిసిందన్నారు. అతను హిందీలో మాత్రమే మాట్లాడగలడని, అయితే దాడి చేసిన వారు అతనిని తమిళంలో మాట్లాడాలని డిమాండ్ చేస్తున్నారని తెలుసుకున్నానన్నారు. భాషపై ద్వేషాన్ని వ్యాప్తి చేయడం ప్రమాదకరమని గవర్నర్ రాధాకృష్ణన్ పేర్కొన్నారు. ఇటువంటి చర్యలు ప్రజలను విభజించడమే కాకుండా ఇతరులు రాష్ట్రానికి రాకుండా ఉండేందుకు అవకాశం ఏర్పడుతుందన్నారు. అలాంటి పరిస్థితుల్లో కొత్త పరిశ్రమలు ఇక్కడికి రావని ఆయన హెచ్చరించారు. ప్రజలంతా పరస్పర గౌరవాన్ని పెంపొందించుకోవాలని, భాష ఎప్పుడూ హింస లేదా వివక్షకు కారణం కాకూడదని గవర్నర్ పేర్కొన్నారు. మనం మాతృభాషను చూసి గర్వపడుతూనే ఇతర బాషలను కూడా నేర్చుకోవాలని గవర్నర్ పిలుపునిచ్చారు. గవర్నర్ వ్యాఖ్యలను సమర్థించిన మహారాష్ట్ర మంత్రి గిరీష్ మహాజన్ మాట్లాడుతూ 'మరాఠీ మన మాతృభాష. అది మనకు గర్వకారణం. అయితే ఎవరైనా మరాఠీలో మాట్లాడాలని బలవంతం చేయడం లేదా వారిపై దాడి చేయడం సరైనది కాదు. మనం కూడా మహారాష్ట్రను దాటి ఎప్పుడైనా బయటకు వెళతాం. అక్కడ ఎవరైనా తమిళం లేదా బెంగాలీలో మాట్లాడాలని డిమాండ్ చేస్తే మనం ఏం చేయగలం? అని ?ప్రశ్నించారు. అన్ని భాషలను గౌరవించాలని గిరీష్ మహాజన్ అన్నారు.

## దేశంలో భారీ ఉగ్రకుట్ర భగ్నం..

## నలుగురు ఉగ్రవాదులు అరెస్ట్



అల్ ఖైదా ఉగ్రవాద సంస్థ భారత్‌లో భారీ దాడులకు ప్లాన్ చేసింది. అయితే అల్ ఖైదా కుట్రను గుజరాత్‌కు చెందిన ఏటీఎస్ పోలీసులు భగ్నం చేశారు. అల్ ఖైదాతో సంబంధం ఉన్న నలుగురు ఉగ్రవాదులను అదుపులోకి తీసుకున్నారు. వారిలో ఇద్దరిని గుజరాత్‌లో అరెస్ట్ చేయగా.. ఒకరిని ఢిల్లీలో, మరొకరిని నోయిడాలో అదుపులోకి తీసుకున్నారు. పహల్గామ్ ఉగ్రవాద దాడికి ప్రతీకారంగా భారత్ పాకిస్థాన్‌లోని పలు ఉగ్రస్థావరాలను నేలమట్టం చేసింది. అల్ ఖైదాకు సంబంధించిన ఉగ్రవాద శిబిరాలపై కూడా భారత ఆర్మీ దాడులకు పాల్పడింది. ఆ సంస్థకు చెందిన పలువురు ప్రముఖులను మట్టుబెట్టింది. దాంతో అప్పట్లోనే అల్ ఖైదా భారత్‌కు వార్నింగ్ ఇచ్చింది. ఈ క్రమంలో ఇండియన్ ఇంటెలిజెన్స్ అధికారులు అప్రమత్తయ్యారు. దేశంలో ఉగ్రవాదుల కదలికలపై నిఘా పెంచారు. ఫలితంగా ఇప్పటికే పలు ఉగ్రకుట్రలు భగ్నం అయ్యాయి. తాజాగా మరో నలుగురు ఉగ్రవాదులను అదుపులోకి తీసుకున్నారు.

VaarthaTarangalu Printed Published Edited and Owned by K.A.Vijayaraju Printed at SR Publications,Amberpet,Hyderabad. Published from PRME Home.Old Bus Stand Road Mahabubnagar - 509001 ,Editor K.A.Vijayaraju Ph.08542-222208 ,Website: www.vaarthatarangalu.com,Email: vtarangalu_222208@rediffmail.com,RNI.NO:APTEL 2004/14137